డిజిటల్ న్యూస్ పేపర్

గురువారం 20, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



# ఇద్దరు దార్శనికుల కీలక సమావేశం

# ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవితకు దిశా నిర్దేశం



- ఢిల్లీలో బిల్ గేట్స్‌తో సమావేశమైన చంద్రబాబు గారు
- ఏపీ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం గేట్స్ ఫౌండేషన్ సహకారంపై చర్చ
- ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన రంగాల్లో మెరుగైన సేవల కోసం అత్యాధునిక సాంకేతిక సహకారానికి గేట్స్ ఫౌండేషన్ అంగీకారం

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## తెలంగాణ భక్తులపై
# బాబు కరుణ

- తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు టీటీడీ దర్శనాలు
- 'మహానాడు'కు తెలంగాణ ప్రజాప్రతినిధుల కృతజ్ఞతలు
- తెలంగాణ ఎమ్మెల్యే, ఎంపీల లేఖల దర్శనాలపై 'మహానాడు'లో వరస కథనాలు
- సీఎం చంద్రబాబు చెప్పినా పాటించని అధికారుల నిర్లక్ష్యంపై కథనాలు
- చివరకు 24 నుంచి సిఫార్సు లేఖలకు ఆమోదం
- 'మహానాడు' కథనాలతో కదిలిన టీటీడీ అధికారులు
- తెలంగాణలో మరోసారి పెరిగిన చంద్రబాబు ఇమేజ్

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఇకపై గౌరవించాలని టీటీడీ తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇది టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఇమేజ్‌ను మరోసారి పెంచినట్టయింది. ఈనెల 24 నుంచి తెలంగాణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల లేఖలకు సంబంధించి వారానికి నాలుగు లేఖలు స్వీకరించాలని టీటీడీ నిర్ణయించడమే దానికి కారణం.

చిరకాలం అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యను పరిష్కరించినందుకు అటు తెలంగాణ ప్రజాప్రతినిధులు, ఇటు తిరుమల దర్శనాలకు వచ్చే తెలంగాణ ప్రజలు ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు. ఆ మేరకు తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం చంద్రబాబు గతంలో మిగతా.. 2లో







మహానాడు

15 Mar 2025 - Page 1

మా రాష్ట్ర సిఫార్సు లేఖలు పట్టించుకోవడం లేదు

- ఎంపీ రఘునందన్ రావు

తిరుమల, మహానాడు: తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను పట్టించుకోవడం లేదని ఎంపీ రఘునందన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలలో మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలకు టీటీడీ అనుమతి ఇచ్చేది. కానీ ఇప్పుడు కేవలం ఏపీ ప్రజాప్రతినిధుల సిఫార్సులను మాత్రమే టీటీడీ పరిగణలోకి తీసుకుంటుంది. ఇది చాలా బాధాకరమైన విషయం.. దీనిపై టీటీడీ మరోసారి ఆలోచన చేయాలని ఆయన కోరారు.



మహానాడు

12 Mar 2025 - Page 2

తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు టీటీడీ పట్టించుకోవడం లేదు

- మీ ఆదేశాలను టీటీడీ అధికారులు ఖాతరు చేయడం లేదు
- తెలంగాణ భక్తులు ఇబ్బంది పడుతున్నారు
- ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లేఖ

హైదరాబాద్: ఇటీవల ఏపీ సర్కారు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం, తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తిరుపతి దేవుడి దర్శనం కోసం సిఫార్సు లేఖలు ఇవ్వడానికి అనుమతించబడినందుకు తాము సంతోషంగా ఉన్నామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. అయితే, టీటీడీ అధికారులు ఏపీ ముఖ్యమంత్రి ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదని చంద్రబాబుకి నివేదించారు. ఈ విషయమై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో సురేఖ రాశారు.

తెలంగాణ ప్రజాప్రతినిధులు, తిరుమల వేంకటేశ్వరుడి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ అధికారులు తెలంగాణ భక్తులను అనుమతించకపోవడంపై తీవ్ర గందరగోళం నెలకొంటుందని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు. ఈ విషయాన్ని వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి, సదరు ఆదేశాలను సక్రమంగా పాటించేలా టిటిడి అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో చంద్ర బాబు జోక్యం తెలంగాణకు చెందిన చాలా మంది భక్తులలో ఆనందాన్ని నింపుతుందని నివేదించారు.

తెలంగాణ నుండి తిరుమలను సందర్శించే భక్తుల సంఖ్య ఈ మధ్య బాగా పెరిగిందని, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా, తెలుగు ప్రజల భక్తి...ముఖ్యంగా తెలంగాణ ప్రజల భక్తి తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడిపై తగ్గలేదని మంత్రి నొక్కి చెప్పారు.



## అభివృద్ధి "గేట్స్" తెరిచిన
# బాబు "బ్రాండ్"

**నవ్యాంధ్ర ప్రగతికి నూతన శిఖరాలు** | **చంద్రబాబు, బిల్ గేట్స్ స్నేహబంధం**

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ఆవిష్కృతమవుతోంది. దూరదృష్టి కలిగిన నాయకుడు, చంద్రబాబు నాయుడు, ప్రపంచ సాంకేతిక దిగ్గజం, బిల్ గేట్స్, వీరిద్దరి స్నేహబంధం నవ్యాంధ్ర ప్రగతికి సరికొత్త శిఖరాలను చేరుకునేందుకు మార్గం సుగమం చేస్తోంది. ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, సాంకేతిక పరిజ్ఞానం, నాయకత్వ నైపుణ్యాలు, మానవతా దృక్పథం కలగలిసిన ఒక అద్భుతమైన మిగతా.. 2లో

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం
- ఆరోగ్య, వ్యవసాయ, విద్య రంగాల్లో టెక్నాలజీ వినియోగంపై గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందం
- బిల్ గేట్స్‌ను రాష్ట్రానికి ఆహ్వానించి ముఖ్యమంత్రి చంద్రబాబు



# ఢిల్లీలో బిల్ గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గేట్స్ ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకుంది. పరిపాలనతో పాటు వివిధ శాఖల్లో టెక్నాలజీ ఆధారిత కార్యక్రమాలను అమలు చేయడానికి అవగాహన ఒప్పందం చేసుకుంది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయ రంగాల్లో ఖర్చు తగ్గింపు, ఉపాధి కల్పన వంటి రంగాల్లో విస్తృత స్థాయిలో ప్రయోజనాలు అందించే మిగతా.. 2లో

## మళ్లీ ఏపీ బ్రాండ్
# తిరిగొచ్చింది!

- పారిశ్రామిక పునరుజ్జీవన చర్యలతో సత్ఫలితాలు
- ప్రఖ్యాత సంస్థలు 7లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చాయి
- మా లక్ష్యసాధనకు అశోక్ లేలాండ్ వంటి సంస్థల దన్ను
- ప్రోత్సాహకాలను ఎస్క్రో ఎకౌంట్ ద్వారా నేరుగా సంస్థలకు జమ
- మంత్రి లోకేష్ చేతులమీదుగా మల్లవల్లి అశోక్ లేలాండ్ యూనిట్ ప్రారంభం

అమరావతి, మహానాడు: బ్రాండ్ "బాబు" తిరిగి వచ్చారు, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ తిరిగి



వచ్చింది. ఇటీవల నేను ఢిల్లీలో ఒక ప్రముఖ ఛానల్ ఫైర్‌సైడ్ చాట్ కోసం వెళ్ళాను. అక్కడ ఒక సీనియర్ జర్నలిస్ట్ నన్ను తమిళనాడుకు చెన్నై, కర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉన్నాయి, మరి ఏపీకి ఏం ఉందని ప్రశ్నించారు. మిగతా.. 10లో



# మెక్ డోనాల్డ్స్ కీలక ఒప్పందం

హైదరాబాద్: సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ ఆఫీస్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. 2,000 మంది ఉద్యోగులతో మెక్ డొనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును ప్రారంభించనుంది.

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం అసెంబ్లీలోని ఛాంబర్లో మెక్ డొనాల్డ్స్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటుకు సంబంధించి మెక్ డొనాల్డ్స్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టుబడుల ఒప్పందం చేసుకుంది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.


మెక్‌డొనాల్డ్స్ ప్రతినిధుల బృందంలో సీఈవోతో పాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా చర్చల్లో ఉన్నారు.

మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే పోటీ చేయాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డొనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవటంగర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం తరఫున ఉత్తమమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను మిగతా.. 2లో

# ఓం భూం...బుష్..

- అబద్దాల్లో, అంకెల్లో, అప్పుల్లో, దోపిడీలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిన కాంగ్రెస్
- 6 గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు
- కేటాయింపులకు, ఆచరణకు పొంతనే లేని బడ్జెట్
- మేనిఫెస్టోలోని 10 శాతం హామీలను కూడా అమలు చేయలేని అసమర్ధ సర్కారని తేలిపోయింది
- 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదు
- ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్, పెండింగ్ బిల్స్ అన్నీ ఇగ ఎగవేసినట్లేనా?
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకంటే మీకు మైనారిటీలే మీకు ముఖ్యమా?
- గోబెల్స్‌ను మించిన అబద్దాల కోరులు కాంగ్రెస్ నేతలు.
- ఇచ్చిన హామీలను నెలబెట్టుకునే మోదీ సర్కార్ తో గోబెల్స్ ను మించి అబద్దాలు కోరు కాంగ్రెస్‌కు పోలికా?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయింది. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.

అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటు. ఎందుకంటే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇది. 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో మిగతా.. 2లో



గేట్ పరీక్షలో పెంటేల జశ్వంత్ భవానీకి 6వ ర్యాంక్

03



తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు

03



సన్న వడ్లకు రూ.500 బోనస్

03



దున్నపోతుకు పాలు పిండినట్లుంది

03



# బడా జూట్ బడ్జెట్

- భట్టి బడ్జెట్ ప్రసంగం పచ్చి అబద్దాలు, అసత్యాలు
- బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ తన విశ్వసనీయతను కోల్పోయింది
- బడ్జెట్‌లో అబద్దాలు, అతిశయోక్తులు తప్ప ఏమీ లేవు
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్: ఎన్నికల ముందు అన్ని చేస్తాం ,అధికారంలోకి రాగానే ఏమి చెయ్యమనే మాదిరి ఈ బడ్జెట్ ప్రసంగం ఉన్నది. ఎన్నికల ముందు ఏం అడిగితే అది ఇస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బయట, అసెంబ్లీలో అబద్ధాలే మాట్లాడుతున్నాడు.

**బడ్జెట్ ప్రసంగం అబద్ధం 1:**

లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణం ఇస్తున్నం అన్నరు. 20వేల కోట్లు ఇచ్చినం అంటున్నారు. గతేడాది వచ్చే ఏడాది లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తం అన్నరు.

మొత్తం వర్తిస్తదా అంటే లేదు 5లక్ష వరకే వర్తిస్తది అని జీవో 27 ప్రకారం అని అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. 5లక్షల వరకే వడ్డీ లేని రుణం, మిగతా 15లక్షలకు మహిళలే వడ్డీలు కడుతున్నరు. తీసుకున్న మొత్తం డబ్బుకు వడ్డీ లేని రుణం ఇస్తే మీరు చెబుతున్నది నిజం. అసెంబ్లీ సాక్షిగా మహిళలందర్ని మిగతా.. 2లో

# రాహుల్‌కు కృతజ్ఞత చెప్పండి చాలు!

- ఇది ఎవరికి వ్యతిరేకంగా చేసింది కాదు
- బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ సుప్రీం తీర్పు అమలు చేయలేదు.
- వర్గీకరణ ద్వారా ఎస్సీలకు న్యాయం చేయాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశం
- ఎస్సీ సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్: మీ ధన్యవాదాలు నాకు మాత్రమే కాదు.. మన నాయకుడు రాహుల్ గాంధీ గారికి తెలియజేయాలి. రాహుల్ గాంధీ లేకపోతే వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే శక్తి నాకు వచ్చేది కాదు. భవిష్యత్ లో న్యాయపరమైన చిక్కులు ఉండకూడదనే వన్ మెన్ కమిషన్ ఏర్పాటు చేశాం. వన్ మెన్ కమిషన్ 199 పేజీల నివేదిక ఇచ్చింది. ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లు కల్పిస్తున్నాం.

ఇది ఎవరికి వ్యతిరేకంగా చేసింది కాదు. వర్గీకరణ ద్వారా ఎస్సీలకు న్యాయం చేయాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశం.ఆనాడు వర్గీకరణ తీర్మానం పెట్టాలని డిమాండ్ చేస్తే మమ్మల్ని సభ నుంచి సస్పెండ్ చేశారు. మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, మార్చి 2025 ||

# రాహుల్‌కు కృతజ్ఞత చెప్పండి చాలు!

**మొదటి పేజీ తరువాయి..**

పదేళ్లలో పరిష్కారం కాని సమస్యకు మేం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే పరిష్కారం చూపాం. సుప్రీం కోర్టులో బలంగా వాదనలు వినిపించి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేందుకు కృషి చేశాం. సుప్రీంకోర్టు తీర్పును దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేదు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ సుప్రీం తీర్పు అమలు చేయలేదు. కానీ మేం అమలు చేసే ప్రక్రియను మొదలుపెట్టాం. న్యాయపరమైన హక్కుల సమస్యకు పరిష్కారం చూపాలనుకున్నాం.. ఇప్పుడు సాధించుకున్నాం. వందేళ్లలో ఎప్పుడూ లేని విధంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా మాదిగ బిడ్డ కుమార్ ను నియమించాం.

ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ ఖాసీం గారిని నియమించాం. ఉన్నత విద్యామండలి, పబ్లిక్ సర్వీస్ కమిషన్, విద్యాకమిషన్ లలో మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చాం. ఈ అవకాశాన్ని నిలబెట్టుకుంటేనే%ా% భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వస్తాయి. ఇదొక గొప్ప అవకాశం.. ఇది పది మందికి ఉపయోగపడేలా చూడాలి.

కుర్చీలో మీ వాడిగా నేనున్నా.. మీకు మంచి చేయడమే తప్ప నాకు మరో ఆలోచన లేదు. ఆవేశం తగ్గించుకుని ఆలోచనతో పనిచేయండి. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

# మెక్ డోనాల్డ్స్ కీలక ఒప్పందం

**మొదటి పేజీ తరువాయి..**

నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీని స్కిల్ జోన్ గా ఉపయోగించుకొని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు.

మెక్‌డొనాల్డ్స్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.

బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డొనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు చెప్పారు.

ప్రపంచ వ్యాప్తంగా మెక్ డొనాల్డ్స్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమాలను చేపడుతామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్‌డొనాల్డ్స్ అవుట్ లెట్లున్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త అవుట్ లెట్లను విస్తరించే ప్రణాళికలున్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటుతో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

# బడా జూట్ బడ్జెట్

**మొదటి పేజీ తరువాయి..**

ప్రభుత్వం నేడు మోసం చేసింది.

### బడ్జెట్ ప్రసంగం అబద్ధం 2:

స్కూల్ విద్యార్థుల డ్రెస్ కుట్టు చార్జీలు 75ఇస్తున్నం అంటున్నారు. గత బడ్జెట్ లోనూ ఇదే చెప్పారు, మక్కీకి మక్కీ కాపీ కొట్టారు. ఈ ప్రభుత్వం నిజంగా ఇస్తున్నది 50 రూపాయలు మాత్రమే. 75 ఇచ్చినట్లు రెండు బడ్జెట్లలో చెప్పుకున్నారు.

### బడ్జెట్ ప్రసంగం అబద్ధం 3

**రేషన్ కార్డులు:** ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని బడ్జెట్ లో చెప్పారు. చాలెంజ్ చేస్తున్నా, బీఆర్ఎస్ 6లక్షల 47వేల రేషన్ కార్డులు ఇచ్చినం.

అరచేతిలో వైకుంఠం, ఆద్యాంతం అబద్దాలు: 72పేజీల భట్టి గారి ప్రసంగం గురించి చెప్పాలంటే బడ్జెట్ లో రెండు పేజీలు పెరిగింది తప్ప, పేదల సంక్షేమం పెరగలేదు.ఎన్నికల ముందు, అధికారంలోకి వచ్చాక కూడా అబద్దాలు సోనియా గాంధీతో ప్రజలకు ఉత్తరం రాయించారు, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అని ఈ బడ్జెట్ లో అయినా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తారని రాష్ట్ర ప్రజ ఎంతో ఆశగా చూసాడు

### మహాలక్ష్మి ఊసే లేదు

2500 లేదు గానీ, 2500 కోట్ల అందాల పోటీల కోసం బడ్జెట్‌లో పెట్టారు.చేయూత కింద 4000 పించన్ అన్నరు. అతీగతీ లేదు. వృద్దులు, గీత, చేనేత, ఎయిడ్స్ పేషెంట్లను కూడా మోసం చేసింది కాంగ్రెస్.

కొత్త పింఛన్ ఇయ్యలేదు, ఉన్న పింఛన్ రెండు నెలలు ఎగ్గొట్టారు. లక్షా 50వేల పింఛన్లు తగ్గినయి. కోత పెట్టారు. రుణమాఫీ అయినోళ్లు తక్కువ, కానోళ్లు ఎక్కువ.రుణమాఫీ అయిపోయినట్లు చేస్తున్నరు. మిగతా వాళ్లకు ఎప్పుడిస్తరు. రెండు లక్ష మీద ఉన్నవాళ్లకు కాలేదు, లోపు ఉన్న వాళ్లకు కాలేదు. నా నియోజకవర్గంలో రెండు లక్షల లోపు ఉన్న 10,150 మందికి రుణమాఫీ కాలేదు.

ఎక్కడి వెళ్దాం, ఎక్కడైనా చర్చకు నేను సిద్దం. రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసినవు. తులం బంగారం కేటాయింపులు లేవు.

గత బడ్జెట్ లో ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అన్నరు, ఈ ఏడాది పన్నెండు పూర్తి చేస్తం అన్నరు. ఒక్క ప్రాజెక్టు పూర్తి అయిందా అయితే ఒక్క దాని పేరు చెప్పండి ఈ బడ్జెట్ లో ప్రస్తావనే లేదు. బడ్జెట్ అన్ రియలిస్టిక్ గా ఉంది. బడ్జెట్ ప్రసంగం మక్కీ మక్కీ ఉంది. సిగ్గుచేటు.ఉత్తర భాగానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యింది, దక్షిణ బాగానికి డీపీఆర్ చేస్తున్నం అని మల్లా పాత బడ్జెట్ లోని అంశమే మళ్లీ చెప్పారు. పని ముంగటికి పోయింది లేదు, రూపాయి ఇచ్చింది లేదు. ఎకరం సేకరించింది లేదు. జీఎస్డీపీ గ్రోత్ రేటు 12.9శాతం ఉంటే, కాంగ్రెస్ పాలనలో 10.1శాతం అన్నారు. 2.8శాతం ఎందుకు తగ్గింది? తలసరి ఆదాయం మా పాలనలో 12.4శాతం. కాంగ్రెస్ పాలనలో 9.6శాతం.

రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అప్పులు అప్పులు అంటడు. బడ్జెట్ పుస్తకాలు చూస్తే రెవెన్యూ సర్ ప్లస్ సేట్ అని చెబుతుంది. గతేడాది 5888 కోట్ల రెవెన్యూ మిగిలి ఉంది. ఈ బడ్జెట్ లో 2738 కోట్ల సర్ ప్లస్ ఉంటదని ప్రతిపాదించారు. సర్ ప్లస్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చిత్రీకరించారు. మీ ఆలోచన విధానం వల్ల దివాలా తీసింది. రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మార్చుతున్నడు, పుస్తెల తాళ్లు తెంచుతున్నడు. ఈ ఏడాది ఎక్సైజ్ ద్వారా 50వేల కోట్ల రాబడి ఆశిస్తున్నడు. బిఆర్ఎస్ హయాం కంటే 12 నుంచి 13 వేల కోట్లు ఎక్కువ.

7వేల కోట్లు ఎక్కువ పెట్టారు అని గత బడ్జెట్ లో నేను ప్రశ్నిస్తే లేదు లేదు అన్నరు.కానీ మద్యం ధరలు విపరీతంగా పెంచారు. తాగుబోతుల తెలంగాణగా మార్చుతున్నరు. చార్జ్ మెమోలు ఇస్తున్నరు అమ్మకాలు పెంచలేదని ఎట్ల పెరుగుతది 14వేల కోట్ల ఆదాయం రేవంత్ రెడ్డి?

భూముల అమ్మకం విపరీతంగా పెంచుతున్నారు. మా హయాంలో 23వేల కోట్ల నాన్ టాక్స్ రెవెన్యూ ఉంట కాంగ్రెస్ 32, 618 కోట్లు పెట్టారు. ఎఫ్ఆర్బిఎఫ్ అప్పులు పెరిగాయి మైనార్టీస్ కోసం గతంలో మూడు వేల కోట్లు చెప్పారు. వెయ్యి కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఒక్క పథకం అమలు కొత్తగా తేలేదు, కేసీఆర్ ప్రారంభించిన షాదీ ముబారక్ ఇవ్వడం లేదు. మైనార్టీ మంత్రి లేడు, కనీసం ఎమ్మెల్సీ ఇవ్వలేదు, బడ్జెట్ కూడా లేదు.

టెమ్రిస్ స్కూల్ బంద్ పెడుతున్నరు. ఇంటిగ్రేటెడ్‌లో విలీనం అవుతాయని బడ్జెట్‌లో చెప్పారు. ఇంతకంటే మైనార్టీలకు అన్యాయం ఏముంటుంది?

కేసీఆర్ ప్రతి మండలానికి డబుల్ లైన్ రోడ్లు వేశారు. 40:60 ప్రభుత్వం, కాంట్రాక్టర్ ద్వారా రోడ్లు వేస్తరా? మండలాలు, జిల్లాలకు పోవాలంటే టోళ్లు కట్టాలా? హ్యాం మోడల్ తెస్తే ప్రజల జేబులకు చెల్లు. బీసీలకు మొండి చేయి చూపింది, దగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. సబ్ ప్లాన్ అని దోకా చేసింది. 20వేల కోట్లు ఎక్కడా? చేతిలో ఉన్న బడ్జెట్ లో సబ్ ప్లాన్ ఎందుకు పెట్టడం లేదు.

బడ్జెట్ లో పదివేల కోట్లు మాత్రమే పెట్టారు. సీఎస్ఎస్ ద్వారా కేంద్రం నుంచి 15,729 కోట్లు వస్తయని బడ్జెట్ లో పెట్టారు. 2023-24 లో వచ్చింది 5,966 కోట్లు. ఎట్లా వస్తది కేంద్రం నుంచి? 1.34శాతమే కేంద్ర ఇచ్చింది. 2.9శాతం అని పెట్టారు.

అన్ రియలస్టిక్ బడ్జెట్ ఇది. కేంద్రం నరేగా కోసం గతేడాది 86వేల కోట్లు పెట్టింది, ఇప్పుడు కూడా అంతే పెట్టింది. కానీ మీరు గతేడాది 2600 కోట్లు, ఇప్పుడు 3000 కోట్లు వస్తాదని బడ్జెట్ లో పెట్టారు. ఎట్లా వస్తది 400 కోట్లు ఎక్కువ? మిడ్ డే మీల్స్ కోసం గతేడాది 145 కోట్లు వస్తే, ఈసారి 1200 కోట్లు వస్తాదని పెట్టారు. మహిళలకు సంబంధించి 9కోట్ల 90 లక్షలు వస్తే, ఈ సారి 1949 కోట్లు వస్తాదని పెట్టారు

కేంద్రం మొత్తం పెట్టిందే 26000 కోట్లు, అందులో 1949 కోట్లు వస్తయా? పేదల ఇండ్లు కట్టుకోవడానికి 5లక్షలు, ఎస్సీ ఎస్టీకి 6లక్షలు, మొత్తం 4,50,000 ఇండ్లు కడుతం అని గత బడ్జెట్ లో పెట్టారు. బడ్జెట్లో 22,500 కోట్లు పెట్టారు. 22 పైసలు ఖర్చు చేయలేదు, ఒక్క ఇల్లు ఈ రాష్ట్రంలో కట్టలేదు. ఈ సారి ఏం చెప్పారంటే, మల్ల అదే ముచ్చట. అదే మక్కీకి మక్కీ.

### బడ్జెట్ అంకెల గారడీ, అబద్దాల గారడీ.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కేవలం 600 కోట్లు పెట్టారు. రాష్ట్రంలో కోటి మంది కూలీలు ఉంటరు. కోటి మంది కూలీలకు 12వేలు ఎంత కావాలె? నిజానికి 50వేల మందికి కూడా ఇవ్వలేదు. భట్టి బడ్జెట్ బడా జూట్ బడ్జెట్. బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ తన విశ్వసనీయతను కోల్పోయింది.

# తెలంగాణ భక్తులపై బాబు కరుణ

**మొదటి పేజీ తరువాయి..**

హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, స్పీకర్, మండలి చైర్మన్ కలసి తెలంగాణ భక్తుల కోసం తమ ప్రజాప్రతినిధుల లేఖలు ఆమోదించాలని కోరారు. తిరుమలపైన తమ రాష్ట్ర భక్తులకు కాటేజీలు నిర్మించేందుకు స్థలం కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డి అభ్యర్థించిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు విలువలేని వైనంపై, 'మహానాడు'లో అనేక వార్తా కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన ఏపీ ప్రభుత్వం, ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను గౌరవించాలని టీటీడీని ఆదేశించింది.

నిజానికి ఈ సమస్యపై 'మహానాడు' డిజిటల్ దినపత్రిక, గత డిసెంబర్ నుంచి వరస కథనాలు వెలువరించింది.

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అప్పుడే తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను గౌరవించాలని ఆదేశించారు. కానీ టీటీడీ అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తూ వచ్చారు. ఆలోగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ టీటీడీ వైఖరిని తూర్పారపట్టారు. వేములవాడ, యాదాద్రి, బాసర, భద్రాచలం వంటి ఆలయాల్లో తాము ఏపీ ప్రజాప్రతినిధుల లేఖలు గౌరవించటం లేదా? ఆంధ్రా వ్యాపారులు హైదరాబాద్‌లో వ్యాపారాలు చేసుకోవటం లేదా? టీటీడీకి మాదగ్గర భూములు లేవా? ఏపీ ప్రభుత్వం స్పందించకపోతే, తెలంగాణలో ఆంధ్రావ్యాళ్లు వ్యాపారం చేసుకోలేరు. మేం దీనిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని హెచ్చరికలు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది.

తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై స్వయంగా సీఎం ఆదేశించినా, టీటీడీ అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం వహించిన ఫలితంగా, చివరకి అది మళ్లీ ప్రాంతీయ విబే ధాలకు దారితీసే పరిస్థితికి వెళ్లడం ఆందోళన కలిగించింది. టీడీపీ అధికారుల నిర్లక్ష్యం.. రెండు రాష్ట్రాల సంబంధాలను దెబ్బతీసే స్థాయికి చేరడంపై.. 'మహానాడు'లో వరస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే.

దీనితో రంగంలోకి దిగిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. పరిస్థితిని గ్రహించి, తక్షణమే తన ఆదేశాలు అమలుచేయాలని స్పష్టం చేశారు. ఫలితంగా దర్శనాలపై కసరత్తు చేసిన టీటీడీ అధికారులు.. తెలంగాణ ప్రజాప్రతి నిధుల లేఖలకు వారానికి నాలుగు దర్శనాలు కల్పించాలని నిర్ణయించారు. నిజానికి ఉమ్మడి రాష్ట్రంలో దర్శనాలు ఇచ్చినప్పుడు, రాష్ట్రం విడిపోయిన తర్వాత దర్శనాలు ఎందుకు నిలిపేయాలి? దానివల్ల వచ్చే అదనపు ఇబ్బంది ఏమిటన్న చర్చ జరిగింది.

కాగా తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని, తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు అభినందిస్తున్నాయి. దానితో తెలంగాణలో మరోసారి ఆయన ఇమేజ్ పెరిగినట్టయింది. అదే సమయంలో తిరుమలలో తెలంగాణ భక్తుల దర్శనాలకు సంబంధించి.. వరస వార్తా కథనాలు రాసిన 'మహానాడు' దినపత్రికకు, తెలంగాణ ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు.

### మహానాడుకు కృతజ్ఞతలు: మాజీ ఎమ్మెల్యే ప్రసూన

తిరుమల దర్శనానికి వెళ్లే వేలాదిమంది తెలంగాణ భక్తులకు ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వెసులుబాటు కల్పించడంపై మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత కాట్రగడ్డ ప్రసూన, తెలుగుమహిళ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దీనికోసం తెలంగాణ భక్తుల సమస్యలు వెల్లడిస్తూ, అనేక కథనాలు రాసిన మహానాడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తమ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుకు తెలంగాణ ప్రజల పట్ల ఉన్న గౌరవం, చిత్తశుద్ధిని స్పష్టం చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల వల్ల తెలంగాణ భక్తుల కష్టాలు చాలావరకూ తగ్గుతాయని వ్యాఖ్యానించారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సంచలన నియామకాలు

- **కీలక రంగాలకు దిగ్గజాలు సలహాదారులుగా రాక**

**మంగళగిరి, మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక రంగాల అభివృద్ధికి నడుం బిగించింది! రాష్ట్ర భవిష్యత్తును మార్చేందుకు దిగ్గజాలను సలహా దారులుగా నియమించి సంచలనం సృష్టించింది..







### అంతరిక్ష సాంకేతికతకు ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ దిశానిర్దేశం:

ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ నియామకం. స్మార్ట్ సిటీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్‌లో స్పేస్ టెక్నా లజీని అనుసంధానించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఆయన అనుభవం ఎంతో తోడ్పడుతుంది.

### ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు DRDO మాజీ చీఫ్ సతీష్ రెడ్డి సలహాలు:

ప్రభుత్వ గౌరవ సలహాదారుగా DRDO మాజీ చీఫ్ జి.సతీష్ రెడ్డి నియామకం. ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫేక్చరింగ్ హబ్ అభివృద్ధికి ఆయన విలువైన సలహాలు అందించనున్నారు. ఆయనకు కేబినెట్ ర్యాంక్ హోదాతో రెండేళ్లు పదవిలో కొనసాగుతారు.

### చేనేత, హస్తకళల అభివృద్ధికి సుచిత్ర ఎల్లా చేయూత:

భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్లాను చేనేత, హస్తకళల అభివృద్ధికి గౌరవ సలహాదారుగా నియమిస్తూ ఏపీ సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కళాకారులకు ఆమె సలహాలు, సూచనలు ఎంతో ప్రోత్సాహాన్నిస్తాయి.

### ఫోరెన్సిక్ రంగానికి KVP గాంధీ మార్గదర్శకత్వం:

ఏపీ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ గౌరవ సలహాదారుగా కేవీపీ గాంధీ నియామకం. రాష్ట్రంలో నేర పరిశోధనలకు ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడనుంది.

ఈ నియామకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రంగాల్లో అభివృద్ధికి కొత్త ఊపును తీసుకురావాలని భావిస్తోంది. ఈ దిగ్గజాల అనుభవంతో రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని ఆశిద్దాం.

# ఓం భూం...బుష్..

**మొదటి పేజీ తరువాయి..**

తొక్కేశారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైంది. మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ.

6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోంది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేది.

అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు.

ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్దుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదు.

బడ్జెట్ కేటాయింపులకు, ఆచరణకు అసలు పొంతనే లేదు. గత(2024-25) ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది.

గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు.

గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమస్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదు.

కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటు. బాధాకరమైన విషయం ఏందంటే బడ్జెట్ కేటాయింపులను చూస్తే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బిల్స్ సహా మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్స్ అన్నీ ఇగ ఎగవేసినట్లే కన్పిస్తోంది. అట్లాగే బడ్జెట్ కేటాయింపులను చూస్తే....ఎస్సీ, ఎస్టీ, బీసీలకంటే మైనారిటీలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమైనట్లుగా తేటతెల్లమైంది. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం.

20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటుంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారుణం.

బడ్జెట్ తీరు తెన్నులను విశ్లేషిస్తే కాంగ్రెస పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా గాడి తప్పినట్లు కన్పిస్తోంది. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లుగా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58 లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, రాష్ట్రాన్ని దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు కన్పిస్తోంది.

కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నాం.

# అభివృద్ధి "గేట్స్" తెరిచిన బాబు "బ్రాండ్"



**మొదటి పేజీ తరువాయి..**

సంయోగం.

చంద్రబాబు నాయుడు, తన పరిపాలనా దక్షతతో, ఆంధ్రప్రదేశ్‌ను సాంకేతిక పరిజ్ఞానానికి కేంద్రంగా మార్చాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. బిల్ గేట్స్, తన మానవతా దృక్పథంతో, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని దృఢంగా నమ్ముతున్నారు. ఈ ఇద్దరి ఆలోచనలు ఒకే దిశలో ప్రయాణించడం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఒక బలమైన పునాదిని ఏర్పరుస్తోంది.

ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పరిపాలన వంటి కీలక రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది వీరి లక్ష్యం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి వీరు కృషి చేస్తున్నారు.

ఈ స్నేహబంధం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన విద్య, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పారదర్శకమైన పరిపాలన వంటివి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. తద్వారా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది.


చంద్రబాబు నాయుడు, బిల్ గేట్స్ స్నేహబంధం కేవలం ఆంధ్ర ప్రదేశ్‌కే పరిమితం కాదు. ఇది ప్రపంచానికి ఒక ఆదర్శం. సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవ సంక్షేమానికి ఉపయోగించడం ద్వారా, ప్రపంచాన్ని ఎలా మార్చవచ్చో వీరు నిరూపిస్తున్నారు. వీరి స్నేహబంధం, నవ్యాంధ్ర ప్రగతికి ఒక నూతన దిశను నిర్దేశిస్తోంది.

# ఢిల్లీలో బిల్ గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

**మొదటి పేజీ తరువాయి..**

విధానాలను అభివృద్ధి చేసే అంశాలపై ఈ ఒప్పందం జరిగింది.

ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాల్లో కొత్త ఆవిష్కరణలను అందించడానికి సంయుక్తంగా పనిచేయనున్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ ఆధారిత టెక్నాలజీ ద్వారా ప్రిడిక్టివ్ అనలిటిక్స్, ఆటోమేటెడ్ డయాగ్నోస్టిక్స్ విభాగాల్లో గేట్స్ ఫౌడేషన్ సహకారం అందించనుంది. అదే విధంగా



వ్యవసాయ రంగంలో ఏఐ ఆధారిత కార్యక్రమాలకు, సాగు నిర్వహణలో శాటిలైట్ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు. అదే కొత్త ఆవిష్కరణల ద్వారా ఉపాధి కల్పన అవకాశాలను మెరుగుపరచనున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, "గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. టెక్నాలజీ ఆధారిత పరిపాలన, మానవ వనరుల అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్య రంగాల్లో వినూత్న పరిష్కారాలను చూపేందుకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడుతుంది" అని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిందిగా బిల్ గేట్స్ ను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ ఒప్పందం ద్వారా డేటా ఆధారిత అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపుతున్న చొరవ, సంకల్పాన్ని గేట్స్ ఫౌండేషన్ చైర్మెన్ బిల్ గేట్స్ ప్రశంసించారు. "ఈ ఒప్పందం ద్వారా తక్కువ ధర కు, సులభంగా లభ్యమయ్యే, స్థానికంగా తయారు చేసే వైద్య పరికరాలు, నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని, తద్వారా ప్రజల జీవితాలను మార్చవచ్చని అన్నారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య రంగాల్లో ఏఐ, టెక్నాలజీ వినియోగం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలవచ్చు " అని అన్నారు.

ఢిల్లీలోని హోటల్‌లో జరిగిన ఈ సమావేశంలో గేట్స్ ఫౌడేషన్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఐటీ శాఖ సెక్రటరీ కాటంనేని భాస్కర్ గేట్స్ ఫౌడేషన్ తో ఎంవోయులో పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని, శ్రీనివాస వర్మ, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, మార్చి 2025

# గేట్ పరీక్షలో పెంటేల జశ్వంత్ భవానీకి 6వ ర్యాంక్



**విజయవాడ, మహానాడు:** ఐఐటి నిర్వహించిన రూర్కి 2025 గేట్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెంటేల జశ్వంత్ భవానీ అఖిల భారత స్థాయిలో 6వ ర్యాంక్ సాధించారు.

జశ్వంత్ భవానీ రాజశేఖర్ అడ్వకేట్ కుమారుడు. ప్రతిష్ఠాత్మకమైన ఈ పరీక్షలో అత్యుత్తమ ర్యాంక్ సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆయన విజయంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, గురువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గేట్ పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు రాయగా, జశ్వంత్ భవానీ అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఆల్ ఇండియా ఆరవ ర్యాంక్ సాధించారు. ఈ ఘన విజయంతో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐఐటీలు, పీఎస్‌యూ కంపెనీలు, ఇతర పరిశోధన సంస్థల్లో జశ్వంత్ భవానీకి అవకాశాలు లభించనున్నాయి.

పరీక్ష ఫలితాలను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈరోజు అధికారికంగా విడుదల చేసింది.

జశ్వంత్ భవానీ ఈ విజయానికి తన కుటుంబ సభ్యులు,, మరియు గురువుల సహకారం ఎంతో కారణమని పేర్కొన్నారు. తన భవిష్యత్ లక్ష్యం దేశంలో ఉన్నత స్థాయిలో సేవలందించడమేనని తెలిపారు.

# రెండో తరగతి తెలుగు చదవలేని ఐదో తరగతి విద్యార్థులు!

- పాఠశాల విద్య, ఇంటర్‌లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గారు
- ఇదీ జగన్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితి
- కూటమి హయాంలో టీచర్ల బదిలీల్లో జోక్యాన్ని నివారిస్తాం
- మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటుతో తరగతికో ఉపాధ్యాయుడిని కేటాయిస్తాం
- శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

**అమరావతి, మహానాడు:** వైసీపీ అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు దారుణంగా పడిపోయాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అసర్ నివేదిక, 2018లో పాఠశాలల్లో సదుపాయాలు, విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉండి, 2022-24 మధ్యకాలంలో పతనం కావడంపై శాసన మండలిలో సభ్యులు దువ్వారపు రామారావు, పి.అశోక్ బాబు, బి.తిరుమలనాయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. 2014-24 మధ్య పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను బేరీజు వేస్తే .. వైసీపీ పాలనలో ఐదో తరగతి విద్యార్థులు రెండో తరగతి తెలుగు పుస్తకం చదివేందుకు ఇబ్బందిపడ్డారు. 2014లో 57 శాతం మంది విద్యార్థులు చదవగలిగితే, జగన్ రెడ్డి పాలనలో 37.5 శాతానికి పడిపోయిందని అసర్ నివేదిక స్పష్టం చేసింది.

ఎనిమిదో తరగతి విద్యార్థులు రెండో తరగతి తెలుగు పుస్తకాన్ని 2014లో సుమారు 80 శాతం మంది చదవగలిగితే.. 2024కు వచ్చే నాటికి 53 శాతానికి పడిపోయింది. మూడో తరగతి విద్యార్థుల్లో 85 శాతం మంది విద్యార్థులు కనీసం రెండో తరగతి టెక్స్ట్ బుక్ చదవలేక పోతున్నారు. ఐదో తరగతి విద్యార్థుల్లో 63 శాతం విద్యార్థులు బేసిక్ గ్రేడింగ్ చేయలేకపోతున్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులను పరిశీలిస్తే కనీసం 50 శాతం మంది విద్యార్థులు ఫ్లూయెంట్ గా మాట్లాడలేక పోతున్నారు. మూడో తరగతి పిల్లలను చూస్తే 60 శాతం మంది బేసిక్ సబ్ ట్రాక్షన్ చేయలేకపోతున్నారు. ఎనిమిదో తరగతి పిల్లలను చూస్తే 55 శాతం మంది బేసిక్ డివిజన్ కూడా చేయలేకపోతున్నారు. 90 శాతం మంది మూడో తరగతి విద్యార్థులకు బేసిక్ ఫౌండేషన్ న్యూమరసీ స్కిల్స్ కూడా లేవని అసర్ నివేదిక తేటతెల్లం చేసింది.

### 12 లక్షల మంది విద్యార్థులు తగ్గారు

వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కలిపి సుమారు 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఇప్పుడు ఆ సంఖ్య 33.4 లక్షలుగా ఉంది. వైసీపీ పాలనలో అనాలోచిత నిర్ణయాలు, చర్చ లేకుండా సంస్కరణలు తీసుకువచ్చి విద్యార్థులు, ఉపాధ్యాయులపై, తల్లిదండ్రులపై రుద్దారు. 117 జీవోలో స్థానిక అంశాలను పరిగణనలోకి తీసుకోకపోవడంతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చేరారు. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు 10,15 సంస్కరణలు తీసుకువస్తున్నాం. ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ జోక్యాన్ని నివారిస్తాం. అవుట్ కమ్ బేస్డ్ గా జరగాలని కేబినెట్ లో కూడా టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ తీసుకువచ్చారు. అసెంబ్లీలో పెట్టాం. ఒక రోజు తర్వాత కౌన్సిల్‌కు వస్తుంది.

### బోధనలో సాంకేతికతను జోడిస్తాం

బోధనలో సాంకేతికతను జోడిస్తాం. ఉపాధ్యాయులు కూడా పాఠాలు బోధించిన తర్వాత 60 సెకన్ల వీడియో ప్రదర్శించి ఆ పాఠాన్ని సమ్మప్ చేసి, క్లిక్కర్ టెక్నాలజీ ద్వారా పిల్లలను అసెస్ చేస్తాం. అక్కడి నుంచి ప్రిస్క్రిప్టివ్ హోంవర్క్ ఇస్తాం. మెగా టీచర్-పేరెంట్ మీటింగ్ ఇప్పటికే నిర్వహించాం. వచ్చే విద్యా సంవత్సరంలో రెండు సార్లు నిర్వహిస్తాం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లల మధ్య ఇంటరాక్షన్ కోసం అద్భుతమైన ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డును కూడా రూపొందించాం.

### మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటుతో తరగతికో ఉపాధ్యాయుడిని కేటాయిస్తాం

మోడల్ ప్రైమరీ స్కూల్ కాన్సెప్ట్ ద్వారా 60 మంది విద్యార్థుల కంటే ఎక్కువగా ఉంటే తరగతికో ఉపాధ్యాయుడిని కేటాయించి మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. దేశంలో ఏ రాష్ట్రం హామీ ఇవ్వని విధంగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరుపుతున్నాం. ఇప్పుడు జరుగుతున్న పది, ఇంటర్ పరీక్షల్లోనే మార్పు కనిపిస్తుంది. వచ్చే విద్యాసంవత్సరంలో లీప్స్ అండ్ బౌండ్స్ అవుట్ కమ్స్ ఇంప్రూవ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

అంతకుముందు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ.. 2019-24 మధ్య కాలంలో పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పడిపోయా



యని అసర్ నివేదిక స్పష్టం చేస్తోందని, పాఠశాలల్లో సదుపాయాలు కల్పించలేదన్నారు. 2018లో ప్రమాణాలు చాలా మెరుగ్గా ఉన్నాయి. వైసీపీ హయాంలో నాడు-నేడు కార్యక్రమం, 117 జీవోతో 3,4 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. దీంతో ఆ ప్రయోగాలు వికటించాయి. దీంతో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో పాటు విద్యా ప్రమాణాలు పడిపోయాయి. అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో పిల్లలు ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ.. 2018 వరకు అన్ని పాఠశాలల్లో సదుపాయాలు, విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయి. 2022-24 మధ్య విద్యాప్రమాణాలు క్షీణించాయి. నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు.

## తెలంగాణ బడ్జెట్
# రూ.3,04,965 కోట్లు

**హైదరాబాద్:** ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఏడాదికి రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు.

### బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంతంటే..

వ్యవసాయ శాఖకు - రూ.24,439 కోట్లు
పశుసంవర్ధక శాఖకు - రూ.1,674 కోట్లు
నీటిపారుదల - రూ.23,373 కోట్లు
అడవులు-పర్యావరణం - రూ.1,023 కోట్లు
రైతు భరోసా - రూ.18 వేల కోట్లు
వైద్యారోగ్యం - రూ.12,393 కోట్లు
విద్యుత్ - రూ.21,221 కోట్లు
ఉపాధి కల్పన - రూ.900 కోట్లు
విద్య - రూ.23,108 కోట్లు
ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు
పారిశ్రామిక రంగం - రూ.3,525 కోట్లు
పౌర సరఫరాల శాఖ - రూ.5,734 కోట్లు
హోంశాఖ - రూ.10,188 కోట్లు
శాంతిభద్రతలు - రూ.10,188 కోట్లు

### సంక్షేమం..

స్త్రీ, శిశు సంక్షేమం - రూ.2,861 కోట్లు
మహిళా, శిశు సంక్షేమానికి - రూ. 2,862 కోట్లు
ఎస్సీ సంక్షేమం - రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం - రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం - రూ.11,405 కోట్లు
మైనార్టీ సంక్షేమం - రూ.3,591 కోట్లు
ఇందిరమ్మ ఇళ్లకు - రూ.22,500 కోట్లు



గృహజ్యోతి, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ కోసం - రూ.3 వేల కోట్లు

### వివిధ శాఖలకు..

ఆర్ అండ్ బీ - రూ.5,907 కోట్లు
పర్యాటక రంగం - రూ.775 కోట్లు
పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి - రూ.31,605 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి - రూ.17,677 కోట్లు
హైదరాబాద్ సిటీ డెవలప్మెంట్ - రూ.150 కోట్లు
చేనేత - రూ.371 కోట్లు, ఐటీ - రూ.774 కోట్లు
సాంస్కృతిక రంగం - రూ.465 కోట్లు
దేవాదాయ, ధర్మాదాయ శాఖ - రూ.190 కోట్లు
క్రీడలు - రూ.465 కోట్లు

# దున్నపోతుకు పాలు పిండినట్లుంది

- అంకెల గారడీతో మరోసారి మోసం
- తెలంగాణ బడ్జెట్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** దున్నపోతుకు పాలు పిండినట్లుంది రాష్ట్ర బడ్జెట్. అంచనాలు భారీ.. కేటాయింపులు, అమల్లో మాత్రం సారీ అని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదీ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. అట్టహాసంగా ప్రకటించిన గ్యారెంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన. అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసింది.

పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అఖాతంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపైనుంచి పొయ్యిలోకి పడేసినట్లు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినపుడు.. తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. మరి 15 నెలలపాటు పాలించిన తర్వాత కూడా 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది.

అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని తెలంగాణ బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు. 2024-25 బడ్జెట్ లో జీఎస్టీ ఆదాయాన్ని రూ.58,594 కోట్లుగా చూపించారు. కానీ సవరించిన అంచనాల్లో.. రూ.5వేల కోట్లు తగ్గించి.. రూ.53,665 కోట్లుగా వెల్లడించారు.

అంటే దాదాపు 8.5% శాతం జీఎస్టీ వసూళ్లు తగ్గాయి. దీనికి కారణాలు రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. 2025-26 సంవత్సరానికి గానూ రూ.59,704 కోట్ల జీఎస్టీ వసూళ్లు ఉంటాయని బడ్జెట్లో పేర్కొన్నారు. ఇందులో లెక్కలు పెంచి ఎంత రాశారో అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అంచనాలను మించి అత్యుత్సాహంతో లెక్కలను ప్రకటించింది. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని పెంచి దాని ద్వారా ఆదాయం పెంచుకోవడం పైనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టడం దురదృష్టకరం.

2024-25లో ఎక్సైజ్ టాక్స్ ద్వారా రూ.25,617 కోట్ల అంచనాలు ప్రకటించిన సర్కారుకు.. ఈసారి బడ్జెట్‌లో.. రూ.27,623 కోట్ల ఆదాయాన్ని ఎక్సైజ్ ద్వారా రావొచ్చని అంచనా వేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రజలను మద్యానికి బానిసలు చేసి ప్రజల ఆర్థిక వనరులను కొల్లగొట్టాలనేది కాంగ్రెస్ సర్కారు ఆలోచన స్పష్టంగా కనబడుతోంది.



ఇలా ప్రతిచోటా అంచనాలను పెంచి రాష్ట్ర ఆదాయాన్ని దాదాపు 12% ఎక్కువగా చూపిస్తున్నారు.

రైతులను, యువతను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ఉద్యోగులను ఇలా ప్రతి వర్గాన్ని అత్యంత దారుణంగా మోసం చేస్తూనే ఉన్నారు. నిరుద్యోగ భృతి గురించి మొత్తం బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా పేరుకైనా లేదు. గత బడ్జెట్‌లో 60వేల కోట్ల అప్పులు తీసుకుంటామని చెప్పి.. లక్షన్నర కోట్ల అప్పులు తీసుకున్నారు. (స్పెషల్ పర్పస్ వెహికల్స్ పేరుతో తీసుకున్న రుణాలు కలుపుకుని)

ఇప్పుడు 74 వేల కోట్లు అని చెప్పారు. అంటే ఇది 2.25 లక్షల కోట్లు దాటిపోతుంది. అప్పుల విషయంలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తీరును తలదన్నేలా.. కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. వ్యవసాయానికి 72,659 కోట్లు అని గత బడ్జెట్లో చెప్పారు. అందులోనే రైతు రుణమాఫీ యాడ్ చేశారు. కనీసం ఆ రుణమాఫీ కూడా పూర్తిగా అమలు చేయలేదు. ఈసారి రుణమాఫీ ఊసు లేకుండానే.. వ్యవసాయ రంగానికి రూ.24,439 కోట్లు కేటాయించారు.

ఏ ఆకాంక్షలతోనైతే రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారో.. వారి ఆకాంక్షలను తుంగలో తొక్కారు. కౌలు రైతులు, రైతు కూలీల సంగతి మరీ దారుణం. కౌలురైతులకు ఎకరానికి రూ.15వేలు, రైతు కూలీలకు ఎకరానికి రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ తెలంగాణలో ఇంతవరకు ఏ ఒక్క రైతు కూలీకి, ఏ ఒక్క కౌలు రైతుకు.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. చెప్పింది చేయకుండా.. చేయనిది చేసినట్లు చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు.

విద్యారంగానికి 2025-26 బడ్జెట్‌లో కేవలం.. 7.5% నిధులే (రూ.23,108 కోట్లు) కేటాయించారు. కానీ ఎన్నికల మేనిఫెస్టోలో.. 15% నిధులు విద్యారంగానికి ఖర్చుచేస్తామనే హామీని అసెంబ్లీ సాక్షిగా తుంగలో తొక్కారు. ఇది తెలంగాణ విద్యార్థులను నిట్టనిలువునా మోసం చేయడమే. ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్యాభరోసా కార్డు ఎక్కడకు పోయిందో బడ్జెట్ లో చెప్పలేదు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధుల్లోనూ కేటాయింపులు సగానికిపైగా తగ్గాయి.

హామీల్లో అన్నిరకాల పింఛన్లను రూ.4వేలకు పెంచి ఇస్తామని చెప్పి ఇంతవరకు కనీస పింఛన్లు కూడా ఇవ్వడం లేదు. ఈసారి కూడా వీటిపై ఊసులేదు. ఇది చాలా దారుణం. రాష్ట్రంలో వైద్యం పడకేసింది. కనీస వసతుల్లేక గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయినా వైద్యరంగానికి బడ్జెట్ పెంచలేదు. ఇది పేదలకు కనీస వైద్యం అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడటంగానే భావించాలి.

సమగ్ర సర్వే పేరిట.. బీసీల సంఖ్యను తగ్గించిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్ లోనూ వారిని నిట్టనిలువునా మోసం చేసింది. ఏడాదికి 20వేల కోట్లతో ఐదేళ్లలో లక్షకోట్లు ఇస్తామని చెప్పినా.. అమలులో అతీగతీ లేదు. వివిధ కార్పొరేషన్లకు కూడా నిధులను విడుదల చేయకుండా.. వాటిని పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నట్లు మార్చారు.

మొత్తం 3 లక్షల 4 వేల కోట్ల బడ్జెట్‌లో.. 2.26 లక్షల కోట్ల బడ్జెట్ (74%) ఖర్చుగా.. (వేతనాలు, సబ్సిడీలు, ఇతర ఖర్చులు) కేవలం రూ.36,504 కోట్లు (12%) మూలధన వ్యయంగా (మౌలికవసతులు, ఉద్యోగాలు, దీర్ఘకాల అభివృద్ధి ప్రాజెక్టుల మీద) ఖర్చు చేస్తున్నారు. ఈ బడ్జెట్లో రాష్ట్రప్రభుత్వం 12% మాత్రమే అభివృద్ధికి కేటాయించడం శోచనీయం. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడితే, రాష్ట్ర ఆదాయం తగ్గుతుంది. ఆదాయం తగ్గితే రాష్ట్రం నష్టపోతోంది. దీని ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయి. రాష్ట్ర అభివృద్ధికి ఆగిపోతోంది.

గత బడ్జెట్‌లో రెవెన్యూ అంచనాలకు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చులకు ఏమాత్రం సంబంధం లేదని బడ్జెట్ నిరూపించింది. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయకుండా తప్పించుకుటోంది. ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన ఈ బడ్జెట్ ను బీజేపీ పూర్తిగా ఖండిస్తోంది.

# ప్రవచనాలు ఎక్కువ... పైసలు తక్కువ

- అప్పుల విషయంలో కేసీఆర్‌పై చేసిన ప్రచారం తప్పని రుజువైంది
- అరకొర కేటాయింపులతో అభివృద్ధి, సంక్షేమం ఎలా సాధ్యమవుతుంది ?
- వాస్తవిక అంచనాలతో బడ్జెట్ లేకపోవడం దారుణం
- టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్:** "కోట్స్ ఎక్కువ ఫాక్స్ తక్కువ.... ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ" అన్నట్టుగా బడ్జెట్ ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.

చెప్పిన విషయాలనే పదేపదే చెప్పడం తప్ప అందులో వాస్తవాలు ఏమి లేవని తెలిపారు. అన్నిం టికీ రాష్ట్ర ప్రభుత్వం అరకొరా నిధులు కేటాయిం చిందని, కొత్త పథకాలు ఏవి కేటాయించలేదని తెలిపారు. వాస్తవిక అంచనాలతో బడ్జెట్ రూపొందిం చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నాడు ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ....తీసుకున్న రుణాలకు గాను ఈ ప్రభుత్వం గత ఏడాది కాలంగా కట్టిన వడ్డీతో సహా తిరిగి చెల్లించిన మొత్తం కేవలం రూ. 30 వేలు మాత్రమే అని బడ్జెట్ లెక్కలు స్పష్టంగా చెబుతున్నాయని, కానీ రూ లక్షా 40 వేల కోట్లు అప్పులు కట్టామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారని ధ్వజమెత్తారు.

కెసిఆర్ రాష్ట్రాన్ని హక్కుల పాలు చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారం చేసి నట్లు బడ్జెట్ పుస్తకాలు నిరూపించాయని ఎండగ ట్టారు. తెలంగాణ ఏర్పడ్డప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రం చేసిన అప్పులు మొత్తం నాలుగు లక్షల 37 వేల కోట్లు అని ప్రభుత్వమే స్వయంగా బడ్జెట్లో పేర్కొందని, మరి కెసిఆర్ ఏడున్నర లక్షల కోట్లు అప్పు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా ఆరోపిస్తారని నిలదీశారు.

ఇప్పటివరకు చేసిన అప్పుల్లో గత ఏడాదికాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అప్పు లక్షా 54 వేల కోట్లు ఉందని ఎండగట్టారు.

### కాంగ్రెస్ అసమర్థతోనే రాష్ట్రంలో కరువు: ఎమ్మెల్సీ కవిత

ఎండల వల్లే రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. గతేడాది వర్షాలు సమృద్ధిగా పండాయని, ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నాయని




చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్‌మెంట్ తెలియకపోవడంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా కేసీఆర్ చెరువులు నింపారన్నారు. ఎండిన పంటలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలి ఆవరణలో కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయన్నారు.

మార్చిలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా నది నుంచి 10 వేల క్యూసెక్కుల నీళ్లు ఎత్తుకుపోతుంటే చూస్తూ ఊరుకుంటున్నారని విమర్శించారు.

# సన్న వడ్లకు రూ.500 బోనస్

- బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్:** రాష్ట్ర రైతులనుండి కొనుగోలు చేసే సన్న ధాన్యానికి ప్రతి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున అదనపు ప్రోత్సాహాన్ని (బోనస్) చెల్లిస్తున్నాం. దీని వల్ల రాష్ట్రంలో సన్న రకాల వరిసాగు గణనీయంగా పెరిగింది.

అకాల వర్షాల వల్ల ధాన్యం పాడవకుండా, పండిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో ఎటువంటి నష్టం జరుగకుండా, గంట గంటకూ వాతావరణ సూచనలను అటు రైతులకు, ఇటు కొనుగోలు కేంద్రాలకు తెలియజేస్తున్నాం. అధునాతన డ్రైయర్లు, ధాన్యం క్లీనర్లు, తగినన్ని టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది.

2024-25 ఖరీఫ్ సీజన్ లో పది లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల ఎనభై నాలుగు (10,35,484) మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, పన్నెండు వేల ఐదు వందల పదకొండు కోట్ల డెబ్బై ఆరు లక్షల రూపాయలు (12,511.76 కోట్లు) వారి ఖాతాలలో జమ చేయడమైనది. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా చేపట్టాలన్న ప్రభుత్వ లక్ష్యంతో, ప్రోత్సాహక సబ్సిడీని అందిస్తున్నాం. వ్యవసాయ శాఖకు ఈ బడ్జెట్ లో 24,439 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాము.

### పశుసంవర్ధక రంగం

పశువులు వ్యాధుల బారిన పడకుండా నిరోధించే టీకాలను ఉత్పత్తి చేసే తెలంగాణ పశు వైద్య టీకా ఉత్పత్తి కేంద్రం హైదరాబాద్, శాంతినగర్ లో ఉంది. ఈ వెటర్నరీ బయోలాజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్‌ని మామిడిపల్లికి తరలించి, 300 కోట్ల రూపాయలతో భారీగా విస్తరింపజేస్తున్నాం. అంతేకాకుండా, క్రొత్త వ్యాక్సీన్ల ఆవిష్కరణకు అవసరమైన పరిశోధనలు చేపట్టే నిమిత్తం, 100 కోట్ల రూపాయలతో అధునాతన యంత్రాలను తెప్పిస్తున్నాం.



నూతనంగా ఏర్పాటయ్యే ఈ టీకాల కేంద్రంలో బ్యాక్టీరియల్, వైరల్ వ్యాక్సిన్ ప్రొడక్షన్ ప్లాంట్లు, క్వాలిటీ కంట్రోల్, యానిమల్ టెస్టింగ్ ల్యాబ్ లు, ఆర్ అండ్ డి, యానిమల్ బ్రీడింగ్ సెంటర్ వంటి వాటితో పాటు, స్టాఫ్ క్వార్టర్స్ కూడా నిర్మిస్తాం.

### భూ భారతి

42. భూమి అనేది ఒక స్థిరాస్థి మాత్రమే కాదు, అది ఒక భావోద్వేగం. భూమితో ఉన్న అనుబంధం కన్నతల్లితో, సొంత ఊరితో ఉన్న అనుబంధంతో సమానం. ఒక వ్యక్తి తన భూమిని కోల్పోయినప్పుడు తన అస్తిత్వాన్నే పోగొట్టుకున్నట్లు భావిస్తాడు. అటువంటి, భావుకతతో ముడిపడి ఉన్న అంశంలో, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ధరణి ప్రాజెక్టులో చోటు చేసుకున్న అక్రమాల వల్ల సామాన్యులకు తీరని వేదన మిగిలింది. సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, ప్రజలు చేసుకున్న ధరఖాస్తులు కూడా పరిష్కరించలేని దుస్థితి అప్పట్లో ఏర్పడింది. వీటి పరిష్కరణను వేగవంతం చేయడానికి జిల్లా కలెక్టర్లకు మాత్రమే ఉన్న పరిష్కరణ అధికారాన్ని తహసీల్దార్/ఆర్.డి.ఓలకు బదిలీ చేస్తూ మార్గదర్శకాలను విడుదల చేసాం.

### నూతన రేషన్ కార్డుల జారీ

తెలంగాణ అవతరించిన తరువాత ఎంతో మంది పేదలు నూతన రేషన్ కార్డు కొరకు ఆశగా వేచి చూసినా గత ప్రభుత్వం వారిని పట్టించుకోలేదు. కనీసం కొత్త కుటుంబ సభ్యుల పేర్లను కూడా రేషన్ కార్డులో జత చేయలేదు. ప్రజల ఆకాంక్షలను గుర్తించిన మేము అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, వారికి సన్నబియ్యం కూడా ఇవ్వాలని నిర్ణయించాం. నూతన రేషన్ కార్డుల జారీ మరియు అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసే ప్రక్రియ ఈ సంవత్సరం జనవరి 26 నుండి ప్రారంభించాం. పౌరసరఫరాల శాఖకి ఈ బడ్జెట్ లో 5,734 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాము.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 20, మార్చి 2025 ‖

# ప్రపంచమే గర్వించదగ్గ వ్యక్తి సునీత విలియమ్స్

◆ ప్రశంసించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



విజయవాడ: ప్రపంచమే గర్వించే విధంగా అంకితభావంతో ఆసయ సాధనకు 286 రోజులు అంతరిక్ష ప్రయాణాన్ని విజయవంతంగా ముగించి ఈ తెల్లవారుజామున భూమికి సురక్షితంగా చేరుకున్న సునీతా విలియమ్స్‌కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినంద నలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. వ్యోమగామి యావత్తు మానవాళికి స్ఫూర్తిదాయకమని,

అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఆమె పరిశోధనలు ఈ ప్రపంచానికి ఎంతో ఆదర్శంగా నిలుస్తాయన్నారు. శాస్త్రీయ పరిశోధన పట్ల సునీత గారికి ఉన్న ఆసక్తి పట్టుదల కష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు ఆమె చూపిన ధైర్యసహసాలు ప్రశంసనీయమన్నారు.

ఇద్దరు వ్యోమగాములు భూమిని సురక్షితంగా చేరుకోవడం ఆనందాయకమాన్నారు. మహిళ సంకల్పశక్తి, అంకితభావన్నీ చూసి ప్రపంచమే గర్విస్తుందినీ మంత్రి కొనియాడారు.

తొమ్మిది నెలల తర్వాత సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమ్మీదకు చేరుకున్న భారత్ సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏప్రిల్‌లో పెళ్లిల్లే.. పెళ్లిళ్లు

◆ ఇన్ని ముహూర్తాలు కుదరడం చాలా అరుదు

(వాసు)

పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే సాధారణంగా ఒక నెలలో రెండు, మూడు, మాక్సిమం ఐదు ముహూర్తాలు ఉంటాయి. కాని ఈ ఏప్రిల్ నెలలో వచ్చినన్ని ముహూర్తాలు గతంలో ఎప్పుడూ వచ్చి ఉండవు. ఆ పెళ్లి ముహూర్తాల తేదీలు, సమయాలు, పండితుల సలహాలు తెలుసుకుందాం రండి.

ఎవరింట్లో అయినా శుభ కార్యం చేయాలంటే ముహూర్తం చూడటం మన సంప్రదాయం. ముఖ్యంగా పెళ్లిళ్లకు కచ్చితంగా శుభ ముహూర్తం చూస్తారు. కొంత మంది ముహూర్తం కుదరలేదని నెలల తరబడి పెళ్లిళ్లు వాయిదాలు కూడా వేస్తారు. ముహూర్తాలకు అంత ప్రత్యేకత ఉంది. మరి ఏప్రిల్ 2025లో ఎన్ని పెళ్లి ముహూర్తాలు ఉన్నాయో తెలుసుకుందాం రండి.

హోళీ వేడుకల సందర్భంగా కొన్నిరోజుల వరకు ముహూర్తాలు ఉండవు. ముఖ్యంగా పెళ్లిళ్లు చేయడానికి ఈ సమయం మంచిది కాదు. ఎందుకంటే ప్రస్తుతం మూఢం నడుస్తోంది. ఈ సమయంలో శుభ కార్యాలు చేయకూడదు. ఈ మూఢం అయిపోయే నాటికి ఏప్రిల్ నెల ప్రారంభమవుతుంది. ఆ నెలలో ఎన్నో శుభ ముహూర్తాలు ఉన్నాయి. ముఖ్యంగా పెళ్లిళ్లు చేయడానికి మంచి ముహూర్తాలు ఉన్నాయి.

ఏప్రిల్ నెల మొత్తం మీద 9 పెళ్లి ముహూర్తాలు ఉన్నాయి. ఇంత ఎక్కువగా పెళ్లి ముహూర్తాలు చాలా అరుదుగా వస్తుంటాయి. సాధారణంగా పెళ్లి ముహూర్తం కుదరాలంటే చాలా అంశాలను పరిగణించాల్సి ఉంటుంది. జాతకాలు, గ్రహ స్థితులు, గోచారాలు, తారాబలం, వధూవరుల గణన, రాశి ఫలాల పొంతన, ఇలా ఎన్నో అంశాలు కలిస్తేనే ఒక మంచి పెళ్లి ముహూర్తం సెట్ అవుతుంది.

మీ ఇంటిలో పెళ్లి వేడుక చేయాలనుకుంటే ఏప్రిల్ నెలలో కచ్చితంగా మంచి ముహూర్తం కుదురుతుంది. ఇన్ని ముహూర్తాల్లో ఏదో ఒకటి కచ్చితంగా సెట్ అవుతుంది. ఏప్రిల్ నెలలో 13 వ తేదీ వరకు మూఢం ఉంది. దీంతో పాటు సూర్యుడు కుంభ రాశి నుంచి మీన రాశిలోకి ప్రవేశిస్తున్నాడు.

అందువల్ల 13 వరకు పెళ్లి ముహూర్తాలు లేవు. అంటే ఏప్రిల్ నెలలో సగం రోజులు పెళ్లి ముహూర్తాలు లేవు. నెల సగం అయిన తర్వాత నుంచి వివాహ ముహూర్తాలు ప్రారంభమయ్యాయి. అంటే కేవలం 16 రోజుల్లో 9 ముహూర్తాలు ఉన్నాయన్న మాట.



మార్చి 30న ఉగాది కావున అప్పటి నుంచి కొత్త సంవత్సరమైన విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభమవుతుంది. విశ్వావసు నామ సంవత్సరం చైత్ర మాసం, బహూళ పక్షం పాడ్యమి తిథి నుంచి మంచి ముహూర్తాలు ప్రారంభమవుతున్నాయి.

ఏప్రిల్ 14(పాడ్యమి), ఏప్రిల్ 16(తదియ), ఏప్రిల్ 18(పంచమి), ఏప్రిల్ 19(షష్టి), ఏప్రిల్ 20(సప్తమి, అష్టమి), ఏప్రిల్ 21(అష్టమి, నవమి), ఏప్రిల్ 25(ద్వాదశి), ఏప్రిల్ 29(శుక్ల విదియ), ఏప్రిల్ 30(శుక్ల తదియ). ఈ తేదీల్లో పెళ్లి ముహూర్తాలు ఉన్నాయి. మీ జాతకరీత్యా ఈ తిథుల్లో ఏ నక్షత్రానికి మంచి ముహూర్తం సెట్ అవుతుందో మీకు దగ్గర్లో ఉన్న ఆలయంలో పండితులను అడిగి ముహూర్తం పెట్టించుకోండి.

# గ్రామ్ పే ప్రారంభం

◆ తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరణ

◆ గ్రామీణ భారతానికి డిజిటల్ ఆర్థిక సమగ్రత

హైదరాబాద్: డిజిటల్ ఆర్థిక సమగ్రతను మరింత విస్తరించే దిశగా, తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ & కామర్స్, మరియు శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు గ్రామ్‌పే (GraamPay)ను అధికారికంగా ప్రారంభించారు. వియోనా ఫిన్‌టెక్ (Viyona Fintech) సంస్థ అభివృద్ధి చేసిన ఈ డిజిటల్ చెల్లింపుల మరియు గ్రామీణ వాణిజ్య పరిష్కారం, అర్ధపట్టణ మరియు గ్రామీణ భారతదేశంలోని లక్షలాది మందికి ఆర్థిక ప్రాప్యత కల్పించేందుకు అనువుగా రూపొందించబడింది.




గ్రామీణ ప్రాంతాల్లో 65%కు పైగా జనాభా నివసిస్తున్న నేపథ్యంలో, ఆర్థిక సేవలు, డిజిటల్ వాణిజ్యం ఇంకా సరైన స్థాయిలో అందుబాటులోకి రాలేదు. గ్రామ్‌పే ఈ సమస్యను పరిష్కరించేందుకు రక్షితమైన, వేగవంతమైన, మరియు బ్యాంకింగ్ ప్రమాణాలకు అనుగుణమైన డిజిటల్ చెల్లింపులను అందిస్తోంది. చిన్న వ్యాపారులు, రైతులు, మరియు స్వయం ఉపాధి పొందే వ్యక్తులకు డిజిటల్ వాణి జ్యంలో పాల్గొనేలా చేయడం, నగదుపై ఆధారాన్ని తగ్గించడం, మరియు ఆర్థిక భద్రత పెంచడం ఈ ప్లాట్‌ఫామ్ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను విస్తరించేందుకు సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. "గ్రామ్‌పే భారతదేశ డిజిటల్ మరియు ఆర్థిక సమగ్రత లక్ష్యానికి దారితీసే విప్లవాత్మక ఆవిష్కరణ. డిజిటల్ చెల్లింపులు మరియు గ్రామీణ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా, గ్రామీణ ప్రజలకు ఆర్థిక సేవలు చేరువ కావడం మాత్రమే కాకుండా, అవి వారికి హక్కుగా మారతాయి," అని ఆయన అన్నారు.

గ్రామ్‌పే వ్యవస్థలో గ్రామ స్థాయి వ్యాపారులు కీలక పాత్ర పోషిస్తారు. వీరు తమ గ్రామాల్లో స్థానిక వ్యాపారులను డిజిటల్ చెల్లింపులకు అనుసంధానించడంతో పాటు, ప్రజలకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తారు. QR కోడ్లు, యూపీఐ (UPI) చెల్లింపులు, మొబైల్-ఆధారిత ఆర్థిక పరిష్కారాలను అందించడంలో వీరు సహకరించనున్నారు. రైతులు, చిన్న వ్యాపారులు, మరియు కళాకారులు తమ ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌కు తీసుకెళ్లే అవకాశం ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా పొందనున్నారు.

వియోనా ఫిన్‌టెక్ సంస్థ చైర్మన్ రవీంద్రనాథ్ యర్లగడ్డ, ఈ కార్యక్రమం గ్రామీణ మరియు పట్టణ భారతదేశాల మధ్య ఉన్న ఆర్థిక అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నదని పేర్కొన్నారు. "వియోనా ఫిన్‌టెక్‌లో, మేము ఆర్థిక అంతరాన్ని తొలగించేందుకునూతనపరిష్కారాలను అందిస్తున్నాం. గ్రామ్‌పే ఒక సాధారణ చెల్లింపు ప్లాట్‌ఫామ్ మాత్రమే కాదు – ఇది నిజమైన ఆర్థిక సమగ్రత వైపు సాగుతున్న ఉద్యమం. డిజిటల్ లావాదేవీలను అందరికీ అందుబాటులోకి తేవడం మాకు గౌరవంగా భావిస్తున్నాం," అని ఆయన అన్నారు.

భారతదేశం నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు పురోగమిస్తున్న వేళ, గ్రామీణ వాణిజ్యాన్ని మరియు ఆర్థిక వ్యవస్థను డిజిటల్ పరిష్కారాలతో అనుసంధానించడంలో గ్రామ్‌పే కీలక పాత్ర పోషించనుంది. ఫాస్ట్ సెటిల్‌మెంట్స్, బ్యాంకింగ్ అనుసంధానం, మరియు డిజిటల్ వాణిజ్యాన్ని సమర్థవంతంగా ప్రోత్సహించే విధంగా ఈ ప్లాట్‌ఫామ్ రూపుదిద్దుకుంది.

డిజిటల్ అవగాహన పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, గ్రామ్‌పే లాంటి పరిష్కారాలు గ్రామీణ వాణిజ్యానికి విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. ఆర్థిక సేవలకు లభించడాన్ని మరింత సరళతరం చేయడం, రక్షితమైన చెల్లింపులను ప్రోత్సహించడం, మరియు డిజిటల్ విద్యను పెంపొందించడం ద్వారా, ఈ ప్లాట్‌ఫామ్ లక్షలాది మందికి ప్రయోజనం కలిగించనుంది. గ్రామ్‌పే ప్రస్తుతం అందుబాటులో ఉంది, గ్రామీణ వ్యాపారులు, వినియోగదారులు, మరియు చిన్న వ్యాపారులు ఈ డిజిటల్ విప్లవంలో భాగస్వాములు కావచ్చు.

# బొబ్బిలి వీణల తయారీకి పనస కలపను కొనుగోలు చేసి ఇస్తాం

◆ రాష్ట్రంలో విస్తారంగా పనస మొక్కల పెంపకం

◆ ఇప్పటికే యాక్షన్ ప్లాన్ రూపకల్పన

◆ రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షోరూమ్ ల ఏర్పాటు

◆ ఆకట్టుకునేలా ప్రస్తుత షో రూమ్ ల అభివృద్ధి

◆ బొబ్బిలి చేనేత చీరలకు ప్రాచుర్యం కల్పిస్తాం

◆ హస్త కళాకారులను ప్రోత్సహించండి

◆ అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత

అమరావతి: బొబ్బిలి వీణ తయారీదారులకు అవసరమైన ముడి సరకు పనస చెక్కను ఇతర రాష్ట్రాల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేసి అందజేయనుందని సమాధానమిచ్చిన రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షో రూమ్ లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో సభ్యులు అడిగి ప్రశ్నలకు మంత్రి స్పందించారు. ప్రపంచ గుర్తింపు పొందిన బొబ్బిలి వీణ తయారీదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి అవసరమైన ముడి సరకు పనస చెక్కను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పనస చెట్ల పెంపకానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి యాక్షన్ ప్లాన్ కూడా రూపొందించినట్లు వెల్లడించారు.

ఇదే విషయమై ఇప్పటికే అటవీ, గిరిజన సంక్షేమ శాఖాధికారులతో చర్చించామన్నారు. వీణ తయారీకి 30 ఏళ్లు పెరిగిన పనస చెట్టు కలప మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పనస కలప కొనుగోలు చేసి వీణ తయారీదారులకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షో రూమ్‌ల ఏర్పాటు

తయారైన బొబ్బిలి వీణలు మార్కెటింగ్ సదుపాయానికి



చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో కొత్తగా లేపాక్షి షో రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న లేపాక్షి షో రూమ్ లను వినియోగదారులను ఆకట్టుకునేలా ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. తిరుపతిలో నిలిచిపోయిన హ్యాండ్ క్రాఫ్ట్ విలేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

## బొబ్బిలి చేనేత చీరలకు ప్రాచుర్యం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో తయారవుతున్న చేనేత వస్త్రాల మాదిరిగా బొబ్బిలి చీరలకు కూడా ప్రాచుర్యం తీసుకొస్తామని మంత్రి సవిత వెల్లడించారు. ఓడీ ఓపీ కింద బొబ్బిలి చేనేత చీరల అమ్మకాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. చేనేత వస్త్రాల రూపకల్పనలో నూతన డిజైన్లపై శిక్షణ అందజేస్తోందన్నారు. చేనేతలకు అవసరమైన పనిముట్లు సైతం అందజేస్తున్నామన్నారు. విజయనగరం సంగీత కళాశాల సమస్యల పరిష్కరిస్తామని మరో పశ్నకు మంత్రి సవిత జవాబిచ్చారు.

## హస్త కళాకారులకు అండగా నిలవండి

హస్త కళాకారులకు సీఎం చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్రమోడి ఎంతో ప్రోత్సహిస్తున్నారని మంత్రి వెల్లడించారు. హస్త కళల ఉత్పత్తులు కొనుగోలు చేసి, హస్త కళాకారులకు రాష్ట్ర ప్రజలంతా అండగా నిలవాలని సభా వేదికగా మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు బనానా ఫైబర్ తో రూపొందించిన హ్యాండ్ బ్యాగ్ లను అందించామని మంత్రి సవిత తెలిపారు.

# ఇది జనరంజక బడ్జెట్

◆ పేదలకు పెద్దపీట వేశాం

◆ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకి ప్రభుత్వానికి ధన్యవాదాలు. బడ్జెట్ అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించింది. తమ ప్రభుత్వంలో విద్యా, వైద్యం, పరిశ్రమల ప్రోత్సాహా నికి, మహిళా ఆర్థిక వృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేశాం.

ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలను పెంచడానికి ఇటీవల ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రత్యేక నిధులు. బీసీ సంక్షేమం,ఆర్టీసీకి అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు బోనస్‌కి నిధులు కేటాయించి తమది రైతు ప్రభుత్వంగా మరోసారి నిరూపించుకుంది.

కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా నిధులు కేటాయింపు. అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించడానికి ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి భారీగా నిధులు కేటాయించింది. అధునాతన సాంకేతిక శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడం. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో డా.బి.ఆర్అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ లను ఏర్పాటు చేయడం శుభపరిణామం.

గిరిజనాభివృద్ధి కోసం రాష్ట్రంలో మొదటిసారిగా ఇందిరా గిరిజల వికాసం ప్రత్యేక పథకం ప్రారంభించడం అభినందనీయం. MSMEల అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించడం వల్ల పారిశ్రామికంగ




మరింత అభివృద్ధి జరుగుతుంది. రాష్ట్రంలో మొదటిసారి నూతన టూరిజం పాలసి అమలులోకి తేవడం వల్ల రాష్ట్రంలో మరింత పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. సినిమా రంగాల వారికి గద్దర్ అవార్డులు ప్రకటించడం గద్దర్ అన్న నీ గౌరవించుకోవడమే. రాష్ట్ర వ్యాప్తంగా 18 ప్రాంతాల్లో ఏకో టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని ప్రకటన. రాష్ట్రంలో టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్‌పై ప్రత్యేక ఫోకస్ చేసి

మౌలిక సదుపాయాల అభివృద్ధి. హోంగార్డులకు రోజువేతనాలను పెంచి వారికి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మిత్ర యాప్ ద్వారా డ్రగ్స్ రహిత తెలంగాణ ను నిర్మించడం అభినందనీయం.

# కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లనే రాష్ట్రంలో కరువు

◆ శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: వర్షాలు సమృద్ధిగా పడ్డాయి నీళ్లు ఉన్నయి ఎండల వల్ల పంటలు ఎండుతున్నయి అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గు చేటు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ తెలియక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ మిషన్‌కాకతీయ ద్వారా చెరువులు నింపారు. కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయి.

మార్చి లోనే ఇలా ఉంటే ఏప్రిల్ మేలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయడు 10వేల క్యూసెక్కుల నీళ్లు ఎత్తుకుపోతుంటే చూస్తూ ఊరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లనే రాష్ట్రంలో కరువు వచ్చింది. హైదరాబాద్‌లో వాటర్ ట్యాంకర్లు




పెరిగాయి. కేసీఆర్ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టించారు. కేసీఆర్ మీద కోపంతో ఆ నీళ్లు వాడు కోకపోవడం కరెక్ట్ కాదు. ఇప్పటికైనా ఉన్న నీటి వనరులు వాడుకొని



రైతులకు నీళ్లు ఇవ్వాలి. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుంది.

# దేశంలో 45 శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

◆ అగ్రస్థానంలో ఏపీ ఎమ్మెల్యేలు

◆ టీడీపీకి చెందిన 134 మంది ఎమ్మెల్యేలలో 115 మందిపై క్రిమినల్ కేసులు

◆ ఏడీఆర్ నివేదిక


న్యూఢిల్లీ: దేశంలోని 4,092 మంది ఎమ్మెల్యేలలో 45 శాతం మంది నేతలపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. దేశంలోని 28 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం 1,861 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక విడుదల చేసింది.

నేతలు ఇటీవల ఎన్నికలకు సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించి ఏడీఆర్ ఈ రిపోర్ట్ రూపొందించింది. మొత్తం 4123 మంది ఎమ్మెల్యేలు కాగా, 24 మంది శాసనసభ్యుల అఫిడవిట్లు సరిగ్గా స్కాన్ చేయని కారణంగా వాటిని విశ్లేషించలేదని తెలిపింది.

ఏడీఆర్ రిపోర్ట్ ప్రకారం దేశంలోని 4092 మంది ఎమ్మెల్యేలలో 1,861 మంది ఎమ్మెల్యేలు అంటే 45 శాతం ఎమ్మెల్యేలు తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించారు. 29 శాతం ఎమ్మెల్యేలు అంటే 1,205 మందిపై హత్య, హత్యాయత్నం, అపహరణ, మహిళలపై నేరాలు లాంటి తీవ్ర అభియోగాలు ఉన్నాయి. 127 మంది ఎమ్మెల్యేలపై మహిళలపై నేరాలకు పాల్పడ్డ కేసులు, అందులో 13 మంది నేతలపై అత్యాచారం కేసులున్నాయి.

## కేసుల్లో ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలే టాప్

1,861 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులుండగా, అధికంగా ఏపీ ఎమ్మెల్యేలపై కేసులున్నాయి. 175 ఎమ్మెల్యేల్లో ఏకంగా 138 మంది ఎమ్మెల్యేలు క్రిమినల్ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. 79 శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులతో ఏపీ అగ్ర స్థానంలో నిలిచింది.



కరళలో 69 శాతం, తెలంగాణలో 69 శాతం శాతం, బిహార్‌లో 66 శాతం, మహారాష్ట్రలో 65 శాతం, తమిళ నాడులో 59 శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ అభియోగాలు ఉన్నాయి. తీవ్ర నేరాభియోగాలు ఉన్న శాసనసభ్యుల్లోనూ ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలే తొలి స్థానంలో ఉన్నారు. 56 శాతం ఎమ్మెల్యేలు అంటే 98 మంది నేతలపై తీవ్ర నేరాభియోగాలు నమోదయ్యాయి. తెలంగాణలోని 50 శాతం ఎమ్మెల్యేలపై, బిహార్ లోని 49 శాతం ఎమ్మెల్యేలు, ఒడిశాలోని 45 శాతం ఎమ్మెల్యేలు, ఝార?ండ్ లోని 45 శాతం ఎమ్మెల్యేలపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయి.

బీజేపీ 1653 ఎమ్మెల్యేలలో 638 (39 శాతం) మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 436 మంది (29 శాతం) ఎమ్మెల్యేలపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయి.

కాంగ్రెస్ పార్టీకి చెందిన 646 ఎమ్మెల్యేలలో 339 (52 శాతం) మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 194 (30) మంది ఎమ్మెల్యేలపై తీవ్ర నేరాభియోగాలున్నాయి.

టీడీపీకి చెందిన 134 మంది ఎమ్మెల్యేలలో 115 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. 82 మంది ఎమ్మెల్యేలపై తీవ్ర నేరాభియోగాలు నమోదయ్యాయి. తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీ 132 మంది ఎమ్మెల్యేలలో 98 (74 శాతం) మంది నేతలపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 42 మందిపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయి.

పశ్చిమ బెంగాల్ కు చెందిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 230 మంది ఎమ్మెల్యేలలో 95 (41 శాతం) మంది నేతలపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 78 మందిపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయి.

ఆమ్ ఆద్మీ పార్టీ (%ూ్రూ%)కి చెందిన 123 మంది ఎమ్మెల్యేలలో 69 (56 శాతం) మంది నేతలపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 35 మందిపై తీవ్ర నేరాభియోగాలు ఉన్నాయి.

నేతలు ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన డేటా ఆధారంగా ఏడీఆర్ ఈ రిపోర్ట్ విడుదల చేసింది.

## కాంగ్రెస్ అంటే కటింగ్..

# కాంగ్రెస్ అంటే కన్నింగ్

◆ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: కొండనాలికకు మందేస్తే ఉన్న నాలిక ఊడింది అన్నట్టు-సన్నబియ్యం కోసం చూస్తే దొడ్డుబియ్యం కూడా ఇయ్యలే. రైతుల నుండి సన్నాలు కొన్నది లేదు-సన్నాలకు బోనస్ రూ.500 ధర ఇచ్చింది లేదు. మార్చి నుండి పేదలకు సన్నబియ్యం అని ప్రకటనలు.. పదో తేదీ దాటినా పేదలకు రేషన్ బియ్యం కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం.

గురుకులాల్లో విద్యార్థులకు బుక్కెడు బువ్వ పెట్టని కాంగ్రెస్ సర్కార్.. సామాన్యులకు రేషన్ బియ్యం అందించడంలో నిర్లక్ష్యం. లక్ష 54 వేల మెట్రిక్ టన్నులకు గాను రేషన్ దుకాణాలకు కేవలం 62 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసి చేతులు దులుపుకున్న ఇందిరమ్మ ప్రభుత్వం. కొత్త ఏడాది ఉగాదికి సన్నబియ్యం అని సన్నాయి నొక్కులు నొక్కి ఉన్న బియ్యం ఊడబీకిన కాంగ్రెస్ ప్రభుత్వం.

ప్రజాపాలన అంటే పస్తులేనా? ఇందిరమ్మ



రాజ్యం అంటే రేషన్ బియ్యం ఎగ్గొట్టుడేనా ? రైతులకు రుణమాఫీ కట్. రైతులకు రైతుభరోసా కట్. రైతులకు రైతుబీమా కట్. ఆడబిడ్డలకు కేసీఆర్ కిట్ కట్. గర్భవతులకు న్యూట్రిషన్ కిట్ కట్. విద్యార్థినులకు హెల్త్ కిట్, ఎలక్ట్రిక్ స్కూటీ కట్. మహిళలకు నెలకు రూ.2500 మహాలక్ష్మి కట్. ఆఖరికి పేదలకు రేషన్ బియ్యం కట్. కాంగ్రెస్ అంటే కటింగ్. కాంగ్రెస్ అంటే కన్నింగ్.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, మార్చి 2025

## 'ఛావా' సినిమా .. ఔరంగజేబు సమాధిని

# తొలగించేందుకు తరలొచ్చారు!

'ఛావా' సినిమా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆ సినిమాలో ఔరంగజేబు హిందువులపై చేసిన దాడులు కళ్లకు కట్టినట్టు చూపించారు. దీంతో ఔరంగజేబు సమాధిని తొలగించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. అంతకు ముందు నుంచే హిందువుల వ్యతిరేకి అయిన ఔరంగజేబు సమాధిని తొలగించాలని కొన్ని సంఘాలు పోరాటం చేస్తున్నాయి.





కానీ 'ఛావా' సినిమా వచ్చిన తర్వాత ఈ డిమాండ్ మరింత తీవ్రతరం అయింది. ఈ క్రమంలోనే ఔరంగజేబు సమాధిని తొలగించాలని హిందూ సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి.

దీంతో నాగ్‌పూర్‌లో హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. వాహనాలకు నిప్పు పెట్టారు, రాళ్లు రువ్వారు. దీంతో నాగ్‌పూర్ ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రజలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది.

సోమవారం నాగ్‌పూర్‌లో హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. విశ్వ హిందూ పరిషత్ ,బజరంగ్ దళ్ సహా హిందూ సంస్థల సభ్యులు శంభాజీ నగర్‌లోని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని కోరుతూ నిరసన నిర్వహించారు. అనంతరం ఆందోళనకారులు వాహనాలకు నిప్పంటించారు.

పరిస్థితి మరింత దిగజారిందని, శంభాజీ నగర్‌లో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయని , ప్రజా ఆస్తులు దెబ్బతిన్నాయని, వాహనాలకు నిప్పు పెట్టారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే దీనిపై స్పందించిన పోలీసులు అల్లర్లకు పుకార్లే కారణమని తేల్చేశారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలని పోలీసులు కోరారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు.

ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని.. ప్రజలు పుకార్లను నమ్మవద్దని ,అధికారులకు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు.

ఈ ఘర్షణల్లో మొత్తం నలుగురు గాయపడ్డారు. ఈ ఘటనపై నాగ్‌పూర్ ఎంపీ నితిన్ గడ్కరీ స్పందించారు. నగరంలో ఉద్రిక్తతల నేపథ్యంలో స్థానిక ప్రజలు ప్రశాంతంగా ఉండాలని గడ్కరీ కోరారు. పుకార్ల కారణంగా,నాగ్‌పూర్‌లో మతపరమైన ఉద్రిక్తత తలెత్తిందని ఆయన అన్నారు. ఇటువంటి సమయంలో శాంతిని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరూ పుకార్లను నమ్మవద్దని , శాంతిని కాపాడుకోవాలని ఆయన కోరారు. ప్రజలు బయటకు రావొద్దని , శాంతిభద్రతల వ్యవస్థకు సహకరించాలని గడ్కరీ అన్నారు.

# బాబు..జగన్..ఒక బిల్ గేట్స్!

- నడుస్తున్న చరిత్రలో, తాహతుకు తగ్గ చారిత్రాత్మక ఘటనలు ఇలా జరుగుతాయి.
- బాబు తొలిసారి సిఎం అయినప్పుడు, ఓ రెండు నిమిషాలు ప్రపంచ కుబేరుడు బిల్ గేట్స్ అపాయింట్మెంట్ ఇచ్చాడు. ఆ తరువాత జరిగింది ఏమిటో అదో చరిత్ర.
- ఒక్క ఛాన్స్ అని జనాన్ని దేబిరించి తొలిసారి సిఎం అయిన జగన్, బాబు ఇంటి గేటుకు నైలాన్ తాడు కట్టి తుగ్లక్‌కు మించిన సరికొత్త చరిత్ర సృష్టించాడు. అది ముదిరి ఉన్మాదిగా మారి ,కారా గారంలో బంధించాడు బాబును. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలంతా చరిత్రహీనుడు జగన్ చర్యలను దునుమాడి, నాయుడికి సంఘీభావం ప్రకటించారు.
- అదే గేట్స్.. తన సంపద నుండి దాతృత్వ కార్యక్రమాలు మొదలెట్టి మానవాళి కోసం ప్రపంచ యాప్తంగా ఖర్చుచేస్తున్నాడు తన ట్రస్ట్ ద్వారా. నాలుగోసారి సిఎం అయ్యారు నాయుడు.
- ఇవ్వాళ 45 నిమిషాలకు పైగా కలిసి, అనేక ఒప్పందాలు కుదుర్చుకొన్నాడు ఆ కుబేరుడితో మన రాష్ట్రం కోసం. ఈ సరికొత్త చాత్రాత్మక రోజు సాక్షులుగా ఉన్న జనం తమ తీర్పు పట్ల గర్వపడు తున్నారు. ఈ సందర్భం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.



బిల్ గేట్స్ తో చంద్రబాబు



చంద్రబాబు ఇంటి గేటుకి తాడుతో జగన్ బాబు

# మైనార్టీ డిక్లరేషన్‌కు గోరి కట్టిన కాంగ్రెస్

- రాష్ట్ర బడ్జెట్‌లో మైనార్టీలకు మొండి చెయ్యి
- మొదటి నుంచి మైనార్టీలపై కాంగ్రెస్ సవతి ప్రేమ
- 100 రోజుల్లో హామీల అమలని వాటిని బొంద పెట్టారు
- క్రిస్టియన్ జనాభా కులగణనలో ఎందుకు చెప్పలేదు
- బడ్జెట్ పేరుతో అంకెల గారెడీ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మైనార్టీ డిక్లరేషన్ కు గోరి కట్టిందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు వాటిని బొంద పెట్టారని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ సర్కార్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీల మాత్రమే ఉందన్నారు. మైనార్టీలను ఎన్నికల ఓట్ల కోసం వాడుకుని ఓడ ఎక్కే దాకా ఓడ మల్లన్న ఓడ దిగినాక బోడ మల్లన్న అన్నట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటా నుంచి మైనార్టీల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న ఇప్పటీ వరకు మంత్రివర్గంలో మైనార్టీలకు ప్రాతినిధ్యం లేదన్నారు. మొన్నటి మొన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ విషయంలోను మొండి చెయ్యి చూపిందన్నారు. ఇప్పుడు బడ్జెట్ లో సైతం మైనార్టీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

మాటలు కోటలు దాటుతాయ్ కాళ్లు గడపలు దాటవన్నట్లు ఎన్నికల వేళ మైనార్టీలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా కాంగ్రెస్ బడ్జెట్ లలో కేటాయింపులు జరపలేదని విమర్శించారు. మైనార్టీ డిక్లరేషన్ లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా మైనార్టీలకు రూ. 4 వేల కోట్లతో సబ్ ప్లాన్ చేస్తామని హామీ ఇచ్చి నేడు ఆ విషయాన్ని మర్చిపోయిందన్నారు.

కుల గణనను చేపట్టి.. ఉద్యోగాలు, విద్య, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో క్రిస్టియన్ మైనార్టీలకు న్యాయమైన రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన సర్కార్.. కుల గణనలో క్రిస్టియన్ శాతం ఎంతో చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి రూ. 3,003 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. అందులోను ఇప్పటి వరకు కేవలం రూ.750 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 500 రోజులు అవుతున్న అమలు చేయడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అలాగే ఫాస్టర్లకు నెలకు రూ. 12 వేల గౌరవ వేతనం ఇస్తామని మత పెద్దలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీ ఓవర్సీస్ విద్యార్థులకు రూ. 20 లక్షల ఆర్థిక సాయం చేయడంలో మీన మేషాలు లెక్కిస్తుందని దుయ్యబట్టారు. అంతేకాకుండా బీఆర్ఎస్ హయంలో ఉప్పల్ భగాయత్ లో నిర్మితమవుతున్న క్రిస్టియన్ ఆత్మగౌరవ భవనానికి నిధులు కేటాయించడంలో విఫలమయ్యారని తెలిపారు.

కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన కులగణనలో కావాలనే క్రిస్టియన్ల జనాభా చూపించకుండా మోసం చేసిందన్నారు. క్రిస్టియన్ల జనాభా తెలంగాణలో లేనట్లు అసలు క్రిస్టియన్ శాతాన్నే చూపించలేదన్నారు. వెంటనే రీ సర్వే చేసి క్రిస్టియన్ల జనాభాను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

# జీవో 117కు ప్రత్యామ్నాయం!

- ఒక్క పాఠశాలను కూడా మూసివేయబోం
- ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషి
- మండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పాఠశాలలు, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీవో 117 వల్ల మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు 10,49,596 మంది విద్యార్థులు ప్రభత్వ పాఠశాలలకు దూర మయ్యారు. 10 మంది పిల్లల కంటే తక్కువున్న పాఠశాలలు 2021-22లో 1215 ఉంటే.. అది 5312కు పెరిగాయి. అంటే నాలుగురెట్లు ఎక్కువగా పెరిగాయి. 20 మంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న పాఠశాలలు 5,520 ఉంటే, అది 14,052 పాఠశాలలకు పెరిగాయి. సింగిల్ టీచర్స్ ఉన్న పాఠశాలలు 12,512 ఉన్నాయి. పాదయాత్రలో హామీ మేరకు జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువస్తాం. ఒక్క పాఠశాలను కూడా మూసివేయబోం.

### అడ్మిషన్లు పెంచేందుకు కృషి

అందరినీ భాగస్వామ్యం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషిచేస్తున్నాం. 60 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే..వన్ క్లాస్, వన్ టీచర్ అందిస్తున్నాం. 7 నుంచి 8వేల మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటుచేస్తాం. ప్రతి పంచాయతీకి మోడల్ స్కూల్ ఇవ్వాలని కోరుతున్నారు. రెండో విడతలో ప్రతి పంచాయతీ మోడల్ స్కూల్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అది సాధిస్తాం. అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ను కొనసాగిస్తాం. ప్రీ స్కూల్స్ విషయంలో ఫ్రేమ్ వర్క్ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

### విద్యలో కాషాయికరణపై ఆధారాలు ఉంటే బయటపెట్టాలి

అంతకుముందు విద్యలో కాషాయికరణ అంటూ వైసీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరుకునే వ్యక్తులం మనం. కరిక్యులమ్ విషయంలో మతాన్ని తీసుకురావడం సరికాదు. వైసీపీ హయాంలో ఇచ్చిన డిక్షనరీలో దేవుడు అంటే అర్థం ఏమిటి? ఇస్లాం గురించి మాట్లాడారు, క్రిష్టియానిటీ గురించి మాట్లాడారు. హిందూమతం గురించి ఎక్కడా మాట్లాడలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవుడు అందరివాడు.. ముస్లీం, క్రిష్టియన్, హిందూ అయినా అందరి వాడని మేం పెట్టాం. ఏ మతాన్ని కించపరచలేదు. అనవసరమైన వివాదాన్ని లేవనెత్తుతున్నారు.

విద్యలో కాషాయికరణపై ఆధారాలు ఉంటే బయట పెట్టాలి. మేం తీసుకువచ్చిన పుస్తకాల్లో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా తీసుకువచ్చాం. విద్యారంగంపై చర్చలో పాల్గొనకుండా వైసీపీ సభ్యులు ఎందుకు పారిపోయారు. సభను తప్పుదారి పట్టించడం సరికాదు. కాషాయికరణపై సభ్యుని వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై నేను నిరసన వ్యక్తం చేస్తున్నాను. దక్షిణ భారతదేశంలో గత ప్రభుత్వం ఎన్ఈపీ అమలుచేస్తే.. వైసీపీ హయాంలో సింగిల్ మేజర్ సిస్టమ్‌ను తీసుకువచ్చారన్నారు. ఈ అంశంపై మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. రికార్డులు చూసి సభ్యుని వ్యాఖ్యలు తొలగించాలన్నారు.



ప్రముఖ చిత్రకారుడు లైవ్ ఆర్టిస్ట్ బాలునాయక్ కనపరిచిన ప్రతిభకు అభినందించి, సత్కరించిన టిడిపి రాజకీయ కార్యదర్శి టీడీ జనార్ధన్




# 'ఎన్టీఆర్ వైద్యసేవ' ఉన్నా సీ.ఎం.ఆర్.ఎఫ్ ఎందుకో?

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**అమరావతి, మహానాడు:** ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవలో భాగంగా వీలైనన్ని వ్యాధులకు చికిత్సతో కూడిన మెరుగైన వైద్యసేవల్ని రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని, అయినప్పటికీ అనారోగ్య సమస్యలతో బాధపడేవారు సీ.ఎం.ఆర్.ఎఫ్ సాయం కోరడంపై వైద్యారోగ్య శాఖ ఆలోచన చేయాలని మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర వైద్యరంగంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మాజీమంత్రి మాట్లాడారు.

ఎన్టీఆర్ వైద్యసేవ కింద వీలైనన్ని ఎక్కువ వ్యాధుల్ని చేర్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో చికిత్సవిధానంలో తలెత్తే సమస్యలవల్లగానీ, కొన్ని వ్యాధుల్ని జాబితాలో చేర్చకపోవడం వల్లగానీ, ఆసుపత్రుల్లో అదనంగా డబ్బులు అడగడం వల్లగానీ, ఇప్పటికీ ప్రజలు ఎక్కువగా సీ.ఎం.ఆర్.ఎఫ్ సాయం కావాలని అడుగుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద చికిత్స చేయించుకోవడానికి వెళ్లే రోగులకు, ఎలాంటి ఆరోగ్యసమస్యకైనా పూర్తిస్థాయిలో రూపాయి ఖర్చులేకుండా నాణ్యమైన వైద్యసేవలు అందేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



ఆసుపత్రుల్లో తమకు ఎదురయ్యే సమస్యలపై రోగుల్ని సంప్రదించి, వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. చిలకలూరిపేటలో 2014-19 మధ్య నాబార్డ్ నిధులతో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోయిందని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ఇంకా 25శాతం పనులు జరగాల్సి ఉందని, ప్రభుత్వం తక్షణమే నిర్మాణంపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి కోరారు.

# 6 గ్యారంటీలను తుంగలో తొక్కిన బడ్జెట్

- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

**హైదరాబాద్:** "ఇందిరమ్మ రాజ్యం పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ రాష్ట్రంలో ఏ వర్గాన్నీ సంతృప్తిపరచలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసపూరితంగా ఉంది. 6 గ్యారంటీలను తుంగలో తొక్కిన బడ్జెట్ – కాంగ్రెస్ మోసం బయటపడింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చాలా గొప్పగా హామీలిచ్చింది. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను అనేక రకాలుగా మోసం చేసింది.

బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యాన్సర్ స్టేజ్ లో ఉందంటూ ప్రజలను భయపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని దోషపూరితంగా చిత్రీకరిస్తోంది. వృద్ధుల పట్ల ఘోరమైన అన్యాయం చేసింది. పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెంచలేదు. ఇప్పుడు కొత్తగా పెన్షన్లకు కూడా స్థానం కల్పించలేదు బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క గారు అమృత్ పథకం వంటి కేంద్ర ప్రభుత్వం నిధుల భాగస్వామ్యంతో నడుస్తున్న పథకాలను గురించి చదవారు.

రాష్ట్ర ప్రజలను తాగుడుకు బానిస చేసి అనారోగ్యానికి గురిచేసి ప్రభుత్వ ఖజానాను నింపుకునేలా వ్యవహరిస్తోంది. నిన్న, మొన్న శాసన సభలో బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది. బీసీలను ఆదుకోవడానికే కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లుగా మాట్లాడారు. ఈరోజు బీసీలకు బడ్జెట్‌లో మొండిచేయి చూపారు. ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని చెప్పారు. బీసీ సబ్ ప్లాన్ నిధుల కింద గత సంవత్సరం బడ్జెట్ కేటాయించారు. కాని నయా పైసా ఖర్చు చేయలేదు. ఈ బడ్జెట్ లో బీసీ సబ్ ప్లాన్ పదాన్నే ఉచ్చరించలేదు. గత 2024-25 బడ్జెట్‌లో రాష్ట్ర రైతులను ఆదుకుంటామన్నరు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకంలో భాగస్వామ్యమవుతామని, పంటల బీమా పథకం తీసుకొొచ్చి, పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఫసల్ బీమా పథకం ఊసే లేదు – గతంలో వేలకోట్ల రూపాయలు కేటాయించినా నయా పైసా ఖర్చు చేయలేదు! గతంలో పంటల బీమా పథకం కోసం వేలకోట్ల రూపాయలు కేటాయించి, నయా పైసా ఖర్చు చేసింది లేదు. ఈ సంవత్సరం అయితే పంటల బీమా ఊసే లేదు. బడ్జెట్ లో కేటాయింపుల్లేవు. రైతు భరోసా కింద రూ.19 వేల కోట్లు బకాయిలు ఉన్నా 2025-26 బడ్జెట్ లో కొత్తగా నిధులు కేటాయించలేదు!

2025-26 బడ్జెట్ లో వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లు కేటాయించారు. కాని, అందులో రూ. 19 వేల కోట్ల మేర బకాయి ఉన్న రైతు భరోసా కే అవసరం. రాష్ట్రంలో 50 శాతం మేర రైతులకు రుణ మాఫీ కాలేదని రైతులు ఎక్కడికక్కడ ధర్నాలు చేస్తున్నారు. ఈ బడ్జెట్‌లో రైతులకు రుణమాఫీ కోసం నిధులు కేటాయిస్తారని రైతులు ఆశపడ్డరు. కాని, నిధులు కేటాయించలేదు.

నిరుద్యోగ యువతీయువకులకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి జాడలేదు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. గతంలో రూ.9148 కోట్లు కేటాయింపులు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు 3,500 అని చెప్తున్నారు, కానీ గతేడాది కేటాయించిన రూ. 9,148 కోట్లు ఖర్చు చెయ్యలేదేంటి? ఈ సంవత్సరం మరో 3,500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున కేటాయిస్తామన్నరు. కాని, ఇందిరమ్మ ఇండ్ల



కోసం కేటాయింపులు మాత్రం అరకొర మాత్రమే.

రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇంతవరకు ఏ ఒక్కరికీ రూ. 10 లక్షల చొప్పున వైద్యసాయం అందలేదు. ఆరోగ్య శ్రీ కార్డులు తీసుకెళ్తే ఆసుపత్రుల్లో రిజెక్ట్ చేస్తున్నారు! రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డులు తీసుకెళ్తే ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఆసుపత్రిలోకి రానివ్వడం లేదు.

ప్రపంచంలోనే హైదరాబాద్‌ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ.. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు లేదు. గత బడ్జెట్ లో హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ. 10 వేల కోట్లు కేటాయిస్తే, అందులో కనీసం 10 శాతం కూడా ఖర్చు చేయలేదు. ఔటర్ రింగ్ రోడ్, ఓల్డ్ సిటీ మెట్రో ప్రాజెక్టులకు నిధులే లేవు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసి, ప్రజల మద్దతుతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో దావోస్ వెళ్లి తెలంగాణలో పరిశ్రమల కోసం పెట్టుబడులు తీసుకొొచ్చామని చెప్పారు. కాని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే పరిశ్రమలకు ఇవ్వాల్సిన రాయితీలను ఇవ్వడం లేదు. దీంతో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం లేదు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వేధించడంతో ధర్నాలు చేసే పరిస్థితి వచ్చింది.

కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి గొప్పగా సాయం చేయకపోతే.. రాష్ట్రంలో పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల పాలనలో రూ. లక్షా 50 వేల కోట్ల మేర అప్పులు చేసింది. కాని, ప్రజలకు ఒరిగిందేమీలేదు.

# సభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు

- బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర

**హైదరాబాద్:** నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను మూడు కోట్ల నాలుగు వేల 965 కోట్ల (3,04,965)రూపాయల భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది.

మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 20వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ కోసం బీసీలు గొంతెత్తి డిమాండ్ చేస్తే,అది పక్కన పెట్టి...11,405 కోట్లు మాత్రమే కేటాయించారు. నేతన్నల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని తేలిపోయింది,ఈ బడ్జెట్ లో కేవలం 371 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు.కేసీఆర్ సుపరిపాలనలో దసరా, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా అక్కాచెల్లెళ్లకు చీరలు,దుస్తులను అందజేసేవారు,ఇప్పుడా ప్రస్తావనే లేదు.

దేవాదాయ శాఖకు కేవలం 190 కోట్లు మాత్రమే కేటాయించారు, దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కేసీఆర్ 10ఏండ్లలో కొత్త జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, మండలాలు, లంబాడీ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రజలకు సుపరిపాలన అందించారు. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా కళకళలాడిన తెలంగాణను కాంగ్రెస్ పాలకులు ఎండబెట్టి చోద్యం చూస్తున్నరు.

బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికి శుద్ధి చేసిన తాగునీరు ఉచితంగా అందితే,మహిళామణులు నీళ్ల కోసం బిందెలు



పట్టుకుని క్యూ కట్టే దుస్థితి తలెత్తింది ఈ ఇందరమ్మ రాజ్యంలో. నీళ్లు లేక పంట పొలాలు,హరితహారం మొక్కలు ఎండిపోయాయి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పింఛన్లు చేతికి రాక,పారిశుధ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు నెలల తరబడి జీతాలు అందక గోస పడ్తున్నరు.

చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదు. మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశలు,ఆకాంక్షలపై నీళ్లు చల్లింది.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, మార్చి 2025

## మా భూములు మాకే కావాలని ప్రజల తిరుగుబాటు

◆ ఇండస్ట్రియల్ పార్కు కోసం భూములు ఇవ్వము అని తేల్చి చెప్పిన ప్రజలు



సిద్దిపేట: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ కోసం నిర్వహించిన గ్రామసభలో తమ భూములు ఇవ్వము అని మహిళలు ఆందోళనకు దిగారు

చౌటపల్లి గ్రామ శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు 124 ఎకరాల కోసం రెవెన్యూ అధికారులు చేస్తున్న స్థల సేకరణను స్థానికులు వ్యతిరేకించారు. తమకు జీవనా ధారంగా ఉన్న భూములను ప్రభుత్వం లాక్కుంటే ఎలా బ్రతుకు తామన, ప్రభుత్వం తమ భూములు తీసుకోవద్దని ఆర్డిఓకు వినతిపత్రం సమర్పించారు.

## విశ్వ నగరాభివృద్ధిని బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు

◆ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



హైదరాబాద్, మహానాడు: తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్లో మహానగరాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించక పోవడంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

మహానగరాన్ని నలుమూలల అనుసంధానం చేస్తూ ఎంతోమంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రో కు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు.

హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం పదివేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నా మాటలు చెప్పడానికే కానీ చేతల్లో ఉండవని మరో మారు నిరూపిస్తూ హైదరాబాదు నగరానికి నిధులు కేటాయించకపోవడం నగరవాసులను తీవ్రంగా అవమానించడమే. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి పూర్తిచేసిన ఎస్ఎన్డిపి, ఎస్.ఆర్.డి.పి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటు.

తెలంగాణను పూర్తి ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా మార్చేందుకు మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి మార్గదర్శకత్వంలో శంకుస్థాపన చేపట్టిన మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. దీంతో నిరుపేదలకు అందాల్సిన వైద్యం మరింత ఆలస్యం కానుంది. బడ్జెట్లో ఉన్న నగరాన్ని విస్మరించి ముఖ్యమంత్రి ఊహల నగరమైన ఫ్యూచర్ సిటీ కేంద్రంగా నిధుల కేటాయింపు కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ప్రజలను మోసం చేయడానికి ఒక ఎత్తుగడ మాత్రమేగానీ, అభివృద్ధి సంక్షేమం గురించి కాదు.

# రేవంత్ రెడ్డికి ఇదే చివరి బడ్జెట్

◆ పెంచిన నిధులను అన్ని పద్దులకు పంచిన్రు

◆ 15 నెలల కాలంలో లక్షా 52 వేల కోట్ల అప్పు

◆ భట్టి విక్రమార్క ప్రసంగం అంతా డొల్ల.. బోగస్

◆ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2025-26 రాష్ట్ర బడ్జెట్ రూ.3,04,965 కోట్లు. గత 2024-25 బడ్జెట్ రూ.2.91లక్షల కోట్లు ( కేవలం 4 శాతం పెంపు) పెంచిన నిధులను అన్ని పద్దులకు పంచిన్రు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బడ్జెట్ రూపకల్పన చేయడమే తెలియదన్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పులపాల్జేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల కాలంలో లక్షా 52 వేల కోట్ల అప్పు చేసిందని చెబుతోంది.

ఓవైపు అప్పుల్లో తేలుతున్న రాష్ట్రంలో రెవెన్యూ మిగులు రూ. 2,738 కోట్లుగా చూపెట్టారు. రూ.54 వేల కోట్లుగా ద్రవ్య లోటుగా చూపెట్టారు. అంటే.. 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో రూ. 54 వేల కోట్లు ఖర్చుపెట్టే పరిస్థితి లేదన్నట్లుగానే కనపడుతోంది.రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రంలో రెవెన్యూ మిగులు నిధులు చూపెట్టడమేంటి?

గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్రేమ్ వర్క్ చేసిన బడ్జెట్ కు కొన్ని మార్పులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం 2025-26 బడ్జెట్ ను రూపొందించినట్లు కనపడుతోంది. కేసీఆర్ అద్దంలో రేవంత్ రెడ్డి మొహం చూసుకుంటున్నరు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ గమనిస్తే రూ. 33 వేల కోట్ల రెవెన్యూ లోటు చూపించారు. దాంట్లో అర్థం ఉంది. 2017 సంవత్సరం నుంచి రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రాలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నిధులిచ్చి, రెవెన్యూ లోటును పూడ్చే ప్రయత్నం చేస్తోంది.

17 రాష్ట్రాల్లో రెవెన్యూ లోటును పూడ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రెవెన్యూ లోటును ఒప్పుకోవడం లేదు. దీంతో రాష్ట్రం నష్టపోతోంది. రూ. 54 వేల కోట్ల రెవెన్యూలోటును ప్రస్తావిస్తే కేంద్ర ప్రభుత్వ సాయం అందేది. 6 గ్యారంటీల అమలుకు సంబంధించి ఈ బడ్జెట్ లో నిధులను కేటాయించలేదు.

రాష్ట్రంలో ఆదాయం కోసం ప్రభుత్వ ఆస్తులను తెగనమ్ముకునే ప్రయత్నం చేస్తుంది తప్పితే మరే ప్రత్యామ్నాయ ఆలోచన చేయడంలేదు. భట్టి విక్రమార్క ప్రసంగం అంతా డొల్ల.. అంతా బోగస్. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలకు బదులుగా, కమీషన్ల కోసం ఖర్చు చేసే విధంగా బడ్జెట్ రూపొందించింది. 2025-26 కాంగ్రెస్ బడ్జెట్ కామన్ మెన్ బడ్జెట్ కాదు.. కమీషన్ల కోసం మాత్రమే ప్రవేశపెట్టిన బడ్జెట్.

ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని చెప్పారు. బీసీ సంక్షేమానికి రూ.11,405 కోట్లు కేటాయించినట్లు చెప్పారు, కానీ గత ఏడాది నిధులను ఖర్చు చేయలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో తానే న్యాయమూర్తులతో మాట్లాడినట్లు, గొప్పగొప్ప న్యాయవాదులను ఎంపిక చేసి సుప్రీంకోర్టులో మాట్లాడించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నరు.

రాజకీయాల్లో తాను గెలిచేందుకు మాదిగ సామాజికవర్గం ప్రజలు జెండాలు మోసినందుకే.. ఈరోజు ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేశామని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి చప్పట్లు కొట్టించుకుంటూన్నరు. ఎస్సీ వర్గీకరణను రాజకీయంగా ఉపయోగించుకోవడం మాత్రమే వారికి తెలుసు!"


బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ ఎక్కడా చేయలేదు. కేవలం తెలంగాణలోనే ఎస్సీ వర్గీకరణ చేశామని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి. ఎస్సీ వర్గీకరణ కోసం మిగతా రాష్ట్రాల్లో ఎక్కడా ఉద్యమం జరగలేదు. కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణలో ఉద్యమం జరిగింది. దానికి మీరు గొప్పలు చెప్పుకోవడం ఏంటి?

ఎస్సీ వర్గీకరణ చేయడాన్ని భారతీయ జనతా పార్టీ ముందుండి నడిపింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణను రాజకీయ లబ్ధికి వాడుకుంటోంది. బడ్జెట్ గురించి ప్రజలకు ఏ మేలు జరగనుందో చర్చ జరగకుండా చేస్తున్నరు. నిరుద్యోగ యువతను నిట్టనిలువునా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. బడ్జెట్ లో నిరుద్యోగ భృతి కోసం నిధులు ఎందుకు కేటాయించలేదు?అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇదే చివరి బడ్జెట్ అవుతుందేమోనని ప్రజలు భావిస్తున్నారు.

## పెద్దల భవనాలు కూల్చినప్పుడే ప్రభుత్వ భూములు రక్షించినట్లు!

◆ హైడ్రాపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, మహానాడు: హైడ్రాపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పెద్దల భవనాలు కూల్చినప్పుడే ప్రభుత్వ భూములు రక్షించినట్లు అవుతుందని.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని కేవలం పేదల నిర్మాణాలను కూల్చితే ప్రయోజనం లేదని




వ్యాఖ్యానించింది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దారు ఇచ్చిన నోటీసులపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం దుర్గం చెరువు, మియాపూర్ చెరువులలోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచిదేనని, కానీ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని హైకోర్టు పేర్కొంది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

## జగన్ పాలనలో ట్రాన్స్'ఫోర్స్'లు!

● రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీల చట్టం ఒక చరిత్ర

● అందరితో చర్చించిన తర్వాతనే యాక్ట్

● పారదర్శకంగా ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్ట్

● శాసనసభలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

● ఏపీ రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం



అమరావతి, మహానాడు: రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీల చట్టం ఒక చరిత్రని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లు-2025 ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ బిల్లు ద్వారా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించబోతోంది. ఉపాధ్యాయుల బదిలీల విషయంలో చంద్రబాబు పాలనలో పారదర్శకంగా వ్యవహరించారు. ఏపీ ఎడ్యుకేషన్ యాక్ట్-1982లో లీగల్ అథారిటీ ఆనాడు కల్పించారు. 1998లో ఆనాడు చంద్రబాబునాయుడు జడ్పీ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ మొత్తం జడ్పీ సీఈవో నుంచి డీఈవోకు అప్పగించారు. 2012-15 మధ్య కూడా అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. అనేక రెగ్యులేషన్స్ తీసుకువచ్చారు. పాయింట్ బేస్ కోరింగ్ సిస్టమ్ ఆనాడు అమలుచేశాం. 2015లో వెబ్ బేస్డ్ ఆన్ లైన్ ట్రాన్స్ ఫర్ కౌన్సిలింగ్ సిస్టమ్ తీసుకువచ్చాం. 2017లో గైడ్ లైన్స్ తీసుకువచ్చి కంపల్సరీ ట్రాన్స్ ఫర్స్ కూడా అమలుచేశారు. జిల్లా, మండల పరిషత్, మున్సిపల్ స్కూల్స్ విషయానికి వస్తే వారికి సొంత మార్గదర్శకాలు ఉన్నాయి. గతంలో అనేక కోర్టు కేసులు, కంటెమ్ట్ ఆఫ్ కోర్టు కూడా ఉన్నాయి. అందేకే ఏకీకృత చట్టం తీసుకురావాలని భావించాం.

### గత ప్రభుత్వంలో అడ్డగోలుగా ఉపాధ్యాయ బదిలీలు

గత ప్రభుత్వంలో అడ్డగోలుగా ఉపాధ్యాయ బదిలీలు చేశారు. ఒక పద్ధతిని పాటించకుండా ఇష్టారాజ్యంగా చేశారు. ఎన్నికల సమయంలో కూడా 1100 మంది ఉపాధ్యాయులను ఏకపక్షంగా ట్రాన్స్ ఫర్ చేశారు. కోర్టు జోక్యం చేసుకుని రద్దు చేసింది. కావాలని కొంతమందిపై రాజకీయ కక్షతో బదిలీలను నిలిపివేశారు. గడచిన ఐదేళ్లలో అనేక లిటిగేషన్స్ వచ్చాయి. అనేకసార్లు కోర్టులు కూడా జోక్యం చేసుకున్నాయి. ఒక యాక్ట్ తీసుకువచ్చి పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలనే లక్ష్యంతో పనిచేశాం. రాజకీయ జోక్యాన్ని నివారించాల్సిన అవసరం ఉంది. బోధనపైనే ఉపాధ్యా యులు దృష్టిపెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఈ ఆన్ లైన్ ద్వారా ట్రాన్సపరెన్సీ, అకౌంటబులటీ కూడా తీసుకువస్తాం. గ్రీవెన్స్ రిడ్రెసెల్ మెకానిజం కూడా ఈ బిల్లులో పొందుపర్చారు. గైడ్ లైన్స్ ఎఫెక్టివ్ గా రూపొందించాలనే లక్ష్యంతో ఉన్నాం.

### అందరితో చర్చించిన తర్వాతనే యాక్ట్ ను తీసుకువచ్చాం

గతంలో గైడ్ లైన్స్ లీగల్ గా బలహీనంగా ఉండేవి. ఈ యాక్ట్ ద్వారా బలంగా ఉంటాయి. స్థిరత్వం ఏర్పడుతుంది. ఎన్ ఫోర్స్ బులిటీ నూటికి నూరుశాతం చేయవచ్చు. పారదర్శక విధానంతో ఉపాధ్యాయుల సీనియారిటీ, తదితర విషయాలు తెలుసుకోవచ్చు.

గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్ష చట్టాలు ఈ కూటమి ప్రభుత్వం రూపొందించడం లేదు. ఒక సంస్కరణ తీసుకురావాలంటే అందరితో చర్చించడం జరుగుతోంది. ఇప్పటికే అనేక ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాం. వైసీపీ సంఘంతో కూడా చర్చించాం. ట్రాన్స్ ఫర్ గైడ్ లైన్స్ కూడా అందుబాటులో ఉంచాం. జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువచ్చి ఈ యాక్ట్ ను అమలుచేయాలని భావించాం. ప్రమోషన్స్ చాలా పారదర్శకంగా చేస్తాం. ఉపాధ్యాయుల నుంచి కూడా అభిప్రాయసేకరణ చేశాం. 7,735 సలహాలు వచ్చాయి. అవన్నీ పరిగణనలోకి తీసుకుని ముసాయిదాను రూపొందించాం. పొరుగు రాష్ట్రాల్లో కూడా పరిశీలించాం. కర్ణాటక, ఉత్తరాఖండ్, అసోంలో ఈ టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ అమల్లో ఉంది.

### పారదర్శకంగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా

తండాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుంచి మున్సిపాలిటీల వరకు విద్యార్థులకు సమర్థమైన ఉపాధ్యాయులను అందించాలి, మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ యాక్ట్‌ను రూపొందించాం. ఐటీడీఏ ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు అదనపు పాయింట్స్ ఇచ్చి ప్రోత్సహించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి ఎగ్జిక్యూట్ చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్ట్ పారదర్శకంగా రూపొందిస్తున్నామన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కూడా జారీచేస్తామన్నారు.

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పారదర్శకత ముఖ్యం. గతంలో ఉపాధ్యాయుల నియామకాల్లో, బదిలీల్లో అవినీతి, అక్రమాలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ తీసుకువచ్చిన చట్టం మంచి చట్టమని అన్నారు. బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని కోరారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. ఉన్నత విలువలు, ఉన్నత విద్య అభ్యసించిన వ్యక్తికి విద్యాశాఖ అప్పగించడం ఏపీకి మంచిదని అన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఏపీ రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

## అభివృద్ధి, సంక్షేమ, సేవారంగా ప్రగతిశీల బడ్జెట్

◆ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి



హైదరాబాద్, మహానాడు:

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమ, సేవారంగా, ప్రగతిశీల బడ్జెట్ అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. బుధవారం డా. బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం మీడియా సెంటర్ లో చిన్నారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్ర బడ్జెట్ ప్రగతికి బాటలు వేస్తుందని, అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమపాళ్ళలో నిధుల కేటాయింపులు జరిగాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. సేవారంగానికి సింహ భాగం ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని, వృద్ధి రేటు గణనీయంగా సాధించామని, తలసరి ఆదాయం 1.8 శాతం పెరిగిందని చిన్నారెడ్డి అన్నారు.

విద్య, వైద్యం, వ్యవసాయం, నీటి పారుదల, విద్యుత్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పట్టణాభివృద్ధి రంగాలకు బడ్జెట్ లో పెద్ద పీట వేశారని చిన్నారెడ్డి పేర్కొన్నారు.

జీఎస్‌డీపీ 10.1 శాతం నమోదు కావడం గొప్ప విషయం అని అన్నారు. బడ్జెట్ ను విశ్లేషణ చేస్తే ఫ్యూచర్ సిటీ, మూసి సుందరీకరణ, హైదరాబాద్ మహా నగరంగా అభివృద్ధి చెందడం ఖాయమని చిన్నారెడ్డి తెలిపారు.

## రేవంత్‌రెడ్డిపై కేసును కొట్టేసిన హైకోర్టు

◆ కేటీఆర్‌పై నమోదైన కేసు కొట్టివేత



హైదరాబాద్, మహానాడు:సీఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది. జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన ఘటనకు సంబంధించి 2020 మార్చిలో నార్సింగి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది.

దీంతో రేవంత్‌రెడ్డిని అప్పట్లో నార్సింగి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈక్రమంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనల సందర్భంగా జన్వాడ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని రేవంత్‌రెడ్డి తరఫు న్యాయవాది పేర్కొన్నారు. తప్పుడు సెక్షన్లు నమోదు చేశారని చెప్పారు.

### కేటీఆర్‌పై నమోదైన కేసు కొట్టివేత

మరోవైపు సైఫాబాద్ పీఎస్‌లో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. సీఎం రేవంత్‌రెడ్డిని కించపర్చే విధంగా మాట్లాడారని.. ఎంపీ అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు గతంలో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కేసును కొట్టేయాలని కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు.

## టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలి

◆ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



కర్నూలు, మహానాడు: పేదల కొరకు ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నగర శివారులో నిర్మించిన టిడ్కో గృహాల సముదాయాన్ని పరిశీలించి, అక్కడ నివాసముంటున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కె.రామకృష్ణ గారు మీడియాతో మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు 2017లో - పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో టిడ్కో పేరుతో నాణ్యతతో కూడిన గృహాలు నిర్మించారని, కర్నూలు నగరంలో సుమారు 10,400 గృహాలు 575 కోట్లతో నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. 90 శాతం పూర్తి అయిన గృహాలను అతరువాత 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో పాటు అద్దె చెల్లించలేక, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు.

కర్నూలు నగర శివారులో ఉన్న టిడ్కో గృహాలకు నీటి వసతి, డ్రైనేజి, రవాణా సౌకర్యం లేదన్నారు. అయితే ఇప్పటికే ఇంటి అద్దె చెల్లించలేని సుమారు 130 మంది లబ్దిదారులు వారికి కేటాయించిన గృహాల్లో నివాసం ఉంటున్నారన్నారు. రాత్రి వేళల్లో విషసర్పాలు వస్తున్నాయని, నీళ్ళు రోజుమార్చి రోజు వస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే రేషన్ కోసం నగరంలోకి పోయి తెచ్చుకోవలసి వస్తుందని, రవాణా సౌకర్యం లేదని ఇక్కడ నివాసం ఉంటున్న లబ్దిదారులు చెపుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. లేని పక్షంలో లబ్ధిదారులను ఒక వేదిక మీదకు తీసుకు వచ్చి సదస్సు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, సీనియర్ నాయకులు కె.జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు సి.మహేష్, డి.శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు బీసన్న, నల్లన్న, అన్వర్, సోమన్న, నాగరాజు, కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, నగర అధ్యక్ష,కార్యదర్శులు అభి, అశోక్, ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు, పెద్ద ఎత్తున సీపీఐ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి మర్రి రాజశేఖర్ రాజీనామా

చిలకలూరిపేట, మహానాడు:



వైసీపీకి మరో షాక్ తగిలింది. చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బుధవారం రాజీనామా చేశారు.

గత రెండు నెలలుగా రాజీనామా చేస్తారని ప్రచారం జరిగింది. అయితే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడినప్పుడు మర్రి రాజశేఖర్ కు క్యాబినెట్లో బెర్త్ ఖాయమని అప్పటి వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు.

అయినా మొండి చేయి చూపారు. అయినా అదే పార్టీలో కొనసాగారు. అనంతరం ఎమ్మెల్సీగా మర్రి రాజశేఖర్ కు జగన్మోహన్ రెడ్డి అవకాశం ఇచ్చారు. అయితే చిలకలూరిపేట వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పదవి రాజశేఖర్‌కి ఇస్తానని జగన్మోహన్ రెడ్డి చెప్పి ఆ పదవిని విడదల రజిని కేటాయించడంతో అప్పటినుండి తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు.



## గ్రాండ్ వెల్ కం...సునీతా గారికి!

### స్త్రీ- జాతి ఆణిముత్యం

రోదసీలో ధీర వనిత
అంతర్జాతీయ వ్యోమగామి
విలియమ్స్ సునీత గారు
అవనీ తలానికి నేడు రాక
జగదేక ప్రజలు ఆమెకి
పలుకుతున్నారు..సాదర స్వాగతం.
చుక్కల తోటలో చక్కగా తిరిగి
చందమామలోని చిదంబర రహస్యాలు చేజిక్కించుకొని ధరణికి ఆగమనం...
తొమ్మిది నెలల క్రితం సునీత
నాసా కేంద్రం నుంచి ఆకాశంలోకి
పక్షి ఎగిరేను పరిశోధనల కోసం...
నవ నెలలు పాటు...నింగిలో
అల్పాహారాలే..ఆమెకి ఆహారాలు
శూన్యాకాశంలో డేగ కళ్లతో సంచరించి చంద్రమండలం నుంచి భూమండలానికి రాక.
పరదేశంలో మనం పది రోజులు ఉంటే.. మాతృదేశం మీద మమకారం పుడుతుంది.
వేనవేల మైళ్ల దూరంలో ఉన్న రోదసిలోకి వెళ్లి తొమ్మిది మాసాలు మీరు ఉన్నారంటే...ఔరా...మీ ఓర్పుకి, నేర్పు కి జోహార్లు.
మీరు...చాలా గొప్పవారు.
గగనం కన్న విశాలత్వం ఉన్నవారు.
నీలాకాశంలోని... మీ సాహస కృత్యానికి ఏడు వందల కోట్ల మంది ప్రజలు తమ శిరసులు వంచుతూ మీకు సాదర స్వాగతం పలుకుతున్నారు.

- వాసు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 20, మార్చి 2025 ‖




# ఆహార పదార్థాల కల్తీపై కొరడా!

- కీలక పోస్టులను గత ప్రభుత్వం భర్తీ చేయలేదు
- సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత ఉంది
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి, మహానాడు:** ఆహార పదార్థాల్ని కల్తీ చేసే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ చట్టాల మేరకు రాష్ట్రంలో ఆహార కల్తీని నిరోధించటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుధవారం శాసనసభలో ఆహార పదార్థాల కల్తీపై సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

మానవ వినియోగానికి సంబంధించిన వస్తువుల అమ్మకం, నిల్వ, పంపిణీ, దిగుమతుల వంటివాటి నియంత్రణ, పర్యవేక్షణకు సంబంధించి 2006 నాటి ఆహార భద్రత, ప్రమాణాల చట్ట నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆహార భద్రతా కమీషనర్, జిల్లాల్లోని అధికారులు, ఇతర చట్టబద్ధమైన కార్యనిర్వాహక అధికారులు, అడ్జుడికేటింగ్ అధికారి, ఫుడ్ సేఫ్టీ ట్రిబ్యునల్, ప్రత్యేక కోర్ట్ వంటి విభాగాలు ఈ చట్టం అమలును పర్యవేక్షిస్తున్నాయన్నారు.

ఆహార భద్రతకు నియమించిన అధికారులు తినుబండారాలను, తయారీదారులను, హోల్ సేలర్లు, రిటైలర్ల వంటి వారిని క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నారని సభకు మంత్రి వివరించారు. ఆహార నమూనాలను సేకరించి సమీప ప్రయోగశాలల్లో పరిశీలిస్తున్నారని, సివిల్, క్రిమినల్ కేసుల్ని నమోదు చేస్తున్నారన్నారు. 2019–2024 మధ్య కాలంలో మొత్తం 45,509 ఆహార నమూనాలను సేకరించి విశ్లేషించారని, అందులో 2,473 నమూనాలకు సంబంధించి నిబంధ నలను ఉల్లంఘించినట్లు, అలాగే 654 నమూనాలు సురక్షితమైనవి కావని, 1,779 నమూనాల విషయంలో నాణ్యత లేకుడా తప్పుడు బ్రాండింగ్, లేబులింగ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడినట్లు తేలిందని మంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

2006 ఆహార భద్రతా చట్టం సెక్షన్ 59 ప్రకారం సురక్షితం కాని ఆహార పదార్థాలు విక్రయిస్తే పెనాల్టీతో పాటు జైలు శిక్ష విధించేందుకు సంబంధిత జిల్లాల మేజిస్ట్రేట్ కోర్టు సమక్షంలో కేసు నమోదు చేశారని మంత్రి తెలిపారు. చిన్న నేరాలకు లక్ష నుండి 10 లక్షల రూపాయల వరకు జరిమానాలను చట్టం నిర్దేశించిందని, పెద్ద నేరాల విషయంలో కనీస జైలుశిక్ష ఆరు నెలల నుండి ఆరేళ్ల వ్యవధి వరకు ప్రతిపాదించిందని వివరించారు. ఆహారం తినటం వల్ల వ్యక్తి మరణిస్తే జైలు శిక్ష ఏడేళ్ల కంటే తక్కువ ఉండకూడదని చట్టం చెబుతోందని, దీనిని జీవిత ఖైదు వరకు పొడిగించేందుకు అవకాశం కల్పిస్తోందని మంత్రి వెల్లడించారు.

కల్తీ ఆహారాన్ని తినడం వల్ల క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ కృషి చేస్తోందన్నారు.

ఆహార భద్రతను పర్యవేక్షించే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) విభాగంలో 279 పోస్టులు ఖాళీగా ఉండగా, కేవలం ఆరుగురే పనిచేస్తున్నారని, గత ప్రభుత్వం పోస్టుల్ని భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. తాము అధికారంలో కొచ్చాక భర్తీకి చర్యలు చేపట్టామని, ఎఫ్ ఎస్ ఎస్ ఎ నిబంధనల ప్రకారం ఈ పోస్టుల్ని ఏపీపీఎస్సీ ద్వారానే భర్తీ చేయాలని, వైద్య ఆరోగ్య శాఖలో పోస్టుల్ని భర్తీ చేసే ఏపీ మెడికల్



సర్వీసెస్ బోర్డు ద్వారా చేపట్టేందుకు వెసులుబాటు కల్పించాలని ఆర్థిక శాఖను కోరామన్నారు.

### సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత ఉంది

రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల కొరతపై సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానమిస్తూ... సూపర్ స్పెషాలిటీ విభాగాలలో వైద్య నిపుణుల కొరత ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో సూపర్ స్పెషాలిటీ విభాగాలలో మొత్తం 369 అసిస్టెంట్ ప్రొఫెసర్లు అవసరం వుండగా ప్రస్తుతం 153 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారన్నారు. ఇంకా 216 ఖాళీలు అనగా 59 శాతం మేర ఖాళీలున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక 43 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించామన్నారు.

ఖాళీలను వేగంగా భర్తీ చేసేందుకు వీలుగా ఈనెల 26న వాకిన్ ఇంటర్వ్యూ ను చేపడుతున్నామని మంత్రి చెప్పారు. ఇప్పుడు క్రమంగా పరిస్థితి మారుతోందని, వైద్యసేవలను క్రమంగా మెరుగుపర్చేందుకు పటిష్ఠమైన చర్యల్ని తీసుకుంటున్నామన్నారు. వాస్తవాలిలా ఉంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం నాలుగు శాతమే స్పెషలిస్టుల డాక్టర్ల కొరత ఉందని అసత్యాలు చెప్పారని మంత్రి ఎత్తి చూపారు. అదే విధంగా కర్నూలు క్యాన్సర్ కేర్ సెంటర్ నిర్మాణానికి సంబంధించి మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి ఈ నెల చివరి నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నియోజకవర్గానికొక 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.

### ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు ఎయిమ్స్‌లో వైద్యం

ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రిలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు రిఫరల్ వైద్య సౌకర్యాలను కల్పించే అంశాన్ని పరిశీలించాలని మంత్రికి సూచించారు. దీనిపై స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ తాను ఇటీవల ఆస్పత్రి ఈడీతో మాట్లాడానని, త్వరలోనే తగు ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

# ‘బొత్స’ గారు మీ పాలనలో ఏప స్కూళ్లో ఎంతమంది చదివారు?

- విద్యార్థుల డేటా ఎందుకు లేదు... సమాధానం చెప్పండి
- 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం కావడంపై చర్చకు సిద్ధం
- హౌస్ అజెండా బీఏసీ నిర్ణయిస్తుంది, వైసీపీ కాదు..
- మండలిలో బొత్స వ్యాఖ్యలకు మంత్రి లోకేష్ కౌంటర్



**అమరావతి, మహానాడు:** వైసీపీ హయాంలో వైసీపీ హయాంలో ఎంతమంది విద్యార్థులు ఏ స్కూల్ లో చదువుతున్నారో డేటా లేదని, విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన బొత్స.. డేటా ఎందుకు లేదో సమాధానం చెప్పాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్ లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గారనే అంశంపై మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. విద్యారంగంపై సభలో చర్చ జరిగినప్పుడు వైసీపీ సభ్యులు పారిపోయారు. ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు.

హౌస్ అజెండా బీఏసీ నిర్ణయిస్తుంది. విద్యలో సంస్కరణలపై చర్చ జరగాలని వైసీపీనే కోరింది. మేం సన్నద్ధమై సభకు వచ్చాం. హౌస్ చైర్మన్ ఆదేశాల ప్రకారం నడుస్తుంది. ప్రతిపక్ష పార్టీ చెప్పినట్టు నడవదు. తమకు కావాల్సినప్పుడు చర్చ పెట్టాలని, ఈ రోజు మూడ్ బాగాలేదు, మేం బయటకు వెళ్లాలని, వేరే పనులు ఉన్నాయని, పార్టీ మీటింగ్ లు ఉన్నాయని వాయిదా వేయాలనుకుంటే అందుకు ప్రభుత్వం, ఛైర్మన్ సిద్ధంగా లేరని మండిపడ్డారు. బొత్స సీనియర్ నాయకులని, మంత్రిగా పనిచేశారని, ఆలోచించి మాట్లాడాలని అన్నారు. విద్యారంగంపై సభలో విపులంగా చర్చించాం. నోట్ కూడా ఇచ్చాం. అది చదవాలని వైసీపీ సభ్యులకు సూచించారు.

### 12 లక్షల మంది పాఠశాలలకు దూరం కావడంపై చర్చకు సిద్ధం

ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్ విద్యలో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గారనే వ్యాఖ్యలకు నేను కట్టుబడి ఉన్నా. బొత్స మంత్రిగా ఉన్నప్పుడు పాఠశాల విద్యలో ఎంతమంది విద్యార్థులు చదివారో లెక్కలు చెప్పాలని సవాల్ చేశారు. దీనిపై చర్చకు సిద్ధం. ఎక్కడ తగ్గారు, ఏ పాఠశాలలో తగ్గారు, ఎక్కడికి వెళ్లారు, ఏ ప్రైవేటు పాఠశాలలో సంఖ్య పెరిగిందో మేం చెబుతాం. వైసీపీ హయాంలో డ్రాప్ బాక్స్ విధానం తీసుకువచ్చారు. గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో పెంచేందుకు విద్యార్థులను డ్రాప్ బాక్స్ లో పెట్టారు.

17 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సున్న విద్యార్థులు లక్ష మంది పాఠశాల విద్యలో ఉన్నారు. ఆ వివరాలన్నీ ఇవ్వగలం. టోఫెల్ గురించి మాట్లాడుతున్నారు. నేషనల్ అచీవ్ మెంట్ సర్వే చూస్తే.. 2017లో ఇంగ్లీష్ లో భారతదేశంలో నాలుగో స్థానంలో ఉన్నాం. వైసీపీ హయాంలో 14 స్థానానికి ఎందుకు పడిపోయామో సమాధానం చెప్పాలి. పదో తరగతి సోషల్ సైన్స్ లో ఆరో స్థానం నుంచి 24వ స్థానానికి ఎలా పడిపోయామో చెప్పాలి. సైన్స్ విషయానికి వస్తే మొదటిస్థానం నుంచి 15వ స్థానానికి పడిపోయాం. గణితంలో మొదటిస్థానం నుంచి 12వ స్థానానికి ఎలా పడిపోయామో చెప్పాలి.

### ఏ పాఠశాలలో ఐబీ సిలబస్ అమలుచేశారో సమాధానం ఇవ్వండి

ఐబీ విషయానికి వస్తే కేవలం ఒక కన్సల్టింగ్ రిపోర్ట్ కోసం రూ.4.86 కోట్లు ఖర్చు పెట్టారు. ఐబీ కరిక్యులమ్ అమలు చేశామని ఎలా చెబుతారు? ఏ పాఠశాలలో అమలు చేశారు ఐబీ? సమాధానం చెప్పాలి. సీబీఎస్ఈ విషయంలో విద్యార్థులను సన్నద్ధం చేయలేదు. మాక్ టెస్ట్ నిర్వహిస్తే కనీసం ఒక సబ్జెక్ట్ లో 90 శాతం మంది ఫెయిల్ అయ్యారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వకుండా, పిల్లలను సన్నద్ధం చేయకుండా సీబీఎస్ఈ తీసుకువచ్చారు.

ఇప్పుడు పరీక్షలకు అనుమతిస్తే.. వారు ఫెయిల్ అయితే సోషల్ ఇష్యూస్ వస్తాయి. చిన్న వయసులోనే పెళ్లిచేస్తారు. సీబీఎస్ఈ విధానాన్ని మేం ఉపసంహరించలేదు, వాయిదా వేశాం. టోఫెల్ కు రూ.60 కోట్లు ఖర్చుపెట్టారు. ఎందుకు ఇంగ్లీష్ పడిపోయిందో సమాధానం చెప్పాలి. ఆ రోజు నేను సుదీర్ఘంగా చర్చించాం. అప్పుడు చర్చలో పాల్గొనకుండా ఈ రోజు వచ్చి మాట్లాడటం సరికాదు. హౌస్ రూల్స్ బొత్సకి తెలుసు. ఏ అంశంపైనైనా చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం.

### వైసీపీ హయాంలో డేటా లేదు

కనీసం ఎంతమంది పిల్లలు, ఏ స్కూల్‌లో చదువుతున్నారో డేటా లేకుండా వైసీపీ చేసింది. రెండేళ్లు మంత్రిగా పనిచేసిన బొత్స.. డేటా ఎందుకు లేదో సమాధానం చెప్పాలి. ఏ టీచర్ ఏ స్కూల్ లో పాఠాలు చెబుతున్నారో డేటా లేదు. సమాధానం చెప్పాలి. ఏ డేటా లేక బేసిక్ డ్యాష్ బోర్డ్ తయారు చేయలేకపోతున్నాం. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిప్పుడు ఆరు నెలల్లో డ్యాష్ బోర్డు రూపొందించాం. గ్రిప్ వచ్చింది. విద్యారంగంలో ఇప్పుడిప్పుడే డ్యాష్ బోర్డ్ తయారవుతోంది.

### వైసీపీ మాదిరిగా విద్యార్థులను రాజకీయ కార్యక్రమాలకు పంపడం లేదు

నూటికి నూరు శాతం ఉపాధ్యాయులు పాఠాలే చెప్పాలనే విధానానికి కట్టుబడి ఉన్నాం. యాప్‌ల భారం తగ్గిస్తున్నాం. సింగిల్ యాప్ తీసుకు వస్తున్నాం. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పిల్లలను రాజకీయ కార్యక్రమాలకు పంపడం లేదు. గత వైసీపీ పాలనలో మాదిరిగా సీఎం కార్యక్రమానికి పిల్లలను తీసుకెళ్లి దారిపొడవునా నిల్చోబెట్టడం లేదు.

పిల్లలు స్కూల్‌లో ఉండాలి. వారు ప్రయోజకులుగా మారాలనేదే మా లక్ష్యం. మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. ఉపాధ్యాయ సంఘాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. పాజిటివ్ వాతావరణం తీసుకువస్తున్నాం. ఉపాధ్యాయులు సహకరిస్తున్నారు కాబట్టే విద్యారంగంలో సంస్కరణలు తీసుకురాగలుగుతున్నాం.

### పాఠశాలల్లో ప్రమాణాల పెంపును ఛాలెంజ్ గా తీసుకున్నాం

సింగిల్ టీచర్స్ స్కూల్స్ విషయానికి వస్తే 12,512 పాఠశాలల్లో సింగిల్ టీచర్ ఉన్నారు. ఇది వాస్తవం. 30 శాతం పాఠశాలల్లో సింగిల్ టీచర్ ఉన్నారు. అందుకే మోడల్ ప్రైమరీ స్కూళ్ల కింద కనీసం 7,8 వేల ప్రైమరీ స్కూల్స్ వస్తే ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడిని అందించే అవకాశం ఏర్పడుతుంది. అందరం కలిసికట్టుగా చేస్తున్నాం. దీనివల్ల లెర్నింగ్ అవుట్ కమ్స్ మెరుగుపడతాయని మేం బలంగా నమ్ముతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో సీటుకు రికమెండ్ చేయాలని ఎప్పుడైతే ప్రజాప్రతినిధులను తల్లిదండ్రులు అడుగుతారో అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెరిగాయనే నమ్మకం ఏర్పడుతుంది. దీనిని ఛాలెంజ్ గా తీసుకున్నామని, ఇందుకు రెండేళ్ల సమయం ఇవ్వాలని, కచ్చితంగా చేసి చూపిస్తామని మంత్రి చెప్పారు.

అంతముందు బొత్స వ్యాఖ్యలపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ.. సభలో ఎప్పుడు ఏ చర్చ జరగాలనేది ఛైర్మన్ నిర్ణయిస్తారని, విద్యారంగంపై జరిగిన చర్చలో పాల్గొనకుండా ప్రశ్నోత్తరాల సమయంలో విద్యారంగంపై చర్చకు పట్టుబట్టడం, తాము చెప్పిందే జరగాలనే ఆలోచన సరికాదని, ఛైర్మన్ నిర్ణయాన్ని తప్పుబట్టేవిధంగా వ్యవహరించిన బొత్స క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రూ.400 కోట్ల పన్నులు చెల్లించాం

- అయోధ్య ట్రస్టు



**అయోధ్య:** గత ఐదేళ్లలో ప్రభుత్వానికి పన్నుల రూపేణా దాదాపు రూ.400 కోట్లు చెల్లించినట్లు అయోధ్య శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెల్లడించింది. ఇందులో రూ.270 కోట్లు జీఎస్టీ కాగా, మిగతా రూ.130 కోట్లు ఇతర పన్నులు ఉన్నాయని ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారు. ఇటీవల మహా కుంభమేళా సమయంలో 1.26 కోట్ల మంది అయోధ్యను సందర్శించినట్టు తెలిపారు.

# తానా సభలకు మంత్రి సవితకు ఆహ్వానం



**అమరావతి, మహానాడు:** అమెరికాలోని మెచిగన్‌లో తానా ఆధ్వర్యంలో జరిగే తెలుగు మహా సభలకు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవితను ఆహ్వానించారు. తానా సంస్థ ప్రతినిధులు బుధవారం అమరావతిలోని అసెంబ్లీలో మంత్రి సవితను కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఏడాది జులై మూడో తేదీ నుంచి అయిదు తేదీ వరకు మూడ్రోజుల పాటు పాటు తానా తెలుగు మహాసభలు జరగనున్నాయి.


రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, చిరంజీవి సహా ఎందరో ప్రముఖులు హాజరుకానున్నట్లు మంత్రి సవితకు తానా ప్రతినిధులు తెలిపారు. మూడ్రోజుల పాటు జరిగే తానా తెలుగు మహా సభలకు హాజరుకావాలని వారు మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. తానా మహాసభలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

# మీ పార్టీలో బీసీలకే రక్షణ లేదు.. ఇంకా చట్టం ఎప్పుడు తెస్తారు?

- టీడీపీ కార్యకర్త రామకృష్ణ కుటుంబానికి ఆర్సీవై పరామర్శ
- బీసీలకు రక్షణ లేదు.. పెద్దిరెడ్డితో టీడీపీ డీల్!
- బాబు హామీలకు దిక్కు లేదు.. ప్రజలంటే లెక్క లేదు..
- కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు.. రామకృష్ణ కుటుంబానికి అండ!
- రామచంద్ర యాదవ్

**పుంగనూరు, మహానాడు:** తెలుగుదేశం పార్టీలో బీసీ కార్యకర్తల ప్రాణాలకే రక్షణ లేదు.. ఇంకా వీళు బీసీ రక్షణ చట్టం తెస్తాం అనడంపై ఎవ్వరికి నమ్మకాలు లేవని బీసీవై జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో బీసీల మీద దాడులు ఆగడం లేదు.. సొంత పార్టీ కార్యకర్తను కూడా కూటమి ప్రభుత్వం కాపాడుకోలేకపోయింది. అందుకే చంద్రబాబు మాటకు మరోసారి విలువలేదని అర్థమైంది.. ఇప్పటికే ఆయనకు ఇచ్చిన హామీలకు దిక్కులేదంటూ రామచంద్ర యాదవ్ మండిపడ్డారు. బుధవారం పుంగనూరులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుల చేతిలో హత్యకు గురైన టీడీపీ బీసీ నాయకుడు రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన రామచంద్ర యాదవ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో పాటు, చంద్రబాబు – పెద్దిరెడ్డి చీకటి ఒప్పందం ఉందంటూ విమర్శించారు. రామకృష్ణ ఆత్మకు శాంతి కలగాలని.. వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని.. ఆయన హత్య తర్వాత ఆయన కుటుంబం ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన అరాచకాలు అన్ని ఒక ఎత్తు అయితే... పుంగనూరు నియోజకవర్గంలో జరిగిన రౌడీ రాజకీయాలు, దౌర్జన్యాలు మరో ఎత్తు అని.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో ఇప్పటికీ పెద్దిరెడ్డి కుటుంబం చేతుల్లో అధికారం ఉందని చెప్పటానికి ప్రత్యక్ష ఉదాహరణ రామకృష్ణ హత్య అని రామచంద్ర యాదవ్ ఆరోపించారు.

రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో హత్య రాజకీయాలు జరుగుతాయని ఈ సంఘటన ద్వారా పెద్దిరెడ్డి అందరికీ సవాల్ విసిరారన్నారు. ఈ హత్యలో వ్యక్తిగత కోణం లేదు.. కేవలం ప్రజలను, ప్రత్యర్థులను భయపెట్టేందుకే పెద్దిరెడ్డి ఈ పని చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పెద్దిరెడ్డి



అక్రమాలపై ఎన్నో ఆరోపణలు చేసిన చంద్రబాబు ఈ రోజు ఆయనపై సాక్ష్యాలు ఉన్నా కూడా ఎందుకు చర్యలు ? తీసుకోవడం లేదని... చంద్రబాబుకు, పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న చీకటి ఒప్పందం వల్లే ఇదంతా జరుగుతుందని రామచంద్ర యాదవ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

ఎంపీ మిథున్‌రెడ్డిపై లిక్కర్ అవినీతితో పాటు అన్ని సాక్ష్యాలు ఉన్నా ఎలాంటి చర్యలు లేవన్నారు. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం కార్యకర్తలు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారని.. చంద్రబాబు అధికారంలో ఉన్నా చోద్యం చూస్తున్నారే తప్ప పెద్దిరెడ్డిని ఏం చేయలేకపోతున్నారన్నారు. ఈ సంఘటన తప్పుదోవ పట్టించేందుకు కొందరు పోలీసులపై చర్యలు తీసుకుని మమ అనిపించేశారని... ఈ హత్యకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబే తీసుకోవాలని రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. వెంటనే చంద్రబాబు పెద్దిరెడ్డి కుటుంబం, ఆయన బినామీల మీద చర్యలు తీసుకుని.. నిందితుల ఆస్తులు స్వాధీనం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మిత్రపక్షాల మధ్య మిత్రత్వానికి విఘాతం!

పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడుతూ మనం నిలబడ్డాం, పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల తెలుగుదేశం పార్టీని నిలబెట్టాం అని పవన్ మాట్లాడటం చూసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు బాధపడ్డారు. పొత్తులో భాగంగా కూటమిగా ఏర్పడి కలిసి పోటీ చేసిన ప్రక్రియలో మూడు పార్టీలు ప్రయోజనం పొందాయి. పదవి వరించగానే వాస్తవాలను అంచనా వేయకుండా తామే గొప్పవారమని, 40 ఏళ్ల చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీని తామే నిలబెట్టామని చెప్పడం ఎబ్బెట్టుగా వుంది వినేవారికి. అది టీడీపీ కార్యకర్తలు,అభిమానులు భరించలేనిది. అధికారమదంతో కన్నుమిన్ను గానకుండా నిరంకుశంగా ప్రజలంటే లెక్కలేని తనంగా వ్యవహరించిన పాలకులను ఓటు విలువ తెలిసిన ప్రజలు మూడో కన్ను తెరిచి నిరంకుశ రాజ్యాన్ని కుప్పకూల్చారు.



రాష్ట్రాన్ని సొంత జాగీరు గా మార్చుకున్న పాపిష్టి పాలకుడుని ప్రజలు సాగనంపారు. రాష్ట్రాన్ని అవినీతి ఘనిగా మార్చి పంచ భూతాలను మింగిన వైకాపాసురులు పై ప్రజానీకం కసితీరా వేటేసింది. రాకాసి రాబందులను, పిండారీలను మించిన దోపిడీ దారులను తరిమి కొట్టింది ప్రజానీకం. ఇందులో ఒకరి గొప్పతనం ఏముంది? కావునా చరిత్రలో నియంతలై జనాగ్రహానికి గురైన వారున్నారు. ఆధునిక ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజాకంటకులుగా పాలన సాగించి తమకు ఎదురు లేదని విర్రవీగిన వారిని ప్రజలు అదను చూసి శిక్షించారు. రాష్ట్రానికి దాపురించిన పీడను విరగడి చేసిన విజయమది. కావునా యుక్తాయుక్త విచక్షణ జ్ఞానంతో ఆలోచించి మాట్లాడటం కూటమి ఐక్యతకు శ్రేయోదాయకం. కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అధికారంలో వుండాలని ప్రజలు కోరుకొంటున్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాచుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడటం తెలిసిందే. కావునా అభివృద్ధికి జోడీగా తమ ముందు నిలిచిన కూటమిని రాష్ట్ర ప్రజానీకం నిండుగా ఆశీర్వదించింది.

43 ఏళ్ల నాడు నందమూరి తారకరామారావు గారు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ ఎన్నో కుట్రలను, సంక్షోభాలను తట్టుకొని 23 సంవత్సరాలు అధికారంలో వుండి తెలుగుప్రజలకు దశ, దిశ కల్పించి, దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ 2019 ఎన్నికల్లో 40 శాతం ఓట్లు సాధించిన పార్టీని నేను నిలబెట్టానని పిఠాపురం సభలో పవన్ మాట్లాడటం చూసి తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు ఇబ్బంది పడ్డారు. తాను లేకపోతే తెలుగుదేశం లేదన్నట్లుగా, తన దయతో తెలుగుదేశం బతుకుతున్నట్లు టముకేసుకొన్నారు. పొత్తు లో భాగంగా 21 సీట్లు తీసుకొన్న జనసేన పార్టీకి పోటీ చెయ్యడానికి అభ్యర్థులు లేని పరిస్థితిని ఒకసారి గుర్తు చేసుకోవాలి.

2019 ఎన్నికల్లో ఆరు శాతం ఓట్లు వచ్చిన వారు 2024 ఎన్నికల్లో తెలుగుదేశాన్ని నిలబెట్టామని మాట్లాడటం వినడానికి వికారంగా వుంది. పవన్ కి వేల సంఖ్యలో అభిమానులు ఉండవచ్చు అభిమానుల వీలలు, కేరింతలు చూసుకొని బలుపుగా భావిస్తారు. అభిమానుల కేరింతలు చూసి తనది ప్రభంజనం అనుకోని తబ్బిబ్బు అవుతుంటారు పవన్. బండి కింద నడుస్తున్న కుక్క బండి అంతా నేనే మోస్తున్నాను అనుకొంటుందట ఆ సామెతగానే తెలుదేశాన్ని తానే గెలిపించినట్లుగా వారి మాటలున్నాయి. మరి అంత ప్రజాబలం ఉంటే 2019 ఎన్నికల్లో 134 స్థానాల్లో పోటీ చేసి,120 చోట్ల ఎందుకు డిపాజిట్లు కోల్పోయింది జనసేన పార్టీ. రెండు చోట్ల పోటీ చేసిన పార్టీ అధినేత రెండు చోట్ల ఎందుకు ఓడిపోయారు? అంత ప్రజాబలం ఉంటే 100 శాతం స్ట్రైక్ రేట్ తో అప్పుడు ఎందుకు గెలవలేదు? అనుకోని అదృష్టం వరించి అంతులేని అధికారం దక్కడంతో దాన్ని ఆసరాగా చేసుకొని వికృత మాటలతో విర్రవీగుతూ ఎదుటి వారి సామర్థ్యాన్ని అంచనా వెయ్యలేరు కొందరు.

జనసేన ఆవిర్భావ సభలోనే ఎమ్మెల్సీగా నియమితులైన నాగబాబు మాట్లాడుతూ ఎవరైనా సరే పవన్ విజయానికి మేమే దోహదపడ్డామని అనుకుంటే అది వారి ఖర్మ ఇంకేం చేయలేం అన్నారు. అక్కడ అనవసరమైన అవాంఛనీయ తెలివి తక్కువ మాటలతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేసి తనను తాను నిరూపించుకునే పరిస్థితి కి పవన్ కల్యాణ్‌ను నెట్టారు నాగబాబు. ఇలాంటి పనికిరాని, పనికిమాలిన మాటలు మాట్లాడి మిత్రపక్షాల మధ్య మిత్రత్వానికి విఘాతం కలిగించే ప్రయత్నం చేశారు ఆయన. పవన్ గురించి గొప్పలు చెప్పుకోవడానికి ఆ బహిరంగ సభలో ఆ మాటలు అవసరమా? జనసేన నాయకులు విజ్ఞతతో కొందరు, పోలవరం, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు ఇతర విషయాల గురించి మాట్లాడారు.

రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించి ప్రజలకు వివరించాల్సిన సభలో గెలుపోటముల అంశం పై మాట్లాడి నాగబాబు ఇతరులను అవమానించడం బాధ్యాతా రాహిత్యం. ఇకనైనా మిత్రులు మధ్య మిత్రత్వానికి విఘాతం కలగకుండా చూడాలి. కూటమి ప్రభుత్వం ఏకతాటిపై నడుస్తూ ఆనందాంధ్రాను ఆవిష్కరించాలని ప్రజలు అభిలషిస్తున్నారు. కూటమి ఆశయం మానవ వికాసం కావాలి తప్ప విధ్వంసం కారాదు. ఆంధ్రప్రదేశ్ కు దుఃఖదాయిని గా దాపురించిన జగన్ అయిదేళ్ల దుష్పరిపాలనకు గోరీ కట్టాలన్న రాష్ట్ర ప్రజల సంకల్పానికి అనుగుణంగానే కొత్త పొత్తు పొడిచింది. ఆంధ్రప్రదేశ్ సముజ్వల వికాసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యాలుగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయి. సమర్థత, అనుభవాల కలబోత, అభివృద్ధి జోడీ రాష్ట్ర పునర్నిర్మాణానికి దోహదపడాలి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అగమ్య గోచరంగా మారిన అత్యంత కీలక తరుణంలో అభివృద్ధి జోడీగా జనం ముందుకు వచ్చిన మూడు పార్టీల కూటమికి ప్రజలు అండగా నిలిచారు.


- నీరుకొండ ప్రసాద్, హైదరాబాద్

9849625610.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

08

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, మార్చి 2025 ||

## ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి

● జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం

**అమరావతి, మహానాడు:** ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించి జిల్లా ఇంచార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన మంత్రి, శాసన సభ్యులు పాల్గొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు.

ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి సమన్వయమే కీలకం అని, అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ, అలాగే రానున్న వేసవిలో నీటి ఎద్దుటిని నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గాలలో



దేవాలయాల అభివృద్ధికి కి సంబంధించి సమావేశంలో జిల్లాకు చెందిన శాసన సభ్యులు తమ నియోజకవర్గాల్లోని దేవాలయాల అభివృద్ధికి నిధుల విడుదల చేయాలని మంత్రిని కోరారు. రానున్న రోజుల్లో నియోజక వర్గాల వారీగా సమావేశం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు..

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందండి

● రైతన్నలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన

**అమరావతి, మహానాడు:** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు సూచించారు. బుధవారం నెల్లూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన అసెంబ్లీ లోని మంత్రి ఛాంబర్‌లో సమావేశం జరిగింది. ఈ



సమావేశంలో నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. నెల్లూరు జిల్లాలో గత రెండేళ్ళుగా ధాన్యం కొనుగోలు విషయంలో గత ప్రభుత్వం శ్రద్ధ చూపలేదని దీంతో రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోతున్న విషయం ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి తక్కువ రేటు కు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్ద అన్నారు. ఇప్పటికే జిల్లాలో 46% వరి కోతలు పూర్తయ్యాయన్నారు. పండించిన ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి 24 గంటల లోనే డబ్బు పొంద వచ్చు న్నారు. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని భరోసానిచ్చారు.

ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మహమ్మద్ ఫరూక్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన రెడ్డి, కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఏ కాకర్ల సురేష్ లతో పాటు నెల్లూరు కలెక్టర్ ఆనంద్, సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.

## దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నాగవేణి నియామకం

● డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

**దర్శి, మహానాడు:** దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దారం సుబ్బారావు సతీమణి నాగవేణిని నియమిస్తున్నట్టు టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రకటించారు. బుధవారం సాయంత్రం దర్శిలోని డాక్టర్ లక్ష్మి నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీల అధ్యక్షులు, ముఖ్య నేతలతో జరిగిన పార్టీ



సమావేశంలో ఆమె మాట్లాడారు. దారం నాగవేణిని ఏకగ్రీవంగా మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు సహకారంతో నియమించినట్టు తెలిపారు. ఈ ఎంపికను నాయకులందరూ ఆమోదించారు. దారం సుబ్బారావు నాగవేణి దంపతులు గొట్టిపాటి లక్ష్మి నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కడియాల రమేష్‌కి, నారపుశెట్టి పిచ్చయ్య, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వర రావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, యాదగిరి వాసు, సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రామయ్య, కాట్రాజు నాగరాజు, మాజీ జెడ్‌పీటీసీ నాగరాజు, చెంచయ్య, రమణారెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొ న్నారు. ఇదిలావుండగా, దర్శి పట్టణంలో అల్లాబక్షు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు.

## ఫ్రీహోల్డ్ భూముల్లో అక్రమాలు

● మంత్రి వర్గ ఉప సంఘం భేటీ లో చర్చ

**అమరావతి, మహానాడు:** అమరావతిలోని సచివాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన బుధవారం మంత్రి వర్గ ఉప సంఘం భేటీ అయింది. భూ పరిపాలన సంస్కరణల నిమిత్తం మంత్రులు పయ్యావుల కేశవ్, నారాయణ, టిజి భరత్, ఆనం రామనారాయణ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ప్రధానంగా ఐదు అంశాలైన ఫ్రీహోల్డ్, 22ఎ భూములు, అందరికీ ఇళ్లు, నాలా, అసైన్మెంట్ కమిటీల ఏర్పాటుపై లోతుగా చర్చించాం.. వెనువెంటనే అసైన్ మెంట్ కమిటీలను జిల్లాల వారీగా ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మిగిలిన అంశాలపై ఏప్రిల్ 16వ తేదీన రెండోసారి జరిగే భేటిలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

ఫ్రీహోల్డ్ చేసిన భూముల్లో ఐదు లక్షల ఎకరాల మేరకు అక్రమాలు చోటు చేసుకున్నట్లు గుర్తించాం. వీటిని ఏం చేయాలనే దానిపై లోతుగా



చర్చించాం. మరో సమావేశం నాటికి నిర్ణయం తీసుకుంటాం. అందరికీ ఇళ్ల పథకం కింద గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న అవకతవకలపై నిగ్గు తేలుస్తాం. ప్రస్తుతం పేదలకు ఇళ్ల పట్టాలు, అక్రమంగా కట్టుకున్న ఇళ్లకు క్రమబద్ధీకరణపై ఒక విధానాన్ని రూపొందించాలని నిర్ణయించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్‌లో భాగంగా నాలా అనుమతుల్లో వేగాన్ని పెంచేలా చట్టంలో మార్పులపై చర్చించాం. ప్రతి పేదవాడికి న్యాయం చేయడంతో పాటు పారిశ్రామిక వేత్తలకు అనువైన వాతవరణ కల్పించేలా భూ పరిపాలనలో సంస్కరణలను ప్రతిపాదిస్తామని తెలిపారు.

# చంద్రబాబు నాయకత్వంలో ఏపీ మారిటైమ్ రంగం అభివృద్ధికి చర్యలు

● రూ.17 వేల కోట్లతో రామయపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్ వే, మూలపేట వద్ద 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను అభివృద్ధి

● మారిటైమ్ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్మికుల అవసరం అత్యంత కీలకం

● రామయపట్నం పోర్టులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

● ఢిల్లీలో 4వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**అమరావతి, మహానాడు:**

కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ - 2047కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో.. "స్వర్ణ ఆంధ్ర ఏ 2047 ద్వారా 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు పెంచడంతో పాటు, భారత్ మారిటైమ్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో బుధవారం కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అధ్యక్షతన జరిగిన 4 వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ సమావేశంలో కేంద్ర రోడ్లు, రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర సహాయ శాఖ మంత్రి శంతను ఠాకూర్, తీర ప్రాంతాల రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పాల్గొన్నారు.

సుదీర్ఘ తీర ప్రాంతం గల భారత్ లో మారిటైమ్ రంగ అభివృద్ధి, పోర్టుల అనుసంధానం, ఆధునికీకరణ, బ్లూ ఎకానమీకి ప్రోత్సాహం వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో సాగర్ మాల అపెక్స్ కమిటీ చర్చించారు. నాలుగో జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ సమావేశానికి హాజరైన జనార్ధన్ రెడ్డికి కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ కార్యదర్శి టీ. కె. రామచంద్రన్ స్వాగతం పలకారు.

ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ సాగర్ మాల అపెక్స్ కమిటీ సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ వేదికను ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ కు ధన్యవాదాలు మంత్రి తెలిపారు. భారత మారిటైం రంగ పురోగతి కోసం తీర ప్రాంత రాష్ట్రాలను ఏకం చేయడంలో ఆయన చూపిన చొరవకు అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బలమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, మారిటైమ్ రంగంలో చూపిన వృద్ధి కారణంగా భారత్ గ్లోబల్ మారిటైమ్ పవర్ హౌస్ గా రూపాంతరం చెందిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ - 2047 కు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో.. "స్వర్ణ ఆంధ్ర




ఏ 2047 ఆవిష్కరణ ద్వారా 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గా మారడంతో పాటు, భారత్ మారిటైమ్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. అదే సమయంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో ఏపీ మారిటైమ్ రంగం అభివృద్ధికి అనేక కీలకమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఏపీలోని రామయపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్ వే, మూలపేట వద్ద 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను రూ. 17 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. దీంతో పాటు రూ. 3,520 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

మారిటైమ్ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్మికుల అవసరం అత్యంత కీలకమని తెలిపారు.. రామయపట్నం పోర్టులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి పోర్టుల, షిప్పింగ్ అండ్ వాటర్‌వే మంత్రిత్వ శాఖ నుండి సాంకేతిక అనుమతిని పొందినట్టు తెలిపారు. ఆపరేషనల్ పోర్టులకు అనుసంధానంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించామని, దీనికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరుతున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర మారిటైమ్ జల మార్గాల మాస్టర్ ప్లాన్ తయారు చేస్తోందని, ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ మారిటైమ్ బోర్డు అనేక ప్రాజెక్టులను గుర్తించి సాగర్ మాల ప్రోగ్రామ్ 5 ప్రధాన పిల్లర్ల ను అమలు చేయడానికి నిర్ణయించిందన్నారు. సాగర్ మాల ప్రణాళిక కింద ఆర్థిక సాయం కోసం ఈ ప్రాజెక్టులకు సంబంధించిన వినతులను పరిశీలించి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నామన్నారు.

### కేంద్ర మంత్రికి వినతిపత్రం

నాలుగో జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చిన గంజాం మండలంలోని మోటుపల్లి - పెద గంజాం గ్రామాల మధ్య తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు మరియు నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కోరుతూ కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కు ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వినతిపత్రం అందించారు. గ్రీన్ ఫీల్డ్ పోర్టు అండ్ నౌకా తయారీ కేంద్రం స్థాపనతో ఈ ప్రాంత అభివృద్ధితో పాటు, స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీసుకువచ్చారు.

### గోవా సీఎంతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భేటీ

నాలుగో జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ సమావేశానికి ముందు పలువురు జాతీయ స్థాయి నేతలను మంత్రి కలిశారు. ముఖ్యంగా గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కర్నాటక పోర్టుల శాఖ మంత్రి ఎం ఎస్ వైద్యతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, గోవా, కర్ణాటక రాష్ట్రాల్లో పోర్టుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై వారితో చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు కార్యదర్శి యువరాజ్, ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మారిటైం బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్యలు హాజరయ్యారు.

## ఐక్యరాజ్యసమితిలో హిందీ అధికార భాష ఉండాలన్నది వాజ్‌పేయి కల

● విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

**న్యూయార్క్:** ఐక్యరాజ్యసమితిలో హిందీ భాష వినియో గాన్ని ప్రోత్సహించే ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత భారతీయ రాయబారి కార్యా లయ ప్రధాన అధికారి పర్వతనేని హరీష్‌తో న్యూయార్క్ లోని ఆయన కార్యాలయంలో సమావేశయ్యారు. హిందీ వినియోగానికి సంబంధించిన అనేక అంశాలను వీరిరు వురు చర్చించారు. ఐక్యరాజ్యసమితి నుంచి హిందీలో వార్తలను ప్రసారం చేయడంతో పాటు హిందీ భాషను మరింత మందికి చేరువ చేసే ప్రాజెక్టును మరో అయిదేళ్ళపాటు పొడిగించేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భారత్ ప్రతి ఏడాది ?13 కోట్లు అందజేస్తుందని, ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా కొనసాగుతోన్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఒక ప్రత్యేక యాప్ ద్వారా మరింత బలోపేతం చేయాలని యోచన జరుగుతోందని తెలిపారు.

ఆచార్య యార్లగడ్డ మాట్లాడుతూ, విదేశాంగమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన తొలి నేత అని, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు కూడా హిందీలో ప్రసంగించారని గుర్తు



చేశారు. అలాగే, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సమయంలో వివిధ దేశాధినేతలతో హిందీలోనే చర్చలు జరుపుతున్నారని తెలిపారు.

ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలో అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్ భాషలు అధికార భాషలుగా ఉన్నాయని, హిందీని కూడా అధికార భాషగా గుర్తింపు పొందేలా చేయడం అటల్ బిహారీ వాజ్‌పేయి కలగా ఉందని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు.

## 'ప్రైవేటు' విశ్వవిద్యాలయాలకు ప్రోత్సాహం

● శాసనసభలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్

● ఏపీలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ రెండో సవరణ బిల్లు-2025ను మంత్రి నారా లోకేష్ శాసనసభలో ప్రవేశపెట్టారు. సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సెంచూరియన్ యూనివర్సిటీ తీసుకువచ్చాం. సాంకేతిక అంశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాల యాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రీన్ ఫీల్డ్ గురించి ఇప్పటికే చర్చించాం. బ్రౌన్ ఫీల్డ్ కింద ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తించాలని కోరుకున్న ప్పుడు..కేంద్ర, రాష్ట్ర నిబంధనల ప్రకారం వీవీఐటీ ప్రైవేటు యూనివర్సిటీ గా గుర్తించాలని కోరాం. వారికి 50 ఎకరాల భూమి ఉంది. 4,75,278 చ.అడుగుల బిల్టప్ ఏరియా ఉంది. సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేటర్ సెంటర్స్ ఉన్నాయి. 11 యూజీ, పీజీ కోర్సులు ఉన్నాయి.



సుమారు 700 మంది సిబ్బంది ఉన్నారు. 9,200 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సొసైటీ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. వీవీఐటీని వీవీఐటీయూగా మార్చాలని కోరారు. అది కూడా 2016 యాక్ట్ కింద కన్వర్ట్ చేయాలని కోరారు. ఈ యాక్ట్ గ్రీన్ ఫీల్డ్ అంటే కొత్త యూనివర్సిటీ, మరొకటి బ్రౌన్ ఫీల్డ్.. అంటే కన్వర్షన్. వీవీఐటీ కన్వెర్షన్ కింద బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీగా గుర్తించాలని కోరాం. యూనివర్సిటీ ఎప్పుడు వచ్చినా చట్టసభల్లో యాక్ట్ కింద సవరణ చేసి యూనివర్సిటీ పేరును ఇంక్లూడ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.



## ఆంధ్రాకు రావాల్సిన రూ.55 కోట్లను బదిలీ చేయండి

● పాత రికార్డులు అప్పగించండి

● తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్‌తో అబ్దుల్ అజీజ్ భేటీ

**నాంపల్లి, మహానాడు:** హైదరాబాద్‌లోని నాంపల్లిలోని గల తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని తో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర విభజనలో భాగంగా భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2015లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వేర్వేరు వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ఉన్న డిపాజిట్లు, పెట్టుబడులు, నగదు నిల్వలను ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డుకు బదిలీ చేయాలని గెజిట్ లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు.

ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన కోట్ల రూపాయల నిధులు, రాష్ట్రానికి సంబంధించిన పాత రికార్డులు ఇప్పటివరకు అప్పగించలేదని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు రావాల్సిన రూ. 55,49,44,123 త్వరితగతిన బదిలీ చేయాలని కోరారు. అలాగే ఫైళ్లూ, సర్వే పత్రాలూ, జిల్లాల వారీగా గెజెట్లూ, బోర్డు తీర్మానాల ప్రతులూ, పాత రికార్డులన్నీ తమకు అందచేయాలని కోరారు. దీని పై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

రంజాన్ పండుగ తర్వాత ఇరు రాష్ట్రాల వక్ఫ్ బోర్డ్ చైర్మన్ లు, బోర్డ్ సభ్యులు, అధికారులు కలిసి సమీక్షించి ప్రణాళిక రూపొందించి ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు పంపి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఇరువురు చైర్మన్ లు నిర్ణయించారు.

## నేరాల శాతం తగ్గింది

● గణాంకాలే నిదర్శనం ● శాసనమండలిలో హెూంమంత్రి అనిత

**అమరావతి, మహానాడు:** గతంలో కన్నా 7.2 శాతం నేరాలు తగ్గితే.. క్రైమ్ తగ్గినట్టు కాదా? అని శాసనమండలి సాక్షిగా వైసీపీ ఎంఎల్‌సీలను హెూంమంత్రి వంగలపూడి అనిత సూటిగా ప్రశ్నించారు. 2023 జూన్ నుంచి 2024 జనవరి వరకూ మహిళలపై జరిగిన నేరాలు 18,114 కాగా 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకూ మహిళలపై జరిగిన నేరాలు 16,809 అని గణాంకాలతో సహా వెల్లడించారు. మహిళల భద్రత మీద కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. ఐజీ స్థాయి మహిళా పోలీస్ ఆధ్వర్యంలో రూ.17 కోట్లతో ప్రత్యేక రక్షణ విభాగం ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అనకాపల్లిలో నిన్న ట్రాన్స్‌జెండర్‌పై హత్యను సీసీ టీవీ దృశ్యాల ద్వారా 18 గంటల్లోనే ఛేదించినట్టు హెూంమంత్రి వెల్లడించారు. గన్నవరంలో బాలికపై సామూహిక అత్యాచారం ఘటన ముందు అదృశ్య కేసుగా నమోదైందన్నారు. ఈ కేసును డ్రోన్ వినియోగించి కృష్ణా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మూడు రోజుల్లో పట్టుకోగలిగామ న్నారు. గత ప్రభుత్వంలో 24 గంటల్లోపే నిందితులను గుర్తించిన దాఖలాలు ఉన్నాయా అంటూ సూటిగా ప్రశ్నించారు. గత మూడు నెలల కాలంలోనే విజయనగరంలోనే మూడు ఫోక్సో కేసుల్లో 20-25 సంవత్సరాలు శిక్ష పడేలా చేశామన్నారు. ఆడబిడ్డలపై ప్రతి గంటకు 3 అఘాయిత్యాలు అని రాసిన సాక్షి పత్రికపై హెూంమంత్రి అనిత తీవ్రంగా స్పందించారు. గత వైఎస్ఆర్‌సీపీ పాలనలో గంటకు ఐదు అఘాయిత్యాలు జరిగితే ఎందుకు రాయలేదు? చెప్పాలన్నారు.



09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, మార్చి 2025

## ఖేల్ నాయక్




విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శాసనసభ్యులకు నిర్వహించిన ప్రత్యేక క్రీడా పోటీల్లో భాగంగా, శాసనసభ్యులు మరియు మీడియా మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తొలి బంతిని ఆడి ప్రారంభించారు.



# ఉల్లాసంగా.. ఉత్సాహంగా!

- ఇందిగాంధీ స్టేడియంలో ఎమ్మెల్యేల 'ఖేల్' ఖతం
- ఉత్సాహ భరిత వాతావరణంలో ప్రజాప్రతినిధుల పోటీలు
- అదే జోరు.. హుషారు
- రెండవరోజూ ఉత్సాహభరితంగా సాగిన ప్రజాప్రతినిధుల క్రీడలు
- రసవత్తరంగా సాగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్
- మంత్రి సత్యకుమార్ యాదవ్ టీమ్‌పై మంత్రి నాదెండ్ల టీమ్ విజయం
- పరుగుపందెంలో ప్రజాప్రతినిధుల అత్యుత్తమ ప్రదర్శన
- కోలాహలంగా మారిన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం

**విజయవాడ:** ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో బుధవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు ఆద్యంతం ఉల్లాసంగా, ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగాయి. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శాసనసభ్యుల, శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు రెండవ రోజూ అదే జోరుతో హుషారుగా జరిగాయి.

శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పర్యవేక్షణలో నిర్వహించిన





అథ్లెటిక్స్, క్రికెట్ ఫైనల్ మ్యాచ్, రన్నింగ్, కబడ్డీ, షాట్ పుట్, త్రోబాల్, టెన్నిస్, మ్యూజికల్ చైర్, షటిల్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఛీఫ్ విప్‌లు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని తమదైన శైలిలో ప్రతిభను కనబరిచారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మంత్రులు క్రీడాపోటీల్లో పాల్గొని సందడి చేస్తూ పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ లెవన్ టీమ్ వెర్సెస్ మంత్రి నాదెండ్ల మనోహర్ లెవన్ క్రికెట్ టీములుగా ఏర్పడి ఫైనల్లో తలపడ్డాయి. నాదెండ్ల టీమ్‌లో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బొమ్మాజి నిరంజన్ విజయ్ కుమార్, బల్లి కల్యాణ్ చక్రవర్తి, ఎ. ఉదయ్ భాస్కర్, బీటీ నాయుడు, కె.ఈ. శ్యామ్, వంశీకృష్ణ యాదవ్, ఎమ్.వెంకటరాజు, బొజ్జల సుధీర్ రెడ్డి, అనిమిల్లి రాధాకృష్ణ, ఏలూరి సాంబశివరావు, ఎన్. ఈశ్వరరావు, చిర్రి బాలరాజు, దాట్ల సుబ్బరాజు, బి.జయ నాగేశ్వర రెడ్డి జట్టు సభ్యులు ఆడారు.

అలాగే ప్రత్యర్థి మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ టీమ్‌లో పల్లా శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు), ఆదిరెడ్డి శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, బి. దస్తగిరి, పి.వి.పార్థసారథి, గోవిందరావు, గురజాల జగన్‌మోహన్ రావు, ఎమ్ఎస్.రాజు, కాకర్ల సురేష్‌లు జట్టు సభ్యులుగా పాల్గొన్నారు.

ముందుగా మంత్రి నాదెండ్ల మనోహర్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కె.ఈ.శ్యామ్‌లు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. అలాగే వారికి ధీటుగా ప్రత్యర్థి జట్టు బౌలర్లు పల్లా శ్రీనివాస్, మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు తమదైన శైలిలో బౌలింగ్ చేస్తూ సవాల్ విసిరారు. అద్భుతమైన బ్యాటింగ్, అత్యుత్తమ కట్టడితో బౌలింగ్ చేస్తూ హెూరాహెూరీగా క్రికెట్ లో తలపడ్డారు. చివరికి విజయం మంత్రి నాదెండ్ల మనోహర్ టీమ్ నే వరించింది.

### 100 మీటర్స్ పరుగు పందెంలో..

రెండవ రోజు నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా 100 మీటర్ల పరుగు పందెం పోటీలు రసవత్తరంగా సాగాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోటాపోటీగా పాల్గొని పరుగులు పెట్టారు. మొదటి రౌండులో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ఎమ్మెల్యేలు రామాంజ నేయులు, బుచ్చయ్యచౌదరి, రఘురామకృష్ణంరాజు, కె.శ్రీనివాస్, గద్దె రామ్మోహనరావు లు పాల్గొన్నారు. అలాగే రెండవ రౌండులో సుందరపు విజయ్ కుమార్, బొజ్జల సుధీర్ రెడ్డి, రఘురామకృష్ణ రాజు లు 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్నారు. మూడవ రౌండులో డి.ప్రసాద్, సీహెచ్.బాలరాజు, జె.నాగేశ్వరరెడ్డి, విజయచంద్ర, ఎమ్.గోవిందరావు, శ్రీధర్, కాకర్ల సురేష్‌లో పాల్గొని హెూరాహెూరీగా పరుగులు తీశారు. నాల్గవ రౌండులో కే.ఈ.శ్యామ్, బి.నాయకర్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, పార్థసారథి, రాంగోపాల్‌రెడ్డి తదితరులు రన్నింగ్ పోటీల్లో పాల్గొన్నారు.

### షాట్‌పుట్‌లో..

షాట్ పుట్ క్రీడలో పెద్దఎత్తున ప్రజాప్రతినిధులు క్రీడోత్సాహంతో పాల్గొన్నారు. 60 సంవత్సరాల విభాగంలో ప్రజాప్రతినిధులు కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మెహన్‌రావు, బుచ్చయ్య చౌదరి, వంకా రవీంద్రనాథ్, రఘురామకృష్ణ రాజు, వరదరాజుల రెడ్డి, ఎమ్ఎమ్.కొండయ్య లు పాల్గొన్నారు. అలాగే రెండవ రౌండులో ఎమ్. రాంప్రసాద్ రెడ్డి, ఎస్.విజయ్‌కుమార్, శ్రీరామ్ తాతయ్య, వంశీకృష్ణ యాదవ్, రాధాకృష్ణ, వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్, ఆదిరెడ్డి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్, విజయ్ కుమార్, వెనిగండ్ల రాము, కంచర్ల శ్రీకాంత్, గొండు శంకర్, ఏ. పార్థసారథి, శ్రీధర్, శ్రీరామ్ రెడ్డి తదితరులు షాట్ పుట్ లో పాల్గొన్నారు.

### మహిళా విభాగంలో (షాట్ పుట్)..

మహిళా ప్రజాప్రతినిధులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్.సవిత, తంగిరాల సౌమ్య, టి. జగదీశ్వరి, పల్లె సింధూర రెడ్డి, రెడ్డిప్పగారి మాధవీ రెడ్డి, విజయేశ్వరి, పద్మశ్రీ లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.



### మ్యూజికల్ చైర్ క్రీడలో..

మ్యూజికల్ చైర్ క్రీడలో మహిళా ప్రజాప్రతినిధులు సైతం ఉల్లాసంగా పాల్గొన్నారు. ఆద్యంతం ఉత్సాహభరితంగా పాల్గొని అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎస్.సవిత, పి.సింధూర రెడ్డి, తంగిరాల సౌమ్య, జి. చరితారెడ్డి, మిరియాల శిరీషా, పరిటాల సునీత పాల్గొని మ్యూజికల్ చైర్‌లో తమ ప్రతిభను చాటారు.

### పోటీల్లో గెలుపొందిన విజేతలు..

### 100 మీటర్స్ రన్నింగ్‌లో..

100 మీటర్ల రన్నింగ్ క్రీడలో మొదటి రౌండులో రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, రెండవ విభాగంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ కుమార్, మూడవ రౌండులో ఎమ్మెల్యే రామాంజనేయులు విజయఢంకా మోగించి విజేతలుగా నిలిచారు.

### షాట్‌పుట్ క్రీడలో..

షాట్‌పుట్ మహిళా విభాగంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పి.సింధూరరెడ్డి గెలుపొందారు. పురుషుల విభాగంలో మొదటి రౌండులో పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్‌కుమార్, రెండవ రౌండులో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ విజేతలుగా నిలిచారు.

### మ్యూజికల్ చైర్ క్రీడలో..

మ్యూజికల్ చైర్ క్రీడలో ప్రధమ స్థానంలో మిరియాల శిరీషా, ద్వితీయస్థానంలో ఎస్.సవిత, తృతీయస్థానంలో పల్లె సింధూరరెడ్డి విజేతలుగా నిలిచారు.

### క్రికెట్‌లో నాదెండ్ల టీమ్ విజయం..

క్రికెట్ పోటీల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ టీమ్‌పై మంత్రి నాదెండ్ల టీమ్ విజయం సాధించింది. మంత్రి నాదెండ్ల మనోహర్ టీమ్‌లో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్, బల్లి కల్యాణ్ చక్రవర్తి, ఎ.ఉదయ్‌భాస్కర్, బీటీ నాయుడు, కె.ఈ.శ్యామ్, వంశీకృష్ణ యాదవ్, ఎమ్.వెంకటరాజు గారు, బొజ్జల సుధీర్ రెడ్డి, అనిమిల్లి రాధాకృష్ణ, ఏలూరి సాంబశివ రావు, ఎన్.ఈశ్వరరావు, చిర్రి బాలరాజు, దాట్ల సుబ్బరాజు, బి.జయనాగేశ్వరరెడ్డి జట్టు సభ్యులు విజయం సాధించారు. 12 ఓవర్లలో 97పరుగులు చేసి విజయం సాధించి సంబరాలు చేసుకున్నారు.

సందర్భంగా మంత్రి నాదెండ్లను జట్టు సభ్యులందరూ తమ భుజాలపైకి ఎత్తి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

























జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, మార్చి 2025 ||






# మళ్లీ ఏపీ బ్రాండ్ తిరిగొచ్చింది!

మొదటి పేజీ తరువాయి..

ఏపీలో సీబీఎన్ ఉన్నారని నేను గర్వంగా చెప్పాను. ఈరోజు మేం చంద్రబాబునాయుడుపై అదే నమ్మకంతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.

విజయవాడ సమీపంలోని మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్కులో అశోక్ లేలాండ్ ప్లాంటును బుధవారం మంత్రి లోకేష్ ప్రారంభించారు. తొలుత మంత్రి లోకేష్ అశోక్ లేలాండ్ తయారు చేసిన డబుల్ డెక్కర్ బస్సులో ప్లాంటు వద్దకు విచ్చేశారు. ప్లాంటు ఆవరణలో మొక్క నాటిన అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్లాంటును ప్రారంభించారు. తర్వాత అశోక్ లేలాండ్ సంస్థ తయారు చేసిన ఎంఎస్ ఆర్టీసీ బస్సులను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి లోకేష్



మాట్లాడారు.

మల్లవల్లిలో అశోక్ లేలాండ్ అత్యాధునిక బస్సు తయారీ కర్మాగారం ప్రారంభోత్సవానికి ఈరోజు ఇక్కడ ఉండటం ఒక గౌరవంగా భావిస్తున్నాను. 2023 ఆగస్టు 24న నా పాదయాత్ర సందర్భంగా నేను మల్లవల్లికి వచ్చినపుడు అశోక్ లేలాండ్‌ను తిరిగి తీసుకువస్తామని హామీ ఇచ్చాను. అది నేడు నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది. అశోక్ లేలాండ్, హిందూజా గ్రూపునకు చెందిన పెద్దలు, పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులకు నా అభినందనలు.

దేశచరిత్రలో మరే ఇతర రాజకీయ పార్టీ ప్రకటించని విధంగా అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చాం. మీరు సృష్టించే ప్రతి ప్రత్యక్ష ఉద్యోగానికి మరో నాలుగు పరోక్ష ఉద్యోగాలు తోడై రాష్ట్రాభివృద్ధికి ఊతమిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక పునరుజ్జీవనానికి చిహ్నంగా మార్చేందుకు మీవంటి వారి భాగస్వామ్యం మాకు శక్తినిస్తుంది. స్థిరమైన అభివృద్ధికి మేం కట్టుబడి ఉన్నాం. ప్రకాశవంతమైన, పచ్చని, స్థిరమైన రేపటి భవితవైపు ముందుకు సాగుదాం. ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చెందుతున్న పెట్టుబడులకు గమ్యస్థానంగా, తయారీరంగంలో అగ్రగామిగా నిలుపుదాం.

## గత ప్రభుత్వ చర్యలకు పారిపోయిన పరిశ్రమలు

2019 నుండి 2024 వరకు గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక రంగానికి తీవ్రమైన నష్టాన్ని కలిగించింది, దీనివల్ల వ్యాపారాలు సజావుగా నడవడమే కష్టమైంది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల రద్దు వంటి తిరోగమన విధానాలు రాష్ట్రంలో అనిశ్చితిని సృష్టించాయి, అనేక కంపెనీలను వేధించడంతో వారు రాష్ట్రం వదిలి వెళ్లిపోయారు. ఏపీలో అత్యధిక పన్ను చెల్లింపుదారుల్లో ఒకరైన అమర రాజా వంటి ప్రఖ్యాత పెట్టుబడిదారులు, లులు వంటి పెద్ద సంస్థలు తీవ్ర సవాళ్లను ఎదుర్కొన్నాయి.

జాకీ వంటి కంపెనీలు కూడా రాష్ట్రం నుండి పొరుగురాష్ట్రాలకు తరలివెళ్లాయి. దురదృష్టవశాత్తు గతపాలనలో నష్టపోయిన పారిశ్రామిక సంస్థల్లో అశోక్ లేలాండ్ కూడా ఒకటి. 1360 ఎకరాల్లో 2014-19 నడుమ టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన మల్లవల్లి పారిశ్రామిక పార్కును వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసింది. మేం ఒప్పందాలు చేసుకున్న 450 కంపెనీల్లో చాలావరకు గత వైసీపీ పాలకుల వేధింపుల కారణంగా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రాలేదు.

## పరిశ్రమదారుల్లో విశ్వాసానికి చర్యలు



రాష్ట్రానికి కొత్త పెట్టుబడుదారులను ఆహ్వానించే ముందు మేము వారిలో విశ్వాసాన్ని కలిగించేందుకు చర్యలు చేపడుతున్నాం. ఈ ప్లాంట్ అశోక్ లేలాండ్‌కు మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. అశోక్ లేలాండ్ కు కేటాయించిన 75 ఎకరాల్లో 40 ఎకరాల్లో ప్లాంటును అభివృద్ధి చేశారు. ఈ ప్లాంట్ ఏటా 4,800 బస్సులను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉంది. ఇది అశోక్ లేలాండ్ నిబద్ధతను సూచిస్తుంది.

ఈ ప్లాంట్ ద్వారా లభించే ఉపాధి అవకాశాలపై నేను ఆనందిస్తున్నాను.

మొదటిదశలో 600 ఉద్యోగాలు, రెండో దశలో 1,200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇది పరిసర ప్రాంతాలను శక్తివంతం చేయడమేగాక సామాజిక-ఆర్థిక వృద్ధి పెంపుదలకు దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని తయారుచేయడం అనేది మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యాల్లో ఒకటిగా ఉంది. ఇక్కడ లభించే ఉద్యోగాలు కేవలం సంఖ్య కాదు, అవి జీవనోపాధిని, కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చి బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదిగా నిలుస్తాయి.

అశోక్ లేలాండ్ బీఎస్‌వీఐ బస్ మోడళ్ల ఉత్పత్తి, ఎలక్ట్రిక్ వెహికల్ బాడీ బిల్డింగ్ సామర్థ్యం స్థిరమైన అభివృద్ధి, నిబద్ధతకు నిదర్శనం. ఇది ప్రధాని మోడీ సంకల్పమైన 'ఆత్మ నిర్భర్ భారత్' లక్ష్యాలను చేరుకునేందుకు సహాయపడుతుంది. దార్శనికత, అధునాతన పర్యావరణ వ్యవస్థ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుచేసుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు ఉపకరిస్తుంది.

## సామాజిక బాధ్యతలోనూ అశోక్ లేలాండ్ మేటి!

క్లీనర్ టెక్నాలజీలు, స్థిరమైన పద్ధతులను స్వీకరించడం ద్వారా అశోక్ లేలాండ్ ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తోంది. ఆర్థిక వృద్ధి, పర్యావరణ బాధ్యత ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయనడాన్ని ఇది సూచిస్తుంది. 50 కంటే ఎక్కువ దేశాల్లో విస్తరించి ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య వాహన పరిశ్రమలకు అశోక్ లేలాండ్ మార్గదర్శకంగా నిలుస్తోంది. విద్యుత్ నుండి సీఎన్‌జీ, ఎల్ఎన్‌జీ, హైడ్రోజన్-శక్తితో నడిచే వాహనాల వరకు ప్రత్యామ్నాయ ఇంధనాల్లో వారి ఆవిష్కరణలు పరిశ్రమకు ఒక బెంచమార్క్‌ను నిర్దేశించాయి. పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడటంలో వారి నిబద్ధత ప్రశంసనీయం. అభివృద్ధి చెందుతున్న వాహన డిమాండ్లను ఈ ప్లాంట్ తీర్చగలదనే నమ్ముతున్నాను. అశోక్ లేలాండ్ బృందం దూరదృష్టి, ఆవిష్కరణలకు ఈ ప్లాంటు నిదర్శనం.

అశోక్ లేలాండ్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు ప్రశంసనీయం. 'రోడ్ టు స్కూల్,' 'రోడ్ టు లైవ్‌లిహుడ్,' 'జల్ జీవన్' వంటి కార్యక్రమాలు సామాజికాభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించాయి. యువతకు సాధికారత కల్పించడమేగాక ఎంతోమంది జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపాయి. ఈ చొరవ సమాజం పట్ల వారికి గల చిత్తశుద్ధి, బాధ్యతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారంతోపాటు సమాజాభివృద్ధి కార్యక్రమాలను ఎలా ముందుకు నడిపించవచ్చో అశోక్ లేలాండ్ ఉదాహరణగా నిలుస్తుంది.

## ఏపీలో పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు

ప్రభుత్వపరంగా వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడానికి, పెట్టుబడులను ప్రోత్సహించడానికి స్థిరమైన విధానాలతో మేం ముందుకు సాగుతున్నాం. మేము అధికారంలోకి వచ్చినప్పటి నుండి పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించడంపై దృష్టి సారించాం. ఫలితంగా ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్‌టీపీసీ, ఎల్‌జీ, టాటా పవర్ వంటి ప్రధాన సంస్థలు గత తొమ్మిది నెలల్లో ?7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టడానికి ముందుకు వచ్చాయి. వీటిద్వారా నాలుగు లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

ఈ పెట్టుబడులు కేవలం పారిశ్రామిక వృద్ధి, వ్యాపార వేగాన్ని సూచించడమేగాక ఆంధ్రప్రదేశ్‌లో నవశకం ప్రారంభాన్ని సూచిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌పైన మా నాయకత్వంపైన నమ్మకం ఉంచినందుకు అశోక్ లేలాండ్, హిందూజా గ్రూప్ అధినేతలు అశోక్ హిందూజా, ధీరజ్ హిందూజా, షోమ్ హిందూజా, షేను అగర్వాల్, గణేష్ మణి, స్విచ్ మొబిలిటీకి చెందిన మహేష్ బాబులకు నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఎస్క్రో ఎకౌంట్ ద్వారా నేరుగా జమ చేస్తాం.

ఏపీలో యువ ఐఎఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు. వారు మీకు పూర్తి సహకారం అందిస్తారు. మా దార్శనికతపై అచంచలమైన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ ప్రాజెక్టును...కేవలం తొమ్మిది నెలల్లోనే అశోక్ లేలాండ్ నిజం చేసింది. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా, ఇతర ప్రపంచ స్థాయి సంస్థలకు ప్రేరణగా నిలుస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, కలెక్టర్ డికె బాలాజీ, ఏపీఐఐసి చైర్మన్ రామరాజు, ఎం.డి అభిషిక్త్, ఆర్టీసీ ఎం.డి ద్వారకా తిరుమలరావు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, హిందూజా అధినేత అశోక్ హిందూజా, అశోక్ లేలాండ్ చైర్మన్ ధీరజ్ హిందూజా, ఎం.డి షేనూ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.













జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 20, మార్చి 2025 ‖


## 'ఎవడే సుబ్రహ్మణ్యం' ఇప్పటికీ
# రెలెవెంట్ మూవీ- నాగ్ అశ్విన్

'ఎవడే సుబ్రహ్మణ్యం' ఒక లవ్ ఎటాచ్మెంట్ వున్న అరుదైన సినిమా. పదేళ్లకు ముందు ఎంత రెలెవెంట్ గా ఉండేదో ఇప్పటికీ సినిమా అంతే



రెలవెంట్ గా ఉంటుందని భావిస్తున్నాను. సినిమాకి ఇప్పుడు ఇంకా ఇంపార్టెన్స్ పెరిగింది. రీరిలీజ్ లో సినిమాని ఎంతమంది చూస్తారో అందులో టెన్ పెర్సెంట్ ఆడియన్స్ బెటర్ గా ఫీల్ అయితే, ఒక చిన్న పాజిటివిటీ సినిమా వాళ్లకి ఇస్తే థట్స్ గ్రేట్'అన్నారు విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్. నేచురల్ స్టార్ నాని హీరోగా, విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఎవడే సుబ్రహ్మణ్యం'. విజయ్ దేవరకొండ, మాళవిక నాయర్, రీతు వర్మ కీలక పాత్రల పోషించారు. స్వప్న సినిమా బ్యానర్ పై స్వప్న దత్, ప్రియాంక దత్ నిర్మించిన ఈ సినిమా పదేళ్ళు పూర్తి చేసుకుంది. ఎవడే సుబ్రహ్మణ్యం 10 ఇయర్స్ సెలబ్రేషన్స్ లో భాగంగా మార్చి 21న సినిమాని గ్రాండ్ గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ సినిమా విశేషాల్ని పంచుకున్నారు. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. చాలా పెద్ద సినిమాలు, బ్లాక్ బస్టర్లు రావచ్చు. కానీ కొన్ని సినిమాలు తోనే ఒక లవ్, అటాచ్మెంట్ ఉంటుంది. తెలుగు ఫిలిం హిస్టరీలో నాకు ఒక మూడు, నాలుగు సినిమాలు అలా ఉంటాయి. ఎవరైనా ఫ్యాన్స్ కనిపించినప్పుడు, సినిమా గురించి మాట్లాడినప్పుడు అలాంటి లవ్ అటాచ్మెంట్ ఉన్న సినిమా 'ఎవడే సుబ్రహ్మణ్యం' అనిపిస్తుంది.

పదేళ్ల క్రితం ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు అదొక చిన్న రిలీజ్ అనే చెప్పాలి. అందరం కొత్త వాళ్ళం. నా ఫస్ట్ ఫిల్మ్. స్వప్న, ప్రియాంక కూడా అప్పుడప్పుడే వచ్చారు. నాని ఇంత మ్యాసీవ్ అవ్వలేదు. విజయ్ దేవరకొండ డెబ్యు. ఆ సమ్మర్ మంత్ లో బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్స్ ఉన్నాయి. ఈ సినిమా హిట్ అయింది. బాగా ఆడింది. వర్డ్ ఆఫ్ మౌత్ బాగుంది కానీ ఇప్పుడు రిలీజ్ అయితే వచ్చినంత రీచ్ అప్పుడు వచ్చిందని అనుకోవడం లేదు. ఒక పదేళ్ళ తర్వాత ఈ జనరేషన్ వాళ్లు కూడా ఈ సినిమాను చూసి ఎంతో కొంత బెనిఫిట్ పొందుతారనే ఆలోచన ఎప్పటినుంచో ఉండేది. ఎందుకంటే అప్పటికి ఇప్పటికీ ప్రపంచమే మారలేదు. సుబ్బు ఇంకా పవర్ఫుల్ అయ్యాడనిపిస్తుంది. మనం ఇంకా అదే టార్గెట్స్ వైపు పరిగెడుతున్నాం. అవే గోల్స్ వెనుక పరిగెడుతున్నాం. పదేళ్లకు ముందు ఎంత రెలెవెంట్ గా ఉండేదో ఇప్పటికీ సినిమా అంతే రెలవెంట్ గా ఉంటుందని భావిస్తున్నాను. సినిమాని ఇప్పుడు మరింతమంది ఎక్స్పీరియన్స్ చేస్తారని భావిస్తున్నాను. ఇంద్ర రీరిలీజ్ కి ఎంత సపోర్ట్ చేశారో ఈ సినిమాకి కూడా అలాంటి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. థాంక్యూ'అన్నారు.



# ముగ్గురు భామలతో 'రాజాసాబ్'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. మారుతి మార్క్ కామెడీ ఎంటర్ టైనర్ ఇది. ఇంకా ఈ సినిమా ఆన్ సెట్స్ లోనే ఉంది. షూటింగ్ క్లైమాక్స్‌లో ఉంది. ఇందులో ప్రభాస్‌కి జోడీగా ముగ్గురు భామలు నటిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిధి కుమార్ నటిస్తున్నారు. తాజాగా ఈ ముగ్గురి మధ్యలో ప్రభాస్‌తో ఓ రొమాంటిక్ సాంగ్ కూడా ఉంటుందని తెలుస్తోంది. పాటలకు సంబంధించిన అప్ డేట్ సంగీత దర్శకుడు థమన్ అందించాడు. ప్రభాస్ పై ఓ స్పెషల్ ఇంట్రో సాంగ్ ఉంటుంది. అలాగే ఓ మెలోడీ సాంగ తో పాటు లవ్ బుల్ సాంగ్, స్పెషల్ ఐటం నెంబర్ కూడా ఉంటుంది. ఈ ముడింటిలో డార్లింగ్ కనిపిస్తారు. ప్రభాస్ చాలా రోజుల తర్వాత ఓ కమర్షియల్ సాంగ్‌లో కనిపిస్తారు. అది ఎంతో ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. ముగ్గురు హీరోయిన్లతో ప్రభాస్ నటించే సాంగ్ హైలైట్ గా ఉంటుంది. ఇకపై పాటల చిత్రీకరణ ఉంటుంది. అనంతరం ఒక్కో పాటను రిలీజ్ చేస్తాం- అన్నారు. థమన్ అప్ డేట్ తో రాజాసాబ్ రిలీజ్ ఇంకా చాలా సమయం పట్టే అవకాశం కనిపిస్తుంది. ఈ చిత్రాన్ని ముందుగా ఏప్రిల్ లో రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ అది జరిగేలా లేదు. షూటింగ్ సహా పాటల చిత్రీకరణ ఇంకా పెండింగ్ లోనే ఉంది. ప్రభాస్ రాజాసాబ్ షూటింగ్ తో పాటు పౌజీ షూటింగ్‌కి కూడా ఏకకాలంలో హాజరవ్వడంతో పూర్తి చేయలేకపోతున్నారు. అయితే మే నుంచి కల్కి రెండవ భాగం షూటింగ్ కూడా మొదలవుతుంది. జూన్ నుంచి ప్రభాస్ ఆ సినిమా షూటింగ్‌లో కూడా పాల్గొంటారు.



## మరో బిగ్ ఆఫర్‌తో
# కయాదు

కోలీవుడ్ స్టార్ శింబు సోలో గా సినిమాలు చేస్తూనే స్టార్ హీరోల చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే గత ఏడాది మాత్రం ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. ప్రస్తుతం కమల్ హాసన్ తో కలిసి థగ్ లైఫ్‌లో నటిస్తున్నాడు. అధికారికంగా చేతిలో ఉంది ఈ సినిమా ఒక్కటే. ఈనేపథ్యంలో తాజాగా శింబు 49వ చిత్రం ఖరారైంది. పార్కింగ్- ఫేం రామ్ కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దావన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇది ఒక డిఫరెంట్ స్టోరీతో తెరకెక్కుతోందని చిత్ర వర్గాలు అంటున్నాయి. ఇందులో హీరోయిన్ గా డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ ని ఎంపిక చేసారు. దీంతో అమ్మడికిది బిగ్ ఛాన్స్ గా మారింది. డ్రాగన్ విజయంతో కోలీవుడ్ సహా టాలీవుడ్ లో సంచలనమైన సంగతి తెలిసిందే. అందం.. అభినయం బోల్డ్ అప్పిరియన్స్ తో ఇప్పటికే యువత అటెన్సన్ డ్రా చేసింది. ఇంటర్నెట్ సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో హీటెక్కిస్తుంది. దీంతో ఇప్పటికే రెండు తెలుగు సినిమాలకు కూడా సైన్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఆ రెండు డ్రాగన్ తర్వాత వచ్చిన అవకాశాలే. తాజాగా శింబు సినిమాలో ఛాన్స్ రావడంతో? కయాదు కెరీర్ టర్నింగ్ ఛాన్స్ గా మారే అవకాశం లేకపోలేదు. శింబుతో హీరోయిన్ గా చేసిన భామలు కాలక్రమంలో అగ్ర హీరోయిన్లుగా ఎదిగారు. ఈ నేపథ్యంలో కయాదు కూడా ఆ రేంజ్ కి చేరుకోవాలని నెటి జనులు కోరుకుంటున్నారు. కయాదు లోహర్ తెలుగులో మూడు ఏళ్ల క్రితమే శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన -అల్లూరిలో నటించింది.

## 'పెళ్లి కాని ప్రసాద్' ప్రేక్షకులని
# నవ్వించడానికి చేసిన సినిమా- హీరో సప్తగిరి

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సప్తగిరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

### పెళ్ళికాని ప్రసాద్ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?

సప్తగిరి ఎక్స్ ప్రెస్, సప్తగిరి ఎల్.ఎల్.బి, వజ్ర మకుట దర గోవిందా.. ఈ మూడు సినిమాలు కమర్షియల్ జోనర్ లో మెప్పించే చిత్రాలు చేశాను. ప్రజలు 100% ఆదరించారు. ఫన్ జోనర్‌లో కామెడీకి మంచి స్కోప్ ఉండే ఒక క్యారెక్టర్ చేయాలనుకున్నాను. అలాంటి సమయంలో పెళ్లి కాని ప్రసాద్ కథ వచ్చింది. స్క్రిప్ట్ విన్నాను చాలా నచ్చింది. డైరెక్టర్ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నవ్వించాడు. అప్పుడే సినిమా డెఫినెట్‌గా వర్కౌట్ అవుతుందని నమ్మకం వచ్చింది. చిన్నచిన్న డౌట్స్ ఉంటే మారుతి గారి వద్దకి తీసుకువెళ్లి వినిపించాము. ఆయన విని చాలా బాగుందని చెప్పి ఫస్ట్ కాపీ తో రమ్మని చెప్పారు. ఫస్ట్ కాఫీ తీసుకెళ్లి మారుతి గారి ఇంట్లోనే హోమ్ థియేటర్‌లో చూశాం .ఆయన సినిమా చూసి చాలా అప్రిషియేట్ చేశారు. సరైన దారిలో సినిమాని తీసుకెళ్లారని అభినందించారు. అలా మీ ముందుకు వస్తున్నాం.

### టైటిల్ సెలక్షన్ ఎవరిది?

డైరెక్టర్‌ది. వెంకటేష్ కెరీర్‌లో ఐకానిక్ క్యారెక్టర్ పెళ్లి కాని ప్రసాదు. ఈ కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆ టైటిల్ వెయిట్ ని కాపాడేలా ఉంటుంది సినిమా. ఎంటర్‌టైన్మెంట్ చాలా అద్భుతంగా వర్కౌట్ అయింది.

### ఎస్వీసీ రిలీజ్ గురించి ?

అనిల్ అన్నకి థాంక్స్ చెప్తున్నాను. శిరీష్ .సి ఈ సినిమా చూసి మమ్మల్ని అభినందించారు. ఈ సినిమాని ఎస్విసిలో రిలీజ్ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. నా కెరియర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా యాక్టర్ గా దిల్ రాజు బ్యానర్ లోనే మొదలైంది. వాళ్ళు కంటెంట్ నచ్చితేనే సినిమాని రిలీజ్ చేస్తారు. మా సినిమా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రభాస్, వెంకటేష్, దిల్ రాజు, శిరీష్, మారుతి అన్న, అనిల్ రావిపూడి అన్న అందరూ చాలా హెల్ప్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

### డైరెక్టర్ అభిలాష్ గురించి?



అభిలాష్ చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. తను స్క్రిప్ట్ చెప్పినప్పుడే 70% డైలాగ్ వెర్షన్ తో చెప్పాడు. ఒక కమెడియన్ ని నవ్వించడం అంత ఈజీ కాదు. కానీ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఆ హ్యూమర్ స్క్రీన్ పైకి వచ్చింది ఖచ్చితంగా ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

### ట్రైలర్ చూపించిన శాసనాల గ్రంథం గురించి చెప్పండి?

ఇది చాలా ఫన్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్. శాసనాల గ్రంథంలో కట్నాల గురించి తాత ముత్తాతల నుంచి ఆ గ్రంథంలో పొందుపరిచి ఉంటారు. కట్నం తీసుకోవడంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఆ గ్రంథంలో ఉంటాయి. అందులో ఉన్న రూల్స్ ప్రకారం కట్నం వస్తేనే పెళ్లి జరుగుతుంది. ఈ విషయంలో ఫాదర్ సన్ కాన్ఫ్లిక్ట్ ఆసక్తికరంగా వుంటుంది.

### హీరోయిన్ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?

హీరోని క్యారెక్టర్ ఇందులో చాలా డామినేటింగ్ ఉంటుంది. మా ఇద్దరి స్క్రీన్ స్పెషల్ ఈక్వల్ గా ఉంటుంది. తన ఫ్యామిలీ సైడ్ నుంచి ఇందులో చాలా మంచి హ్యూమర్ జనరేట్ అవుతుంది.

### మిమ్మల్ని జూనియర్ పెళ్లికాని ప్రసాద్ అని పిలిచే ఛాన్స్ ఉందా?

అలా జరిగితే చాలా ఆనందంగా ఉంటుంది. ఇప్పటికే కొంతమంది పెళ్లి కాని ప్రసాద్ అని పిలుస్తున్నారు. పబ్లిసిటీ బాగా రీచ్ అయింది. వెంకటేష్ సీన్స్ చూసి కంటెంట్ చాలా పాజిటివ్ గా వుంది హిట్ కొట్టాలని బ్లెస్ చేశారు.

## మార్చ్ 21న 'ఓ అందాల రాక్షసి'
# పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు. షెరాజ్ మెహదీ ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి రాబోతున్నారు. ఈ చిత్రంలో షెరాజ్ మెహదీ హీరోగా.. విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా.. తేజిందర్ కౌర్ సహ నిర్మాతగా షేర్ సమర్పణలో 'ఓ అందాల రాక్షసి' చిత్రం రాబోతోంది. మార్చ్ 21న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షెరాజ్ మెహదీ మాట్లాడుతూ .. 'చిన్న చిత్రాల్లో నటించి మాలాంటి వాళ్లకు సపోర్ట్ ఇచ్చిన తమ్మారెడ్డికి థాంక్స్. సినిమా ఇండస్ట్రీలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం. నేను ఇప్పటివరకు ఆ క్రమశిక్షణతోనే సినిమాలు చేస్తూ వచ్చాను. ఇకపై కూడా అలానే చేస్తూ ఉంటాను. ఓ అందాల రాక్షసి సినిమా థియేటర్లోకి రానంతవరకే చిన్న సినిమా. ఒకసారి మా సినిమా థియేటర్ లోకి వచ్చాక దాని రేంజ్ ఏంటో ఆడియన్స్ కి తెలుస్తుంది. టీమ్ అంతా కలిసి ఒక ఫ్యామిలీలా ఈ సినిమాను పూర్తి చేశాం. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్. మా చిత్రం మార్చి 21న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.




## "కాలమేగా కరిగింది" మూవీకి దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ప్రశంసలు

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మరే శివశంకర్ మాట్లాడుతూ – "కాలమేగా కరిగింది" సినిమాకు సపోర్ట్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ కి, ఆనంద్ దేవరకొండ అన్నకు థ్యాంక్స్. ఆదిత్య మ్యూజిక్ మా పాటలు బాగా రీచ్ అయ్యేలా సపోర్ట్ చేసింది. అచ్చ తెలుగులో చేసిన స్వచ్ఛమైన ప్రేమ కథ ఇది. మీరంతా మా మూవీని ఈ నెల 21న థియేటర్స్ లో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం అన్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144